



# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

**ఉత్తరాంధ్ర**
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 6-9-2025 పేజీలు : 22





## మధ్యవర్తిత్వంతో సమస్యకు
# సత్వర పరిష్కారం

●ముఖ్యమంత్రి చంద్రబాబు

2వ పేజీలో

●విశాఖలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ఏపీ సిద్ధంగా ఉంది

## న్యాయవృత్తి
# అత్యంత సవాల్

- డి.ఎస్.ఎన్.ఎల్.యూ.వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ డి.సూర్యప్రకాశ్
- ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్



2వ పేజీలో





## కొత్త కొత్త రుచులతో
# అదిరింది..


- ఎంజీఎం మైదానంలో వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన స్పెషల్ సీఎస్ అజయ్ జైన్
- మూడు రోజులు ఆహార ప్రియాలకు పండగ
- వైజాగ్‌లో ప్రతి నెలా ఒక ఈవెంట్ నిర్వహిస్తాం
- కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

2వ పేజీలో

## చోడవరం జైలు నుంచి
# ఖైదీలు పరార్..

●జైలు నుంచి తప్పించుకున్న ఇద్దరు రిమాండ్ ఖైదీలు
●సినీ పక్కీలో సంచలన ఘటన

●జైలు వార్డర్ పై సుత్తితో దాడి
●దాడి సంఘటన సిసి కెమెరాల్లో రికార్డ్
●హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వార్డర్
●పథకం ప్రకారం జైలు నుంచి ఖైదీలు పరారీ
●జైలు సిబ్బంది వైఫల్యం పై విమర్శలు !
●రాష్ట్ర వ్యాప్తంగా సంచలన ఘటన






7వ పేజీలో

# మధ్యవర్తిత్వంతో సమస్యకు సత్వర పరిష్కారం

- ●క్వాంటమ్ వ్యాలీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోంది
- ●ఎకో సిస్టమ్ తీసుకురావాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం
- ●ప్రజలకు న్యాయం పై అపారమైన గౌరవం ఉంది
- ●విశాఖపట్నం గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుంది



**విశాఖపట్నం : మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం న్యాయవ్యవస్థ మద్దతుతో విశాఖలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.ఆసియన్ సెనెట్రే ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ శుక్రవారం విశాఖలో నిర్వహించిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో ముఖ్యమంత్రి విశిష్ట అతిథిగా పాల్గొని మాట్లాడారు. భారతదేశ ఆర్థిక వృద్ధికి తోడ్పడటానికి సాంకేతికతను ఉపయోగించి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార వ్యవస్థల ద్వారా వివాదాలను తగ్గించడానికి ఒక యంత్రాంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.శ్రీకృష్ణుడు ఉత్తమ మధ్యవర్తి అని పేర్కొంటూ, వివాద పరిష్కారానికి మధ్యవర్తిత్వం కొత్తది కాదని,గ్రామాల్లో ఇది అనాదిగా వస్తున్న ఆచారం అని, గ్రామ పెద్దలు మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను పరిష్కరించుకునేవారని అన్నారు. తన గ్రామంలో, చుట్టుపక్కల గ్రామాల్లో వివాదాలను పరిష్కరించే తన తండ్రి ఉదాహరణను ఉటంకిస్తూ,సింగపూర్ కంటే మెరుగైన విశాఖపట్నంలో అతిపెద్ద ఏడిఆర్ కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు.సింగపూర్ మధ్యవర్తిత్వం,మధ్యవర్తిత్వ కేంద్రం ప్రపంచవ్యాప్తంగా ఉత్తమ మధ్యవర్తిత్వ కేంద్రంగా పేర్కొనబడిందని అన్నారు.ఒకటి లేదా రెండు సంవత్సరాలలో గూగుల్ ద్వారా డేటా సెంటర్ ఏర్పాటు చేయబడుతుందని, విశాఖపట్నం గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా ఎదగడానికి గల అవకాశాలను వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రాన్ని, అదే సమయంలో స్పేస్ సిటీ, డ్రోన్ నగరాన్ని అభివృద్ధి చేస్తుందని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ, రియల్ టైమ్ డేటాను ఉపయోగించి వాట్సాప్ ద్వారా 700 సేవలను అందిస్తోందని ఆయన అన్నారు.అదే సమయంలో ఆరోగ్యకరమైన సమాజం కోసం ఉన్నవారు, లేనివారి మధ్య అంతరాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని ఆయన చెప్పారు.ముందుగా సమావేశంలో ప్రసంగించిన నేషనల్ లా ఇన్స్టిట్యూట్ భోపాల్ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎస్ సూర్యప్రకాష్ విశాఖపట్నంలో అంతర్జాతీయ సముద్ర చట్ట పాఠశాలను సుదీర్ఘ తీరప్రాంతం ఉనికి, పెరుగుతున్న సముద్ర వివాదాలతో సూచించారు. ప్రస్తుతం ముంబై నుండి సముద్ర మధ్యవర్తిత్వం జరుగుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం గుజరాత్‌లో సముద్ర విశ్వవిద్యాలయం మాత్రమే ఉందని ఆయన అన్నారు. 1400 మంది మధ్యవర్తులకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ శిక్షణ ఇవ్వగా, డిసెంబర్ నాటికి 800 మందికి శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ప్రస్తుతం నైపుణ్యాన్ని నిర్ధారించే పద్ధతి లేదా మధ్యవర్తుల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి కొంత యంత్రాంగం లేదని ఆయన అన్నారు. మధ్యవర్తిత్వం, మధ్యవర్తిత్వంలో సమగ్రత, నిజాయితీ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సూర్యకాంత్, పిఎస్ నర్సింహ ట్రస్ట్ మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వెల్లడించారు.ముందుగా ట్రైలీగల్ భాగస్వామి చిత్ర రెంటాల సమావేశానికి స్వాగతం పలికారు.ఏ.సి.ఐ.ఏ.ఎం. ఇండియా సెక్రటరీ జనరల్ ప్రొఫెసర్ సూర్యరాజు సభలో ప్రసంగించారు.

**ధీరజ్ సింగ్ ఠాకూర్**

**ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి..**

ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ..

ఏపీ రాష్ట్రంలో 650 మంది జడ్జిలు ఉన్నారు. కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు మరో 800 మంది న్యాయమూర్తులు కావలసి ఉంది,ప్రస్తుతం మీడియేషన్ ప్రక్రియ చాలా అవసరం. మీడియేషన్ నిపుణులను తయారు చేసేందుకు 40 గంటల ట్రైనింగ్ తీసుకోవాలి.మీడియేషన్ చేసే వారికి చాలా నైపుణ్యం ఉండాలి. దానిని కొలిచేందుకు ఓ ప్రత్యేకమైన సర్టిఫికేషన్ ఉండాలి.ఆర్బిట్రేషన్ రంగంలోకి విశ్రాంత న్యాయమూర్తులు, బ్యూరోక్రాట్లు వస్తున్నారు. హానెస్ట్, డిస్హానెస్ట్ ఆర్బిట్రేటర్లు కూడా ఉన్నారు. దీనికో ప్రత్యేకమైన యంత్రాంగం ఉండాలని భావిస్తున్నాను

# న్యాయవృత్తి అత్యంత సవాల్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ :** దామోదరన్ సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ,8వ, 9వ, 10వ, 11వ మరియు 12వ బ్యాచ్‌ల సంయుక్త పట్టప్రదానోత్సవాన్ని శుక్రవారం బీచ్ రోడ్‌లోని హోటల్ నోవోటెల్‌లో నిర్వహించింది. కార్యక్రమం అకడమిక్ ప్రొసెషన్‌తో ప్రారంభమై, అనంతరం ప్రార్థన నిర్వహించబడింది. డి.ఎస్.ఎన్.ఎల్.యూ. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ (డాక్టర్) డి. సూర్యప్రకాశ్ స్వాగత ప్రసంగం చేసి, విశ్వవిద్యాలయ నివేదికను సమర్పించారు. ఆయన గౌరవనీయ అతిథులు, పట్టభద్రులు, అధ్యాపకులు, ఆహ్వానితులకు ఆత్మీయ స్వాగతం పలికారు. తన ప్రసంగంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ " చదువు, పోరాడు, సమీకరించు" అనే నినాదాన్ని ఉటంకిస్తూ, విద్యార్థులు సాధికారత, సామాజిక న్యాయం, బాధ్యత భావాలను తమ వృత్తి జీవితంలో కొనసాగించాలని సూచించారు.ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిడి.ఎస్.ఎన్.ఎల్.యూ. చాన్సలర్ న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత సుప్రీంకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి సూర్యకాంత్ హాజరై పట్టప్రదానోత్సవ ఉపన్యాసం చేశారు. భారత సుప్రీంకోర్టు గౌరవనీయ న్యాయమూర్తి , డి.ఎస్.ఎన్.ఎల్.యూ మాజీ చాన్సలర్ జె.కె. మహేశ్వరి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి,డి.ఎస్.ఎన్.ఎల్.యూ విజిటర్ పి. శ్రీనరసింహ గౌరవ అతిథిగా ఈ వేడుకకు హాజరయ్యారు.న్యాయమూర్తి పి. శ్రీనరసింహ పట్టభద్రులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, వారు కొత్త దశలోకి ప్రవేశిస్తున్న తరుణంలో మార్గదర్శకమైన సందేశాన్ని అందించారు.ఆయన మాట్లాడుతూ,భారతదేశం ఆర్థిక శక్తి, న్యాయపాలన పట్ల నిబద్ధతతో ప్రపంచవ్యాప్తంగా తన స్థానం బలంగా నిర్మించుకుంటున్న ఈ కాలంలో పట్టభద్రులు సమాజానికి విశిష్టమైన సేవ చేయగలరని అన్నారు. వారు వ్యక్తిత్వం, నైతికతతో కూడిన జీవితం నిర్మించుకుంటూ,దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని సూచించారు. చివరగా, భవిష్యత్తులో నిరంతర విజయాలను సాధించాలని ఆశీర్వదించారు.విశిష్ట అతిథి గౌరవనీయ న్యాయమూర్తి జె.కె. మహేశ్వరి, డి.ఎస్.ఎన్.ఎల్.యూ మాజీ చాన్సలర్‌గా తన అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ, ఈ సందర్భం తనకు ఎంతో వ్యక్తిగతంగా అనిపిస్తోందని తెలిపారు. పట్టభద్రులు తమ ప్రయాణంలో సహకరించిన అధ్యాపకులు, మిత్రులు, సిబ్బంది, తల్లిదండ్రులను స్మరించుకోవాలని సూచించారు. న్యాయం కేవలం వృత్తి మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్చగల శక్తి అని గుర్తుచేశారు. న్యాయవృత్తిలో కష్టపడి, నిజాయితీగా పని చేయడం ఎల్లప్పుడూ సౌకర్యం లేదా ప్రత్యేక హక్కులను మించిపోతుందని ఆయన చెప్పారు.ముఖ్య అతిథి న్యాయమూర్తి సూర్యకాంత్ పట్టప్రదానోత్సవ ఉపన్యాసాన్ని అందించారు. ఈ సభ గురువుల దినోత్సవం సందర్భంగా జరుగుతుండటాన్ని విశేష యాదృచ్ఛికంగా పేర్కొంటూ, అధ్యాపకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టభద్రులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, న్యాయవృత్తి అత్యంత సవాళ్లతో కూడినదని, దీనికి మేధస్సుతో పాటు ఆత్మబలమూ అవసరమని వివరించారు. తల్లిదండ్రులు, గురువులు, మిత్రుల సహకారాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. నిజాయితీ, స్వీయ అవగాహన, మార్పును స్వీకరించడం మరియు సక్సెస్‌ను స్వంత ప్రమాణాల ప్రకారం నిర్వచించుకోవడం ముఖ్యమని ఆయన చెప్పారు. తన అనుభవాలను పంచుకుంటూ విద్యార్థులు ఎల్లప్పుడూ ఆసక్తిగా ఉండాలని, సంబంధాలను నిర్మించుకోవాలని, సమాజంలో మార్పుకు దోహదపడాలని ప్రోత్సహించారు. ముఖ్యంగా మహిళా విద్యార్థుల పట్టభద్రతను గర్వంగా ప్రస్తావిస్తూ, వారి విజయాలను అభినందించారు.ఈ సందర్భంగా బీఏ, ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం, పిహెచ్ డి, ఎల్ ఎల్ డి పట్టభద్రులకు డిగ్రీలు ప్రదానం చేయబడ్డాయి. విద్యా ప్రతిభను గుర్తిస్తూ, వివిధ విభాగాల్లో అగ్రగాములైన విద్యార్థులకు బంగారు పతకాలు, వెండి పతకాలు ప్రదానం చేశారు. డి. ఎస్.ఎన్.ఎల్.యూ. వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ (డాక్టర్) డి. సూర్యప్రకాశ్ అతిథులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ వేడుకను విజ్ఞానం, ప్రతిభను ప్రతిబింబించే స్మరణీయ సందర్భంగా నిలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్త కొత్త రుచులతో అదిరింది..

**విశాఖపట్నం, సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ :**విశాఖ ఎంజీఎం మైదానంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభించారు.పర్యాటక రంగంలో ఓపెన్ పాలసీల ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని, అధిక రెవెన్యూ వస్తుందని విశాఖ ఎంపీ శ్రీ భరత్ ఈ సందర్భంగా తెలిపారు. దానికి తగ్గట్లు ప్రభుత్వం, అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాల్సి ఉందని అన్నారు. జిల్లా పర్యాటక శాఖ, వివిధ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఎంజీఎం మైదానంలో ఏర్పాటు చేసిన మూడు రోజుల వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ తో పాటు భాగస్వామ్యమైన ఎంపీ మాట్లాడారు. కార్యక్రమ నిర్వహణకు ముందు అధికారులు కాస్త టెన్షన్ పడ్డారని, వైజాగులో ఏ కార్యక్రమం చేపట్టినా విజయవంతం అవుతుందని వారికి ధైర్యం చెప్పానని గుర్తు చేశారు. అయితే ప్రజల నుంచి ఇంత స్పందన వస్తుందని ఊహించలేదని అన్నారు. ఇది అందరికీ స్ఫూర్తినిచ్చే విజయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇలాగే కొనసాగిస్తూ డిమాండ్ కు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచన చేశారు. మౌలిక వసతులు మరిన్ని కల్పించాలన్నారు. ప్రజలు దీనిపై ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని భవిష్యత్తులో మరింత బాగా నిర్వహిస్తామని చెప్పారు.

**వైజాగ్ అంటేనే టూరిజం.**

అనంతరం స్పెషల్ సీఎస్ అజయ్ జైన్ మాట్లాడుతూ వైజాగ్ అంటేనే టూరిజం అని, అందుకే ఈ నగరానికి ముఖ్యమంత్రి అంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి పర్యాటకుల అభిరుచికి అనుగుణంగా కొత్తకొత్త హోటల్స్, రిసార్టు వస్తున్నాయని అన్నారు. భవిష్యత్తులో విశాఖ కేంద్రంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్యాలండర్ కూడా రూపొందించామని రాష్ట్రంలో 9 మెగా ఈవెంట్లు, జిల్లాల్లో 15 చొప్పున ఈవెంట్లు నిర్వహిస్తామని అజయ్ జైన్ చెప్పారు. విశాఖలో త్వరలోనే పార్టనర్స్ సమ్మిట్, 2026లో వైజాగ్ ఉత్సవాలు జరుగుతాయని, అరకు ఉత్సవాలు కూడా ఉంటాయని, ఆ మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అతి తక్కువ కాలంలో ఫెస్టివల్ నిర్వహించామని, ప్రజలు బాగా సహకరించారని అన్నారు.

**వైజాగ్ లో ప్రతి నెలా ఒక ఈవెంట్**

ఇక నుంచి వైజాగ్ లో ప్రతి నెలా ఒక ఈవెంట్ నిర్వహిస్తామని, వచ్చే జనవరిలో వైజాగ్, భీమిలి ఉత్సవాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. 2026 ఫిబ్రవరిలో ఐ.ఎఫ్.ఆర్. ఉంటుందని చెప్పారు. సిటీ పరేడ్ కూడా నిర్వహిస్తామన్నారు. పర్యాటక రంగంలో వైజాగ్ కు పరిచయం అవసరం లేదని, వైజాగ్ పేరు చెప్పగానే టూరిజం గుర్తు వస్తుందని అన్నారు. ఈ మధ్యనే పాప్ అన్ హాఫ్ (డబుల్ డెక్కర్) బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. మరిన్ని కార్యక్రమాలు, చర్యల ద్వారా పర్యాటకానికి వైజాగ్ ను డెస్టినేషన్ గా చేస్తామని పేర్కొన్నారు. చాలా కాలం తర్వాత ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించాం.




## అనకాపల్లిలో ఘనంగా గురుపూజోత్సవం



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవం ఇవ్వాలని హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. శుక్రవారం స్థానిక ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గురుపూజోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన హెూం శాఖామంత్రి వంగలపూడి అనిత గురుపూజోత్సవం సందర్భంగా గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలుతెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులే విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. బాలలను మంచి విద్యార్థిగా మార్చేదే విద్యే అని, విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న బ్యాగులు,దుస్తులపై మార్గదర్శకులైన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోలు ముద్రించాలని మంత్రి కోరారు. పిల్లలకు చదువులు భారంగా ఉండకూడదని, వినోదంగా, సంతోషంగా చదవాలని అభిప్రాయపడ్డారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ విద్యాశాఖను ప్రక్షాళన చేశారని, కొత్త టీచర్స్ నియామకం ఉత్తర్వులు కూడా త్వరలోనే జారీ చేస్తామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య సుహృద్భావ వాతావరణం కల్పించుటకు ప్రతీ పాఠశాలలో మెగా టీచర్స్ పేరెంట్స్ మీటింగ్స్ నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ విద్యా విధానంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు అర్థమయ్యేలా భోదనలో మార్పులు తీసుకు రావాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయుల కృషితో 2024, 25 సంవత్సరములో రాష్ట్రస్థాయిలో జిల్లా ఉత్తీర్ణత శాతం 5వ స్థానానికి తెచ్చామన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్ష తప్పిన విద్యార్థులను సప్లిమెంటరీ పరీక్షలు కట్టించి, తద్వారా 80 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా 39 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందించారు. అవార్డులు అందుకున్న వారిలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు 6మంది, స్కూల్ అసిస్టెంట్స్ 20 మంది, మరియు ఎస్ జి ఎస్ టి బెస్ట్ టీచర్ 13మంది ఉన్నారు.

## కాలుజారి గెడ్డలో పడిపోయి మృతి చెందిన మహిళ



**వి మాడుగుల, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం తాటిపర్తి పంచాయతీ అజయ పురం గ్రామానికి చెందిన పాంగి మచ్చమ్మ 26 అనే మహిళ గురువారం సాయంత్రం సుమారుగా ఐదు గంటలకు కూలి పనికి వెళ్లి తిరిగి తన గ్రామానికి వస్తుండగా తాచేరు గెడ్డ ను కర్రల వంతుని దాటుతుండగా కాలుజారి గెడ్డ లో పడిపోయి మృతి చెందినట్లుగా తన భర్త మత్స్యరాజుఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగాఎస్ఐ జి నారాయణరావు తెలిపారు.

## నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించిన టిడిపి అగ్రనేతలు



**రావికమతం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** జెడ్. బెన్నవరం పంచాయతీ కిత్తంపేటలో నూతనంగా నిర్మించిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని టిడిపి అగ్ర నేతలు శుక్రవారం ఆవిష్కరించారు. మాజీ మంత్రి , భీమిలి ఎమ్మెల్యే అయిన గంటా శ్రీనివాసరావు, చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, అనకాపల్లి జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర గృహ నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ అయిన బత్తుల తాతయ్య బాబు తదితరులు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గం లో రావికమతం మండలం తో పాటు కిత్తంపేట గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచుకోటలని కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో వివక్షతకు గురవుతున్న ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలో తిరుగులేని శక్తిగా మలచిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు.. ఆ మహానేత స్థాపించిన పార్టీలో తామంతా భాగస్వాములవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. పేదరికంలో అలమటిస్తున్న ఆంధ్రులకు కూడు,గూడు, గుడ్డ కనీస అవసరాలు తీర్చాలన్న ఆయన ఆశయాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కోమటి శంకర్రావు, ఉపాధ్యక్షుడు సాలాపు రమేష్, కిత్తం పేట మాజీ సర్పంచ్ కర్రీ అర్జున . మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూటాల చిన్న, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కొప్పాక వద్ద రోడ్డుకు అడ్డంగా నేలకొరిగిన చెట్టు

**- హుటాహుటిన తొలగించిన అనకాపల్లి రూరల్ పోలీసులు**



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలోని కొండ కొప్పాక వద్దగల జాతీయ రహదారి పై శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో వర్షం కారణంగా భారీ వృక్షం నేలకొరిగి ట్రాఫిక్ నిలిచిపోయింది. సమాచారం అందుకున్న అనకాపల్లి రూరల్ పోలీసులు సిఐ అశోక్ కుమార్ నేతృత్వంలో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని చెట్టును రహదారిపై నుంచి తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. దీంతో జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు రద్దీ కాస్త నెమ్మదిగా తొలిగిపోయింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి సాంకేతిక పరిజ్ఞానానికి మూలాలు మర్చిపోకూడదు

**ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**




**అచ్యుతాపురం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** సైన్స్ అండ్ ఇండీజినేయన్స్ టెక్నాలజీ ప్రాజెక్టును అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజీలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ నేటి సాంకేతిక పరిజ్ఞానం ఏదైతే ఉందో వాటికి మూలాలు మనం మర్చిపోకూడదని ఆయన తెలియజేశారు భారతదేశ%ూ% గొప్ప సాంకేతిక మరియు సంస్కృతి సాంప్రదాయాలకు కొదవలేదని యాంత్రికరణ లేని సమయంలో భారతదేశంలో ఎన్నో అద్భుతాలు సృష్టించి మనిషి జీవన శైలిని కొనసాగించాడు వివిధ మూలికలను ఉపయోగించి ఆయుర్వేదిక్ మందులను తయారు చేసి ఎటువంటి రోగాన్ని అయినా నయం చేసేవారు ఇలాంటి ఎన్నో గొప్ప కలలు ఉన్న దేశం భారతదేశం ప్రస్తుతం ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు మూలం మన ప్రాచీన గ్రంధాలు మరియు అవశేషాలు వాటిని మర్చిపోవడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరి ఈ విషయాన్ని తెలుసుకోవాలని విద్యార్థి దశ నుండే వారికి తెలియపరచాలని కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ మధుసూదన రావు మాట్లాడుతూ ప్రాజెక్ట్ వివరాలు తెలియజేశారు. భారతీయ వేద గణితం యొక్క బోధనా శాస్త్రం, భారతదేశంలో ఖగోళ శాస్త్రం, ప్రాచీన భారతీయ కళ మరియు వాస్తుశిల్పం (వాస్తు శాస్త్రం), ప్రాచీన పురావస్తు వ్యవస్థ, సాంప్రదాయ ఆహార సంస్కృతి, స్వదేశీ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, ప్రాచీన లోహశాస్త్రం, నేల సంరక్షణ యొక్క ప్రదర్శన నమూనాలు. ప్రాచీన కాలంలో విద్యుత్ ఉత్పత్తి పద్ధతుల నమూనాలు, సాంప్రదాయ చేతిపనులు, నేత, చేనేత వస్త్రాలు, కుండలు మరియు లోహ సంగ్రహణ శాస్త్రం వంటి స్వదేశి సాంకేతిక అంశాలపై విద్యార్థుల మధ్య అవగాహన కల్పించడం ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ సాహూ సీనియర్ రీజినల్ మేనేజర్ నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, జీ మహేశ్వర రావు డిప్యూటీ డైరెక్టర్ మై భారత్, ప్రశాంతి కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ప్రశాంతి కాలేజ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ధర్మే రెడ్డి ప్రసాద్ గారు తెలియపరచడం జరిగింది.

## ట్రాక్టర్లతో భారీగా పోలవరం కాలువ గ్రావెల్ అక్రమ తంలింపు



**పాయకరావుపేట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట బిల్లాకోరి మెట్ట వద్ద పోలవరం కాలువ గ్రావెల్ ను కొంతమంది ట్రాక్టర్ యజమానులు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఎటువంటి అనుమతులు లేకపోయినా ప్రతిరోజు పది కి పైగా ట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా వందల ట్రిప్పుల గ్రావెల్ ను తరలించి అమ్మేస్తున్నారు.రాత్రిపూట వీధుల్లో గ్రావెల్ ట్రాక్టర్లు తిరగడంతో ట్రాక్టర్ శబ్దాలకు కంటి మీద కునుకు లేకుండా పోతుందని,లోడ్ ట్రాక్టర్ల వల్ల సిమెంట్ రోడ్లు గుంతలు పడి పాడైపోతున్నాయని అక్కడ ప్రజలు వాపోతున్నారు.ప్రధాన రోడ్డు మార్గంగుండా నిత్యం గ్రావెల్ తరలింపు జరుగుతున్న ఒక్క అధికారి కూడా పట్టించుకోకపోవడం గమనార్హం.రాష్ట్ర హెూం మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న చోట ఇటువంటివి జరుగుతున్న అధికారి యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న తీరు పై సర్వత్ర విమర్శలు వెల్లువుతున్నాయి.ఇకనైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని గ్రావెల్ అక్రమ తలింపుకు అడ్డుకట్టు వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.




## కొత్త్యాడలో ఘనంగా గురు పూజోత్సవం



**లక్కవరపు కోట, సెప్టెంబర్5 (మేజర్ న్యూస్) :** మండలంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా నిర్వహించే గురుపూజోత్సవం జరిగింది. కొత్యాడ జడ్పీ హైస్కూల్లో హెచ్ఎం జామి అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో సర్వేపల్లి రాధా కృష్ణ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను దుస్సాలువాతో సత్కరించారు. ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తిని మించిన గొప్ప వృత్తి లేదని ఒక విద్యార్థిని వున్నత వ్యక్తిగా మార్చగల శక్తి ఉపాధ్యునికి మాత్రమే ఉందని, ఈ సమాజంలో ఎందరో విద్యా వేత్తలను మేధావులను తయారు చేయవచ్చు అని హెచ్ఎం అప్పలనాయుడు అభిప్రాయపడ్డారు.

# సమజాభివృద్ధిలో ఉపాధ్యాయులది కీలకపాత్ర.!



### చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు

**మెరకముడిదాం సెప్టెంబరు 5 మేజర్ న్యూస్ :** సమజాభివృద్ధిలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళావెంకట్రావు అన్నారు. విజయనగరంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి ఎమ్మెల్యే కళా ఘనంగా సత్కరించి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే విద్యార్థుల్లో చదువుతోపాటు, క్రమశిక్షణ, నైతికవర్తన పెంపొందిస్తూ తల్లి దండ్రులతోపాటు ఉపాధ్యాయులు వారి ఉన్నతికి బాటలు వేస్తున్నారని ప్రశంసించారు. గ్రామ స్థాయి ఉద్యోగి నుండి దేశ రక్షణ కు సేవలందిస్తున్న వారందరనీ ఆదర్శ వంతులుగా తీర్చి దిద్దిన ఘనత ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే దక్కిందని అన్నారు. ఏమిచ్చినా గురువుల రుణం తీర్చుకోలేమని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ స్ఫూర్తితో ఉపాధ్యాయులు విద్యావ్యవస్థను సుసంపన్నం చేస్తున్నారని అభినందించారు. ఉపాధ్యాయుడు నుంచి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్లకే కాకుండా అన్నివర్గాలవారికి ఆదర్శనీయులని అన్నారు. గాదె శ్రీనివాసులు నాయుడు సహా పలువురు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీలుగా ప్రాతినిధ్యం వహించడం సంతోషకరమని కిమిడి పేర్కొన్నారు. అనేకమంది ఉపాధ్యాయులు సామాజిక సేవలో కూడా భాగస్వాములు కావడం ముదావహమని చెప్పారు. తనకు ఉపాధ్యాయులంటే ఎంతో గౌరవభావమని కళావెంకట్రావు చెప్పారు. తాము ఉన్నస్థితిలోనే ఉంటూ విద్యార్థులను ఉన్నతస్థితికి తీసుకువెళ్లడం ఒక్క ఉపాధ్యాయులకే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసులు నాయుడు, సత్యనారాయణ రాజు, జిల్లా కలెక్టర్ అంబేద్కర్, జిల్లా విద్యాశాఖ అధికారి, డిసిఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కళా వెంకట రావుకు అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతించారు. కిమిడి కళావెంకట్రావు, కలెక్టర్ అంబేద్కర్, అధికారులు, ప్రజాప్రతినిధులు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు.



## విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

### – నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య హెచ్చరిక



**విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో వార్డు సచివాలయాల కార్యదర్శులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కమిషనర్ పల్లి నల్లనయ్య హెచ్చరించారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు కార్యదర్శులు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఒకవైపు ప్రభుత్వ కార్యక్రమాలను చేపడుతూనే మరోవైపు ప్రజల వినతులను పరిష్కరించాలని తెలిపారు. సచివాలయాలకు వచ్చిన ప్రజల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. సచివాలయాలను ఆకస్మిక తనిఖీలు చేస్తామని చెప్పారు. అందువల్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## వేలంలో రూ.52,116కి వినాయక తాపేశ్వరం లడ్డు



**చీపురుపల్లి సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** స్థానిక లావేరు రోడ్డులోని కొత్త గవిడి వీధి శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ ఛైర్మన్ గవిడి నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక సేవా కమిటీ విగ్రహానికి సంబంధించి లడ్డు వేలంపాట శుక్రవారం నిర్వహించారు. తాపేశ్వరం లడ్డు వేలంపాటలో పట్టణానికి చెందిన పలువురు పాల్గొని వేలం పాట పాడారు. వేలంపాటలో రూ.52,116 కు వ్యాపారవేత్త సూరు బంగారయ్య మనవుడు ఉమా శంకర్ వేలంలో దక్కించుకున్నారు. 51 కిలోల తాపేశ్వరం లడ్డు ప్రసాదాన్ని మంగళవాద్యాల మధ్య ఉమా శంకర్ ఇంటి వద్దకు భారీ ఊరేగింపుతో కమిటీ సభ్యులు తీసుకువెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు సూరు శ్రీనివాస్, వివేక్, శనపతి కనక రాజు, చిలుకూరి శేఖర్, కోలా రాము, కొత్తకోట శేఖర్, నారాయణశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌కు ఆటో వితరణ



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పెర్ల సమీపంలో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ కు సంబంధించిన ఎలక్ట్రికల్ ఆటోను విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిధి గజపతిరాజు రోటరీ క్లబ్ సభ్యులతో కలిసి శుక్రవారం లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. విజయనగరం రోటరీ క్లబ్ కు చెందినవారు కొప్పెర్ల గ్రామ పంచాయతీ లో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ కి ఎలెక్ట్రిక్ ఆటోను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అతిధి గజపతిరాజు మాట్లాడుతూ, చుట్టు పక్కల గ్రామాల నుండి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడానికి రోటరీ క్లబ్‌కు చెందిన వారు ఎలక్ట్రికల్ ఆటోను సమకూర్చడం ఎంతగానో ఉపయోగపడు తుందని తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పునరుత్పాదక వస్తువు లను ప్రోత్సహించడం మంచిదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ వెంకటేశ్వర్లరావు, రోటరీ ప్రెసిడెంట్ బి.వి.శ్రీనివాసరావు, సెక్రటరీరోటరీ క్లబ్ ఆఫ్ విజయనగరం చెందినవారు, కొప్పెర్ల గ్రామ పంచాయతీలో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌కి ఎలెక్ట్రిక్ ఆటోను అందించారు. ఈ కార్యక్రమంలో, సెక్రటరీ రాధికా రాణి, అసోసియేషన్ సైకొరియన్ మెంబర్ బూర్లె శ్రీధర్, రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అలుగోలులో గణేష్ నిమజ్జనంలో అపశృతి

### – చెరువులో పడి వ్యక్తి మృతి



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** మండలంలోని అలుగోలు గ్రామంలో వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకుంది. నిమజ్జన సమయంలో వ్యక్తి గుండాల చెరువులో పడి గురువారం రాత్రి మృతిచెందారు. పోలీసులు, కుటుంబ సభ్యులు అందించిన వివరాలు ప్రకారం... గురువారం రాత్రి 12 గంటలకు గ్రామానికి చెందిన పంచాది గణపతి(45) వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా తన వద్ద ఉన్న సెల్ ఫోన్ చెరువు గట్టుపై ఉన్న కెల్ల నీలా కుమార్ అనే బాలుడికి ఇచ్చి నిమజ్జనం కార్యక్రమానికి చెరువులోకి దిగాడు. నిమజ్జనం కార్యక్రమం పూర్తయి అందరూ ఇంటికి వెళ్లారు. సెల్ పట్టుకుని గణపతి ఇంటికి లీలా కుమార్ వెళ్లాడు. గణపతి సతీమణి పావని ఇంకా ఇంటికి రాలేదని చెప్పగా అందరూ చెరువు వద్ద నిమజ్జనం ప్రదేశంలో వెతికి చూడగా గణపతి విగతజీవిగా దర్శన మిచ్చాడు. దీంతో అందరూ విషాదంలోకి మునిగిపోయారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. అయితే మృతుడు మద్యం సేవించి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు. చెరువు లోతుగా ఉండడంతో మునిగిపోయి ఊపిరి ఆడక చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. మృతుడు ఎల్ ఐసి ఏజెంట్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి నెల్లిమర్ల ఎస్ఐ బి గణేష్ దర్యాప్తు చేస్తున్నారు.

## రాజాంలో జరిగే 11వ సిఐటియూ మహా సభలు జయప్రదం చేయండి




**లక్క వరపుకోట, సెప్టెంబర్5 (మేజర్ న్యూస్) :** విజయనగరం జిల్లా రాజాంలో సిఐటీయూ 11వ మహా సభలు సెప్టెంబర్ 7, 8 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఈ సభలను జయప్రదం చేయాలని కోరుతూ ఎల్.కోట మండల సిఐటీయూ నాయకులు తరిని వెంకట రమణ మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ ఉద్యమాల పురిటి బిడ్డ కార్మిక కర్షక ఉద్యోగులు రైతులు కూలీల కోసం పోరాడే నిత్య పోరాట సారధి సిఐటీయూ అని ఈ సభలు రాజాం శ్రీ సాయి నటరాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నారని ఈ మహా సభలలో ఉద్యోగులు కార్మికులు, జిల్లాలో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న నాయకులు పాల్గొంటారని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లు కారణంగా జరిగే నష్టం వాటిని ఎలా తిప్పి కొట్టాలో అలాగే ఇతర కార్మిక సమస్యల పై వక్తలు మాట్లాడు తరానికి ఈ సభలకు మండలం నుంచికార్మికులు అందరు పాల్గొనాలని పిలుపు నిచ్చారు.

## 108 అంబులెన్స్ ద్వారా మెరుగైన సేవలు

- అత్యాధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 108 అంబులెన్స్‌లను స్థానిక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించిన ఎంపీ కలిశెట్టి



రణస్థలం, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎచ్చెర్ల నియోజకవర్గానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన రెండు 108 అంబులెన్స్ లను మంజూరు చేయగా, శుక్రవారం విజయ నగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనా యుడు , స్థానిక శాసనసభ్యులు నడికుదుటి ఈశ్వరరావు తో కలిసి రణస్థలం 108 మండల కార్యాలయం ప్రాంగణాల్లో సదరు అంబులె న్సులను ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య విషయంలో మెరుగైన సేవలు అందించడానికి మధునా తనమైన 108 వాహనాలను మంజూరు చేసి ఉన్నారని ప్రజలు 108 వాహన సేవలను సద్విని యోగం చేసుకొని సకాలంలో ఆరోగ్య సేవలు పొందుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్ర మంలో కార్యక్రమంలో కూటమి మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్య కర్తలు, సంబంధిత ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## సహజ సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యం

- సేంద్రియ ఉత్పత్తుల మొబైల్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్: ప్రకృతిసిద్ధమైన, పర్యావరణ అనుకూలమైన సేద్యమే సేంద్రియ వ్యవసాయమని,0 ఆ పంటల నుంచి వచ్చే ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని రైతుబజారు వద్ద డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో సేంద్రియ ఉత్పత్తులను విక్రయించే మూడు మొబైల్ వాహనాలను ఆయన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృత్రిమంగా తయారయ్యే రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా కేవలం కంపోస్టు, పచ్చిరొట్ట లాంటి జీవాధారిత ఎరువులతో పంట లు పండించి వాటి ఉత్పత్తులను ప్రజలకు అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రజారోగ్య రక్షణలో భాగంగా ఈ ఉత్పత్తులను అందజేస్తున్నట్లు వివరిం ళిళిళిచారు. ప్రభుత్వం సంకల్పం ఎంతో గొప్పదని ప్రజలు వీటిని ఆదరించాలని కోరారు. ప్రజలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను అందించడమే లక్ష్యం అన్నారు. కాలుష్యాన్ని తగ్గిస్తూ, నేల సారాన్ని సంరక్షిస్తూ అటు రైతులు, ఇటు వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడే ఈ విశిష్ట ఉత్పత్తులు ప్రస్తుతం భారత్ తోపాటు ప్రపంచ మంతా విస్తరిస్తోందని చెప్పారు. రసాయనాలతో పండిన ఆహారంతో వస్తున్న అనారోగ్యాలు, సాగు భూముల్లో సారం క్షీణించడం లాంటి అనర్థాలు, ప్రజల్లో ఆరోగ్య స్పృహ పెరగడం తదితర పరిస్థితులన్నీ సేంద్రియ ఉత్పత్తులతో ఊపందుకుంటున్నాయన్నారు. అంతర్జాతీయంగా సేంద్రియ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతోందని ఇది ఎంతో శుభపరిణామన్నారు. ఆయనతో పాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కన్వీనర్లు అప్రమత్తంగా ఉండండి

### 9న టెక్కలిలో జరిగే రైతు ధర్నాను జయప్రదం చేయండి:తిలక్



నందిగాం : సెప్టెంబర్ 05 మేజర్ న్యూస్ ఓటర్ల జాబితాలో చేర్పులు మార్పులు విషయమై బూత్ కన్వీనర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి పేరాడ తిలక్ కోరారు. నందిగాం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ కన్వీనర్లతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న దృష్ట్యా ఓటర్ల చేర్పులు మార్పులపై దృష్టి సారించాలని సూచించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, టెక్కలి నియోజకవర్గం లో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నప్పటికీ యూరియా కూడా సరఫరా చేయలేని దుస్థితి ఏర్పడి ఉందని అన్నారు . మాజీ ముఖ్యమం త్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల తొమ్మిదో తేదీన టెక్కలిలో జరుగు రైతు ర్యాలీ, ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు. యూరియా కోసం గ్రామాల్లో ఇబ్బంది పడుతున్న రైతుల పక్షాన పోరాటం సాగించి రైతులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తొమ్మిదో తేదీన అందరు రైతులతో కలిసి నిర్వహించే ర్యాలీలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ మూర్తి మండల పార్టీ అధ్యక్షులు తమరి ఫల్గుణ రావు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఎర్ర చక్రవర్తి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కూరమాణ బాలకృష్ణారావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లు, నియోజకవర్గ, మండల అనుబంధ విభాగాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బాడాన రాజు కి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రదానం



పోలాకి సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరిం చుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడూరు నందు సాంఘి క శాస్త్ర ఉపాధ్యా యులు గా పనిచేస్తున్న బాడాన రాజు కు అంబేద్కర్ ఆడిటో రియం శ్రీకాకు ళంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్, స్థానిక శాసనసభ్యులు గొండు శంకరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవిబాబు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎస్. శశిభూషణ్ రావు మరియు అధికారుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అవార్డు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. వినూత్న బోధనా పద్ధతుల ద్వారా ప్రభుత్వ పాఠశాల బలపేతానికి, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. రాజుకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ప్రధానోపాధ్యాయులు జి. శాంతి, పాగోటి రామకృష్ణ, టి.వి రమణమూర్తి, శ్రీనివాస పట్నాయక్, కేశవ రావు, మక్కా శ్రీనివాసరావు, గుణ శేఖర్, పోలాకి మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు చింతాడలక్ష్మణరావు, శాసపు శివ దేవి, టి.లోకేశ్వర రావు, కె.రాజేశ్వర రావు, పల్లి మోహన్ రావు, కిరణ్ కుమార్, పి.ఉమా భాస్కర రావు, వివిధ ఉపాధ్యాయ సంఘ నాయకులు హర్షం వెలిబుచ్చారు

### ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు ఖర్చులపై

# సోషల్ ఆడిట్ తనిఖీలు

సారవకోట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్: మహా సింగి పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది మార్చి వరకు ఉపాధి హామీ శాఖకు సంబంధించి 65 రకాల పనులకు 79 లక్షలు నిధులు ఖర్చు అయినట్లు వేతన దారులకు పని కల్పించారనిఐటీడీఏ సీతంపేట శాఖ నుండి పనసలోవ నుండి చిన్నమల్లిపురం వరకు 1.5 కిలోమీటర్లు పొడవునా బీటీ రోడ్డు పనులకు 90 లక్షలు గ్రాండ్ చేయగా 20. 3 6 లక్షలు వరకు పనులు జరిగిందని ఇందులో 112 క్యూబిక్ మీటర్లు తేడా ఉన్నట్లు అటవీశాఖ టెరిటోరియల్ 50,000 మొక్కలు నర్సరీ పెంపకం చేసి 40 వేలు మొక్కలు వరకు పంపిణీ చేసినట్లు సామాజిక అటవీ శాఖ వారు 30 వేలు నర్సరీ మొక్కలు పెంపకం చేసి 22,500 మొక్కలు పంపిణీ చేసి మిగతా 7500 మొక్కలు పెద్దలంబ గ్రామంలో మొక్కలు పెంపకం చేసినట్లు శుక్రవారం గ్రామ సభ నిర్వహించి డిఆర్పి చదివి వినిపించి వెల్లడించారు ఈ గ్రామ పంచాయతీ కార్యదర్శి స్థానిక సర్పంచ్ ఉరిటి రంజిత్ అధ్యక్షతన నిర్వహించగా ఎస్ ఆర్ పి సూర్యనారాయణ హాజరైనారు మాజీ సర్పంచ్ పొడినిరత్నాల నాయుడు గ్రామ పెద్దలు పి వెంకయ్య నాయుడు కొండాల మురళీమోహన్రావు మెట్ట కన్నయ్య పంచాయితీ లో ఉన్న ప్రజలు అటవీశాఖ అధికారులు ఎం త్రినాధ నాయుడు ఎం అజయ్ కుమార్ ఐటీడీఏ శాఖ నుండి ఇంజనీరింగ్ అసిస్టెంట్ దిల్లేశ్వరరావు పాల్గొన్నారు.




## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

### జిల్లా రెవెన్యూ అధికారి సమీక్ష



శ్రీకాకుళం, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సహాయక బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పరీక్షలు ఈ నెల 7వ తేదీ, ఆదివారం జరగను న్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లపైనా జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు కలెక్టర్ కార్యాల యంలో శు క్రవారం సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 5,186 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. ఉదయం 10:00 నుండి 12:30 వరకు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, సహాయక బీట్ ఆఫీసర్ పరీక్షలు జరుగు తాయని, ఈ విభాగానికి 4,495 మంది అభ్యర్థులు హాజరవుతారని ఆయన చెప్పారు. అలాగే మధ్యాహ్నం 03:00 నుండి 5:30 వరకు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పరీక్ష జరగనుందని ఈ విభాగానికి 691 మంది అభ్యర్థులు పాల్గొంటారన్నారు. పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏపీపీఎస్సీ సెక్షన్ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, అభ్యర్థులకు పరీక్షా సమయానికి గంటన్నర ముందు నుండి కేంద్రంలోకి అనుమతి ఉంటుందని తెలిపారు. అయితే, పరీక్షా సమయానికి పావుగంట ముందుగా గేట్లు మూసివేస్తారని చెప్పారు. పరీక్షలు ఓఎంఆర్ షీట్ల ద్వారా ఆఫ్లైన్ విధానంలో నిర్వహిస్తారని, ఓఎంఆర్ షీట్లపై అభ్యర్థి వివరాలు ముందే ముద్రించి ఉంటాయని, వాటిని మార్చేందుకు వీలులేదని, ఏవైనా షీట్లు పాడైతే బఫర్ షీట్ల నుండి అందజేస్తారని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు నామినల్ రోల్స్‌లో కేవలం ఒక సంతకం మాత్రమే చేయాలని, అందులో ఏ మార్పులు చేయకూడదని సూచించారు. ఫోన్లు, కాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని స్పష్టం చేశారు. పరీక్షా కేం ద్రాల్లో అభ్య ర్థులకు రూమ్‌లు, హాల్స్ గురించి తెలియజేసేందుకు సహాయ కులను అం దుబాటులో ఉంచాలని కళాశాల యాజమాన్యాలకు సూ చిం చారు. ప్రతి కేంద్రం వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, అలాగే వైద్య, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉండాలని కోరారు. సమావేశంలో ఏపీపీ ఎస్సీ సెక్షన్ అధికారులు శ్రీనివాస్, మల్లికార్జున రెడ్డి, నాగభూషణ్ పాల్గొన్నారు.

### ఎల్ఎల్ఎం పట్టాను పొందిన

# నిమ్మాడ సర్పంచ్ సతీమణి




కోటబొమ్మాళి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్: మండ లంలోని నిమ్మాడ పంచా యతీ సర్పంచ్ కింజరాపు సురేష్ సతీమణి చారుమతి ఎల్ఎల్ఎం పట్టాను పొం దారు. దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయవిశ్వ విద్యాలయం సంయుక్త స్నాతకోత్సవాలు విశాఖపట్నంలోని ఓ హోటల్‌లో శుక్రవారం జరిగాయి ఈ సందర్భంగా సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. నరసింహ చేతులు మీదుగా ఆమె పట్టాను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను కుటుంబసభ్యులు, ప్రముఖులు , మరియు గ్రామస్తులు చారుమతి అభినందించారు.

# వైకుంఠ వెంకటేశ్వర స్వామి మహాభిషేకం



**గాజువాక, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 65 వ వార్డు పరిధి వాంబే కాలనీ గరుడాద్రి కొండపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ నక్షత్రం(స్వామివారి జన్మ నక్షత్రం) శ్రావణ పౌర్ణమి పురస్కరించుకొని శు క్రవారం ఉదయం 4 గంటల నుండి మహాభిషేకం, పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో స్వామివారి జన్మ నక్షత్రం(శ్రవణ) నాడు స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన రెండవ ఆలయముగా గరుడాద్రి కొండపై వెలిసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం స్వామి వారికి పంచామృత అభిషేకాలతో పాటు వివిధ రకాల పళ్ళ రసాలు కుంకుమ పూజలు ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు, తాతాచార్యులు చే మహాభిషేకం నిర్వహించడం జరిగినది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు, అన్నప్రసాదం వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు సత్యవతి, హిమాజా,పద్మ,మంగా, చిన్నమ్మ, శోభ, దుర్గ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఆదర్శ్‌నగర్‌లో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

**ఆరిలోవ, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** జీవీఎంసీ, 10వ వార్డు ఆదర్శ్ నగర్ , బూత్ నెంబర్ 79 లో గడప గడపకు బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలోవార్డు అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలకు వ్యతిరేకంగా ప్రజలను మోసం చేస్తున్న విధానాలను మహిళలకు వివరించారు.



ఈ కార్యక్రమంలో వార్డు పరిశీలకులు గూడవల్లి విక్టర్ ,మాజీ ఏపీ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పతివాడ వెంకటలక్ష్మి, జిల్లా కార్యదర్శి బోండా శ్రీనివాస్, తూర్పు నియోజకవర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షులు వైదా నారాయణరావు, మహిళా అధ్యక్షురాలు ఇట్ల వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి కంట్రెడ్డి కన్నబాబు,యువజన అధ్యక్షుడు కంటుబోతు తులసీరామ్,మైనార్టి సెల్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ రావుఫ్, పార్టీ ముఖ్యనాయకులు, శశికుమార్,గురువులు, సూరిబాబు రవికుమార్, మన్మధరావు,సురేష్, సంతోష్, సత్యనారాయణ, రాధ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి వాసుపల్లి ఏసీ వితరణ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :** విశాఖ దక్షిణ నియోజకవర్గం పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ కుమారుడు వాసుపల్లి సాకేత్ రూ.50వేల విలువగల ఏసీ వితరణ చేశారు. దక్షిణ నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులకు రెండు టన్నుల సామర్థ్యం కలిగిన సాంసంగ్ ఎయిర్ కండిషన్ ను భక్తుల సౌకర్యార్థం వాసుపల్లి గణేష్ కుమార్ కుమారుడు సాకేత్ చేతుల మీదగా బహుకరించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి మీదా ఉండాలని కోరుకుంటూ పూజలు చేశామన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసానని వాసుపల్లి అన్నారు. ఆ చల్లని తల్లి ఆశీస్సులు దక్షిణ నియోజకవర్గ ప్రజల పై ఉండి కాపాడాలని వాసుపల్లి కోరారు. ఈ కార్యక్రమం లో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎస్ఆర్ అవార్డ గ్రహీతలుగా నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాపకులు




**ఆనందపురం, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కౌన్సిల్ ఫర్ స్కిల్ అండ్ కాన్ఫిడెన్స్ ఇన్ వర్క్ ఎడ్యుకేషనల్ అవార్డు ప్రదానోత్సవంలో నడింపల్లి సత్యనారా యణ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అధ్యాప కులు సీఎస్ఆర్ అవార్డు గ్రహీతలుగా నిలిచారు. విద్యార్థి విద్యాభ్యాసంలో ప్రోత్సాహకరంగా, మెంట రింగ్, మార్గదర్శనం చేయడంలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డు దక్కిందని కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్ తెలిపారు.డా. పి. ఎన్. ఇ. నవీన్, ఇండస్ట్రీ–ఇన్స్టిట్యూట్ ఎంగేజ్‌మెంట్ హెడ్ మరియు అసోసియేట్ ప్రొఫెసర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, మరియు డా. బి. శివ ప్రసాద్, ప్రొఫెసర్ మరియు విభాగాధిపతి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, ఈ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. సీఎస్‌సీ అకాడమీ ఇండియా డైరెక్టర్ శ్రీ రామ్మోహన్ ఈ అవార్డులను తమ సంస్థ తరపున అందజేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకోవాలని ప్రోత్సహించారు.ఈ అవార్డులు జేఎన్‌టీయూ–జివి, విజయనగరం ఉపకులపతి ( ఐ/షి) ప్రొఫెసర్ రాజలక్ష్మి మేడం సమక్షంలో అందజేయబడడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా అన్ని అకాడెమిక్ హెడ్స్ అభినందనలు తెలియజేస్తూ, విద్యార్థులలో జ్ఞానాన్ని రూపాంతరం చేసి వారిని అభివృద్ధి దిశగా నడిపించడంలో వారి మార్గదర్శకత్వాన్ని ప్రశంసించారు. మేనేజ్‌మెంట్ కూడా అభినందనలు తెలియజేసి, విద్యా ప్రాముఖ్యత,విద్యార్థుల విజయ సాధన దిశగా మరింత కృషి చేయాలని ప్రోత్సహించింది.

# పవర్ గైస్ ఆధ్వర్యంలో అన్న సమారాధన

**గాజువాక, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్:** కొత్త గాజువాక సాయిరాం నగర్ లో పవర్ గైస్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, స్థానిక కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొని అన్న సమారాధన ప్రారంభించారు. వినాయక ఉత్సవ కమిటీ అయిన పవర్ గైస్ యూత్ 21 అడుగుల గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి అత్యంత వైభవంగా నవరాత్రులు చేయడం హర్షనీయమన్నారు. ఈ



సందర్భంగా డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

# ముగిసిన కనకమహాలక్ష్మి అమ్మవారి పవిత్రోత్సవాలు



**విశాఖపట్నం, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :**కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న పవిత్రోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిఆరాధన, పవిత్ర వితరణ, మహా పూర్ణాహుతి కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రవేత్తముగా జరిపారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు అని ఏర్పాట్లు చేశారు.

# అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ 108 వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :** విశాఖ జిల్లాకు కొత్తగా అధునాతన వ్యవస్థలున్న 108వాహనాలు మంజూరు కావడం అభినందనీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. భవ్య హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో ఏపీ ప్రభుత్వం విశాఖకు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ (ఏఎల్ఎస్) వ్యవస్థ కలిగి ఉన్న రెండు 108 వాహనాల్ని కేటాయించింది. ఈ మేరకు వాహనాన్ని గాజువాక ప్రభుత్వాస్పత్రి ఆవరణలో శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 108వాహన జిల్లా మేనేజర్ ఎం. సురేష్ అభ్యర్థన మేరకు త్వరలో ఆ సిబ్బందికి షెల్టర్ సమకూరుస్తామని, వాహనం పెట్టుకునేందుకు స్థలం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. 'ప్రీ హాస్పిటల్ కేర్' సదుపాయం ఉన్న ఈ 108వాహనాన్ని రోగులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాత వాహనాల స్థానంలో కొత్తవి రావడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ఎం సురేష్, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సయ్యద్ సమీర్, మరియు అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పలు ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం

భీమిలి, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ : భీమిలి 33 / 11 కేవీ సబ్ స్టేషన్ మెయింటినెన్స్ పనుల నిమిత్తం సెప్టెంబర్ 6 తేది న పలు ప్రాంతాలకు అనగా భీమిలి, నేరెళ్ల వలస, జ్. వి అగ్రహారం, కొత్తవలస, నిడిగట్టు, కుమ్మరపాలెం, స్మిత్ స్ట్రీట్, అప్పికొండ వీది, బ్యాంకు కాలనీ, మూలకూద్దు, రేఖవాణిపాలెం, రాయపాలెం, మహాలక్ష్మిపురం,పాలిటెక్నిక్ కాలేజీ, జగనన్న కాలనీ తదితర ప్రాంతాలకు విద్యుత్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 15 గంటల వరకు విద్యుత్ నిలుపుదల చెయ్యిడడం జరుగుతుంది అని బి. సింహాచలం నాయుడు ప్రకటన తెలిపారు.

# ఘనంగా అన్న సమారాధన



**విశాఖపట్నం, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 35వ వార్డులో ఉన్న రామకృష్ణ కూరగాయల మార్కెట్ లో శ్రీ లక్ష్మీ గణపతి చిల్లర వర్తక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకచవితి మహెూత్సవంలో భాగం గా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. 5000 మంది కిపైగా భక్తులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజ కవర్గం ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆ యన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా శ్రీ లక్ష్మీ గణపతి చిల్లర వర్తక సం ఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది వినాయకుని ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, టిడిపి వార్డ్ అధ్యక్షుడు బుచ్చా రామిరెడ్డి, ఏఎన్ఆర్ పాండు, కేజీపి ప్రసాద్ బాబు, శ్రీలక్ష్మి గణపతి చిల్లర వర్తక సం ఘం అధ్యక్షుడు నిమ్మ సూర్యనారాయణ, కార్యదర్శి పరపతి కనకరాజు, ఉపాధ్యక్షులు పట్నాల అసిరి నాయుడు, కోశాధికారి జి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం జైలు నుంచి ఖైదీలు పరార్..

**●జైలు వార్డర్ పై సుత్తితో దాడి ●దాడి సంఘటన సిసి కెమెరాల్లో రికార్డ్ ●హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వార్డర్**



**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో**

జైళ్లలో ఉంటున్న ఖైదీలు అతి తెలివి ప్రదర్శిస్తూ, జైలు పోలీస్ అధికారులకు షాక్ ఇస్తున్నారు.ఏపీలో గల పలు జైళ్లల్లో పలువురు ఖైదీలు కూడా అదే రీతిలో ఉంటూ సిబ్బందిని ముప్పు తిప్పలు పెడుతున్నారు.ఇటీవల విశాఖ సెంట్రల్ జైలలో కూడా అనేక ఘటనలు చోటు చేసుకున్నాయి.ఈ జైలు పలు వివాదాలకు నెలవుగా మారింది.ఈ వివాదాల నేపథ్యంలో జైలు సిబ్బంది పై అనేక ఆరోపణలు వచ్చాయి..!!

ఇప్పుడు అనకాపల్లి జిల్లా చోడవరం సబ్ జైలు వంతొచ్చింది. శుక్రవారం ఈ జైల్ నుంచి సినీ పక్కి లో ఇద్దరు ఖైదీల పరారవ్వడం జరిగింది.సాయంత్రం 4 గంటల సమయంలో జైల్‌హెడ్ వార్డర్‌పై సుత్తితో ఖైదీలు దాడి చేసి పరారయ్యారు.ఈ ఏడాది నాలుగో నెల,ఏడో నెలలో ఈ ఇద్దరు ఖైదీలు ఈ జైల్ కి వచ్చారు.ఖైదీల్లో ఒకరు ఇటీవల పంచాయతీ సెక్రటరీ నక్క రవికుమార్ పెన్షన్ డబ్బులు కాజేసిన కేసులో ముద్దాయి.మరో ఖైదీ బెజవాడ రాము మాడుగుల చోరీ కేసులో నిందితుడు.పక్క ప్రణాళికలతో స్కేచ్ వేసి చోడవరం సబ్ జైలు నుంచి ఈ ఇద్దరు రిమాండ్ ఖైదీలు పరారవ్వడం సంచలనంగా మారింది.

**విధులలో జైల్ సిబ్బంది పై దాడి..**

ఆ సమయంలో విధులలో ఉన్న జైల్ హెడ్ వార్డర్‌వాస వీర్రాజు తలపై సుత్తితో కొట్టి అతను దగ్గర ఉన్న తాళం లాక్కొని, సబ్ జైల్లో ఉన్న తాళంను ఓపెన్ ఈ ఖైదీలిద్దరూ దర్జాగా పరారయ్యారు.జైలు హెడ్ వార్డర్ కు తలపై రెండు చోట్ల తీవ్రమైన గాయాలయ్యాయి.తీవ్ర గాయాల పాలైన హాస్పిటల్ వద్ద జైలు హెడ్ వార్డర్ కుచోడవరం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్నారు.

**సినీ తరహాలో జంపింగ్..**

అంత మంది జైలు పోలీసులు ఉన్న ఆ ఇద్దరు ఖైదీలు సినీ తరహాలో జైలు నుంచి జంపింగ్ కావడమే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.పక్కా ప్రణాళికతో ఆ ఖైదీలు జైలు నుంచి తప్పించుకున్నట్లు తెలుస్తోంది.

ఇందుకోసం చాలా రోజుల నుంచి ఆ ఖైదీలు వేచి చూసి సరైన అవకాశం వచ్చిన వెంటనే తమ పథకాన్ని అమలు చేసి తప్పించుకున్నారు.ఈ క్రమంలో జైలు వార్డర్ పై దాడికి కూడా తెగబడ్డారు.అతని తల పై సుత్తితో తీవ్రంగా దాడి చేసి తప్పించుకున్నారు.సినీ తరహాలో అక్కడి నుంచి తప్పించుకున్నారు.

**జైలు సిబ్బంది వైఫల్యం..**

అంతమంది జైలు సిబ్బంది ఉండగా ఈ ఇద్దరు ఖైదీలు అక్కడి నుంచి తప్పించుకోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.అది పగటి వేళా సాయంత్రం 4 గంటల సమయంలో ఆ ఖైదీలు తాము అక్కడి నుంచి తప్పించుకోవడానికి ప్లాన్ చేయడమే ఇప్పుడు అక్కడి సిబ్బంది పై కూడా సందేహాలు వచ్చేలా చేస్తున్నాయి.చాలా కట్టుదిట్టమైన జైలు నుంచి అంతమంది జైలు సిబ్బంది ఉండగా అక్కడి నుంచి ఖైదీలు తప్పించుకోవడం అనేది అసాధ్యం. కానీ ఆ ఇద్దరు ఖైదీలు దానిని సాధ్యం చేశారు.

అక్కడి సిబ్బంది సహకారం లేకుండా ఆ ఖైదీలు తప్పించుకునే అవకాశం లేదని పలువురు అంటున్నారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపితే ఆ ఖైదీలు ఎలా తెప్పించుకున్నారు ఎవరు సహకారంతో తప్పించుకున్నారు అనే విషయం స్పష్టమవుతుందని పలువురు చెబుతున్నారు.

**ఖైదీల కోసం గాలింపు చర్యలు..అల్లూరి ఎస్పీ**

పరారైన ఖైదీల కోసం గాలింపు చర్యలు ప్రారంభించామనిఅల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు.జైలు హెడ్ వార్డర్‌పై సుత్తితో దాడి చేసి ఇద్దరు రిమాండ్ ఖైదీలు పారిపోయిన ఘటన పై విచారణ ప్రారంభించామని చెప్పారు. ఈ సంఘటనను తాము సీరియస్ గా తీసుకున్నట్లు వెల్లడించారు.ఆచూకీ తెలిసిన వారు వెంటనే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కి గాని, అల్లూరి సీతారామ రాజు జిల్లా స్పెషల్ బ్రాంచ్ (9392918199) కి గాని తెలియజేయాలని ఆయన కోరారు.

## మహిళ కదా... అని జాలి పడి ఇల్లు అద్దె కిస్తే....!

# అతడే నాకు రూ. లక్షలు ఇవ్వాలని కేసు

**ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన**



**విశాఖపట్నం, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్:** భర్తకు దూరంగా ఉంటున్న మహిళ కదా అని జాలిగా ఇల్లు అద్దెకు ఇస్తే..అద్దె చెల్లించకుండా తిరిగి తనకే ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ఎదురు తిరుగుతున్న మహిళ వైనంపై బాధితులు పోలీసుల్ని ఆశ్రయించారు. ఇల్లు ఖాళీ చేయాలంటూ ప్రశ్నిస్తే తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారంటూ తిరిగి రివర్స్ కేసు పెట్టేందుకు ప్రయత్నిస్తోందంటూ ఇంటి యజమాని శుక్రవారం శాంతిపురంలోని మీడియా ఎదుట స్పష్టం చేశారు. వివరాలిలా ఉన్నాయి. ముద్దాడ శంకర్ అనే వ్యక్తికి సీత%శీ%పేట లోని స్వాగత్ లాడ్జి సమీపంలో నాలుగు రేకుల షెడ్లు గల ఒక వ్యక్తిగత నివాసం ఉంది. అందులో ఒక పోర్షన్ ను మూడేళ్ల క్రితం రూ.3వేల అద్దె ఒప్పందంపై ఒక మహిళకు ఇచ్చారు. కొన్నాళ్ల పాటు సరిగానే అద్దె చెల్లించిన సదరు మహిళ ఆ తర్వాత మరి చెల్లించడం మానేసింది. భర్త లేని మహిళగా, పిల్లలతో ఒంటరిగా ఉంటున్న స్త్రీమూర్తి కావడంతో ఇంటి యజమాని శంకర్ కొన్నాళ్ళు వేచి చూశారు. ఈ క్రమంలో కొన్నాళ్ల నుంచి ఆమె తీరుపై అనుమానం రావడంతో ఇక అద్దె చెల్లించలేదేమో అని అనుమానం వచ్చి, తక్షణమే ఇంటిని ఖాళీ చేయాలంటూ ఒత్తిడి తెచ్చారు. అయినా సరే తనకు తిరిగి ఐదు లక్షల రూపాయలివ్వాలంటూ ఆ మహిళ డిమాండ్ చేయడంపై బాధితులు ద్వారకా పోలీసుల్ని ఆదేశించారు. పోలీసులు నచ్చజెప్పినా వినకుండా సదరు మహిళ..ఇంటి యజమాని ముద్దాడ శంకర్ కుటుంబ సభ్యులకు తాను రూ.5లక్షలు అప్పుగా ఇచ్చానని, ఆ డబ్బు ఇచ్చేస్తే వెళ్ళిపోతానంటూ చెబుతుండడంపై స్థానికులు కూడా ఆమె తీరును విభేదించారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో బాధితులు నేరుగా నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగే పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ కు హాజరై తమ గోడు వెళ్లబోసుకుని, ఆధారాలు సమర్పించారు. దీంతో సీపీ బగ్చీ కూడా ఈ విషయమై తక్షణమే ఇల్లు ఖాళీ చేయించాలంటూ స్థానిక పోలీసుల్ని ఆదేశించారు.

**ఆధారాలేవీ....?**

పోనీ తను అప్పు ఇచ్చానని మహిళ చెబుతున్నట్టు..అందుకు ఆధారాలు కూడా లేవు. సాక్ష్యం కూడా లేకపోవడంతో పోలీసులు కూడా బాధితులకు అండగా ఉన్నారు. అయితే వీలు దొరికినప్పుడల్లా తన పట్ల ఇంటి యజమాని సహా వారి కుటుంబ సభ్యులు, బంధువులు అంతా కలిపి తన పట్ల అసభ్యంగా ప్రవర్తించారని, దురుసుగా వ్యవహరిస్తున్నారని మొసలి కన్నీరు పెట్టుకోవడం అందర్నీ ఆశ్చర్య పరుస్తోంది. మహిళను ప్రశ్నిస్తున్న శంకర్ బంధువు మహేష్ పైనా రివర్స్ కేసు పెడతానని బెదిరిస్తోందని బాధితులు మీడియాతో చెప్పారు. తాను హృద్రోగంతో బాధ పడుతున్నందు వల్లే ఇంటి వ్యవహారాల్ని మహేష్ కు అప్పగించాల్సి వచ్చిందని శంకర్ స్పష్టం చేశారు. బాధితులు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని స్థానిక నాయకుల వద్ద కూడా పంచాయతీ పెట్టగా వారూ ఏమీ చేయలేకపోయారని, మహిళ అనే ఒక ఒక్క కారణంతో తాము వేచి చూస్తున్నామని బాధితులు తెలిపారు. మరో విషయం ఏంటంటే సదరు మహిళ ఉంటున్న ఒక్క పోర్షన్ ల వైపు ఎవరైనా అద్దెకు వస్తున్నా వారిని రానీయకుండా చేస్తుందని బాధితులు ఆరోపించారు. ఆమెను అద్దె అడిగేందుకు ఎవరైనా వెళ్తుంటే మీ అంతు చూస్తానని, కేసులు బనాయస్తానని, తాను చెప్పినట్టు వినకుంటే కోర్టుకు ఈడుస్తానంటూ బెదిరిస్తోందన్నారు. అసలే శస్త్ర చికిత్స జరిగి తాను బెడ్ రెస్ట్ లో ఉంటే తనింట్లో అద్దెకు దిగిన మహిళే తమను పలు విధాలా ఇబ్బందులకు గురి చేయడాన్ని ఇంటి యజమాని శంకర్ ఓర్చుకోలేకపోతున్నారు. అందుకే తమకు న్యాయం చేయాలంటూ మీడియాను బాధితులు వేడుకుంటున్నారు. కార్యక్రమంలో శంకర్ పాటు ఆయన బంధువు మహేశ్ కూడా పాల్గొన్నారు.

## బసవ వాహనంపై వినాయకుడిని విగ్రహాన్ని ఊరేగింపు



విశాఖపట్నం **సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :**ద్వారకా నగర్ సత్య సూర్య కాంప్లెక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన వినాయక చవితి మహోత్సవాలు ముగిసాయి. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు కోలాటం పులి వేషాలతో అనుపు మహోత్సవం అంగరంగ వైభవంగాజరిగింది. పశ్చిమగోదావరి నుంచి తెప్పించిన బసవ వాహనంపై వినాయకుడిని విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అనుపు మహోత్సవం లో స్వామి వారి కోసం తెప్పించిన వాహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దారి పొడుగునా ప్రజలు భక్తులు ఈ వాహనానికి ఫోటోలు తీసుకున్నారు. మరి కొంతమంది అయితే సెల్ఫీలు తీసుకొని వారి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆనందపురం సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 సింహాచలం నాయుడు ఆదేశాల మేరకు ఆనందపురం మండలంలో బోని 33/11కెవి, సిర్లపాలెం 11 కెవి స్పైడర్ మెయింటినెన్స్ , చెట్లు తొలగింపు కొరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శిర్లపాలెం,బోని ఏజీయల్, బోని హెడ్ క్వార్టర్స్, ముకుందపురం, ఎస్సార్ కాలనీ, పేకేరు ప్రాంతాలకు విద్యుత్ తంత్రం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఏఈ అప్పలనాయుడు తెలిపారు.

## 9వ వార్డులో అన్న సమారాధన

**- హాజరైన బుడుమూరి గోవింద్**



**ఆరిలోవ, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :**జీవీఎంసీ, 9 వ వార్డు క్రాంతి నగర్ లో మహా గొప్ప అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ పాల్గొని వినాయక స్వామి ని దర్శించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అనంతరం భక్తులకు ఆయన చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. వారు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో 9 వ వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, మహిళా ప్రధాన కార్యదర్శి గుడివాడ భారతి, మోహిని, నల్లా ఈశ్వరరావు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## బెహార హాస్పిటల్లో నెల రోజులు ఉచిత సేవలు




**గోపాలపట్నం, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :**సెప్టెంబర్ 5వ తేదీ నుండి వచ్చే 5వ తేదీ వరకు నెల రోజులపాటు సాధారణ ఔట్ పేషెంట్ సేవలు పూర్తిగా ఉచితమని బెహరా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.రవి తేజ తెలిపారు. శనివారం నుండి జనరల్ ఫిజిషియన్,షుగర్,బీపీ,కీళ్ల వాతం,పైల్స్,హెర్నియా,డైటీషియన్ వాటిపై ఉచిత సేవలు ప్రారంభమయ్యాయని అన్నారు.డా.రవితేజాతొ పాటు అనుభవజ్ఞులైన గోల్డ్ మెడల్స్ డాక్టర్లు వై అపర్ణ బాల,సృజని కోడిదాసులు ఉదయం 9 గం నుండి రాత్రి 9 గం వరకు బెహరా హాస్పిటల్ లొ అందుబాటులో ఉంటారాని తెలిపారు.ఆసక్తి కలిగినవారు 70954 29994 నంబరుకు సంప్రదించవచ్చని రవిజేత తెలియజేశారు.




## "ప్రజా దర్బార్" నిర్వహించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్) :** ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయం గుమ్మలక్ష్మీపురంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి తదితర సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందించారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## పార్వతీపురంలో వైద్య కళాశాల

### – ఉపాధ్యాయ దినోత్సవంలో మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి





**పార్వతీపురం, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** పార్వతీపురంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం అంగీకారం తెలియజేసిందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ&గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి తెలిపారు. కురుపాం ఇంజనీరింగ్ కాలేజీని పూర్తి చేయుటకు ముఖ్య మంత్రి చర్యలు చేపట్టారని ఆమె చెప్పారు. ఉపాధ్యాయ దినోత్సవం స్థానిక లయన్స్ క్లబ్ లో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో గొప్ప సంతృప్తి వస్తుందన్నారు. చిన్నారులను బంగారు ముద్దగా తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులే అన్నారు. గురువులు చూపిన మార్గంలో విద్యార్థులు ఉంటారని ఆమె చెప్పారు. పాఠాలతో పాటు విలువలు నేర్పించాలని ఆమె సూచించారు. రక్త సంబంధాలు, అనురాగాలు బోధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉత్తమ ఉపాధ్యాయులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మంచి అలవాట్లు నేర్పించాలని, డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉంచాలని కోరారు. పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పది న్నారు. బ్రతుకు విలువ, మెతుకు విలువ నేర్పినవారు నా గురువులు అన్నారు. "మా జీవిత శిల్పులు మీరు" అన్నారు. విద్యా శాఖ మంత్రి రాష్ట్రంలో విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉంచినందుకు అభినందించారు. జాతీయ స్థాయిలో సర్వేలో కనీస అభ్యసన స్థాయిలో పదవ స్థానంలో ఉన్నామని ఆయన చెప్పారు. ఉపాధ్యాయుడు అదృశ్య శక్తిగా ఉంటారని ఆయన తెలిపారు. జిల్లా విద్యా శాఖ అధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ పేద విద్యార్థులను దత్తత తీసుకోవాలని కోరారు. వివిధ పాఠశాలలు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ ల బోర్డు డైరెక్టర్లు గొట్టాపు వెంకట నాయుడు, రామ కృష్ణ, సర్వ శిక్షా అభియాన్ ఏ.పి.సి టి.తేజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు

### – పలువురు ముస్లిము సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయచంద్ర





**పార్వతీపురం, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ :** ముస్లిము సోదరులకు ఎంతో ప్రధాన్యత గల ఈద్ మీలాదుల్ నబీ (మొహమ్మద్ ప్రవక్త వారి జన్మదిన వేడుక)లో పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. పార్వతీపురం పాలకొండ రోడ్ లో గల జామియా మస్జీద్ వద్ద ముస్లిం సోదరులతో కలిసి పాల్గొని ప్రత్యేక నమాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. మీలాదుల్ నబీ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టర్కీ లాంటి దేశంలో ఈద్ మీలాదుల్ నబీ వేడుకలు ఘనంగా జరుపుకుంటారని, అదే మాదిరి మన దేశంలో అనేక చోట్ల ఈ వేడుకలు జరుగుతాయని, మన పార్వతీపురంలో కూడా ఇంత ఘనంగా జరగటం చాలా సంతోషం కలిగిందని, అందులో నేను పాలు పంచు కోవటం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. అల్లా ఆశీస్సులు మనఅందరి మీద ఉంటాయని అన్నారు. భారతదేశం సెక్యులరిజం కలిగిన దేశం అని, అందరం కలిసికట్టుగా సోదరాభావంతో కలిసి మెలిసి జీవిస్తున్నామనిన్నారు. నేను అనేక దర్గాలు, మస్జీద్లు సందర్శించి నమాజ్ కార్యక్రమాల్లో పాల్గొన్నానని అన్నారు. ప్రవక్త గారు చూపించిన శాంతి, సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే తో పాటు టిడిపి పెద్దలు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేకు, నాయకులకు, కార్యకర్తలకు ముస్లిం కమ్యూనిటీ జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ ఇబ్రహిం, కుల పెద్దలు, కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు ధన్యవాదములు తెలియచేశారు.



## తెరచాటుకు పాలకొండ శ్రీ కోటదుర్గ అమ్మ వారు



**పాలకొండ, సెప్టెంబర్ 5,మేజర్ న్యూస్ :** పాలకొండ ఇలావేల్పు శ్రీ కోట దుర్గ అమ్మవారు ఈ నెల 8వ తేదీ నుండి తెరచాటు చెయ్యబడుతుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.వి.సూర్య నారాయణ, ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ తెలిపారు. శ్రీశ్రీ కోటదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రతి ఏడాది మాదిరిగానే ప్రత్యేక అలంకరణ కార్యక్రమాలు ఈ సంవత్సరం కూడా నిర్వహించబడనున్నాయి. ఈ క్రమంలో సెప్టెంబర్ 8, 2025 సోమవారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి తెర వేయబడుతుంది. అనంతరం సెప్టెంబర్ 22, 2025 సోమవారం ఉదయం 8 గంటలకు నిజ రూప దర్శనంతో అమ్మవారు భక్తులకు మహాదర్శనమిస్తారు. ఆలయ అధికారులు తెలిపిన ప్రకారం, నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశేష పూజలు, అర్చనలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించి అమ్మవారిని అలంకార శోభతో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు.

## ఒకరికి పాముకాటు....

**సీతానగరం సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** మండలంలో పెద భోగిల గ్రామం ఎస్‌సి వీధిలో ఒకరికి పాము కాటుకు గురైన సంఘటన నెలకొన్నది వివరాలకు వెళ్తే ముక్కల నిహారిక తన ఇంటి వద్ద బాత్రూంకి వెళుతుండగా గుర్తుతెలియని పాము కాటు వేయడంతో అది గమనించిన ఆమె కుటుంబీకులు .గ్రామస్తులు చెప్పడంతో వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా పార్వతీపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించడం జరిగింది.

## ఘనంగా ఎస్‌టి కోలనీ సిద్ధివినాయక ఊరేగింపు



**సీతంపేట సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :** సీతంపేట ఎస్ టి కోలనీ లో నవరాత్రులు జరిగిన పిమ్మట శుక్రవారం సాయంకాలం ఎస్టి కోలనీ నుండి ఊరేగింపు బయలు దేరారు. తొలత సాయికృష్ణ శర్మ సాయంకాలం వినాయక విగ్రహం సమకూర్చిన ఐటిడిఏ టీడీపీ కోర్డినేటర్ బి పవన్, డాక్టర్ భాగ్యశ్రీ దంపతులు తోపాటు వీధిలోని మహిళలు తో పూజలు జరిపారు. అనంతరం విగ్రహాన్ని ట్రాక్టర్ పై ఊరేగింపుమెయిన్ రోడ్డు నుండి దోనుబాయ్ జంక్షన్ వరకు కమిటీ సభ్యులు ఊరేగింపు సాగించారు. చిన్న పెద్ద తేడా లేకుండా డాన్స్‌లో ఆదరగొట్టారు. ఎస్ఐ అమ్మన్న రావు ఆధ్వర్యంలో తమ సిబ్బందితో పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేశారు.



## గ్యాస్ వినియోగదారులు విధిగా ఈకెవైసి చేయించుకోవాలి

### – హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ పెంటపాటి సాయికిరణ్ వెల్లడి
### – ఈకెవైసి చేయని యెడల ప్రభుత్వ రాయితీలు వర్తించవు
### – వినియోగదారులు తక్షణమే ఈకెవైసీ చేయించుకోవాలి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** వంటగ్యాస్ వినియోగదారులు విధిగా వంటగ్యాస్ కనెక్షన్ లకు ఆధార్ నెంబర్ అనుసంధానంతో పాటు ఈకెవైసి చేయించుకోవాల్సి ఉందని పార్వతీపురం హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ డీలర్ పెంటపాటి సూర్యా రావు మరియు పెంటపాటి సాయి కిరణ్‌లు వెల్లడించారు. ఈకెవైసి చేయని యెడల ప్రభుత్వ రాయితీలు వినియోగదారులకు అందవని పేర్కొన్నా రు. ఈమేరకు వంట గ్యాస్ విని యోగదారులు విధిగా ఈకేవైసీ చేయించు కోవాలని పేర్కొన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ప్రచారం నిర్వ హించడం జరుగుతుందన్నారు.అదే విధంగా వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీ వద్ద ఈకెవైసీ చేయించు కోవచ్చన్నారు. వంట గ్యాస్ విని యోగదారులు ప్రమాదాలు జరగ కుండా ఉండేలా ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి సురక్ష రబ్బర్ ట్యూబ్ లను విధిగా మార్చు కోవాల్సి ఉందని హెచ్ పి గ్యాస్ ఏజె న్సీ డీలర్ పెంటపాటి సాయికిరణ్ వెల్లడించారు.నగదు రహిత లావా దేవీలు చెల్లింపులపై వినియోగదారు లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.

# గొల్లలపేటలో పలు పత్ర ద్రావణం తయారీ



బాడంగి,సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ : కోడూరు పంచాయతీ పరిధిలోని గొల్లలపేట గ్రామంలో రైతులు సామూహికంగా పలు పత్ర ద్రావణం (200 లీటర్లు) తయారు చేశారు. గ్రామానికి చెందిన పి.లక్ష్మి, శంకరరావు వారి పొలంలో ఈ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.తయారీ విధానంగా ఆరు రకాల ఆకులను రెండు కేజీల చొప్పున సేకరించి 200 లీటర్ల నీటిలో వేసి మూడు రోజులు మురగపెట్టడం జరుగుతుంది.

అనంతరం ఈ ద్రావణాన్ని పిచికారీ చేయడం ద్వారా పంటకు పలు ప్రయోజనాలు కలుగుతాయని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై.సత్యనారాయణ వివరించారు.ఈ కషాయాన్ని వాడటం వలన రసం పీల్చే పురుగులు నివారమవుతాయి. వరి పంట ఏపుగా పెరుగుతుంది. ముఖ్యంగా రైతులకు అదనపు ఖర్చులు లేకుండా, రసాయన మందులు వాడకుండానే పంటకు లాభం చేకూరుతుంది. పెట్టుబడి తగ్గి, మంచి దిగుబడి సాధించవచ్చని యూనిట్ ఇంచార్జ్ వై. సత్యనారాయణ రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐసీఆర్పీ ఎం.సుభద్ర, ట్రైనింగ్ ఐసీఆర్పీ పి.లక్ష్మి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# నారాయణరావు దాతృత్వం

## – అన్నదాన ప్రసాదానికి రూ.లక్ష వితరణ



పూసపాటిరేగ, సెప్టెంబరు 5, మేజర్ న్యూస్ : మండలంలోని కొప్పెర్ల పంచాయితీ మత్సవాని పాలెం గణేష్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మహా అన్నదాన ప్రసాదాన్ని వితరణగా అందించేందుకు పంచాయతీకి చెందిన వైసిపి నాయకుడు బావిశెట్టి నారాయణరావు ముందుకు వచ్చారు. అందులో భాగంగా గణపతి అనువవోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహా అన్నదాన ప్రసాదానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానంటూ నారాయణరావు ముందుకు రావడంతో రూ.లక్ష రూపాయలు విలువచేసే వంట సామాగ్రి తో పాటు ప్రత్యేక వంటకాల తయారు చేసే వారిని ఏర్పాటు చేసి వివిధ రకాల ఆహార వంటకాలను ఏర్పాటు చేయడమే కాకుండా పంచాయతీలో ఉన్న వారందరికీ అన్నదాన ప్రసాదాన్ని అందించే విధంగా నారాయణ రావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మహా అన్న ప్రసాదాన్ని నారాయణరావు స్థానిక నాయకులు లంకలపల్లి రాజారావు, బొల్లు రమేష్, నాగబాబు, పైడి రవికుమార్‌లతో కలిసి భక్తులకు దగ్గరుండి అన్నదాన ప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ నారాయణరావు అన్నదాత ప్రసాద వితరణకు అందించిన దాతృత్వాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. గణపతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా కోలాటాల మధ్య గణపతిని ఊరేగింపుతో చంపావతి నదిలో నిమజ్జనం చేయనున్నట్లు ఈ సందర్భంగా నిర్వాహకులు స్పష్టం చేశారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్యం... బాధ్యతారాహిత్యం

## – ఇద్దరు ప్లానింగ్ సెక్రటరీలు, ఒక అడ్మిన్ సస్పెన్షన్ – మరో నలుగురు కార్యదర్శులకు మెమోలు

విజయనగరం కార్పొరేషన్, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ : విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు వార్డు సచివాలయాల కార్యదర్శులను సస్పెండ్ చేయగా, మరో నలుగురు కార్యదర్శులకు కమిషనర్ పల్లి నల్లనయ్య మెమోలు జారీ చేశారు. బాధ్యతల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అలసత్వం వహించవద్దని కమిషనర్ నల్లనయ్య ఎప్పటికప్పుడు హెచ్చరిస్తున్నా, కొంతమంది సచివాలయాల కార్యదర్శులు పెడచెవిన పెడుతున్నారు. అంతేకాకుండా కొంతమంది కార్యదర్శులు అధికారులనే బురిడీ కొడుతున్నారు. గత 29వ తేదీన జరిగిన ఒక సంఘటనను ఉదాహరణగా పేర్కొనవచ్చు.

గత 29వ తేదీన నగర పాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి 61వ వార్డు సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ జె. విజయకుమార్ హాజరుకాలేదు. ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైన విజయకుమార్ సమావేశానికి హాజరైనట్లుగా 38వ సచివాలయం ప్లానింగ్ సెక్రటరీ కొండంగి శ్రీనాథ్ తో సంతకం చేయించి అధికారులను నమ్మించే ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన టౌన్ ప్లానింగ్ అధికారులు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ప్లానింగ్ సెక్రటరీల నిర్వాకంపై కమిషనర్ కు ఒక నివేదిక సమర్పించారు.

దీన్ని తీవ్రంగా పరిగణించిన కమిషనర్ ఇద్దరు ప్లానింగ్ సెక్రటరీలను విధుల నుంచి తాత్కాలికంగా నిలుపుదల చేశారు. విధి నిర్వహణలో నిర్వహించాల్సిన నియమాలను పాటించక పోవడం, విధుల పట్ల బాధ్యతారాహిత్యం, అలసత్వం వహించడం, అధికారుల ఆదేశాలను ఖాతరు చేయకపోవడం, పైఅధికారులను తప్పుదారి పట్టించడం తదితర కారణాలను చూపిస్తూ సస్పెండ్ చేశారు.

అలాగే ఆస్తిపన్ను వసూలుకు సంబంధించి డిమాండ్ నోటీసులను అసెస్మెంట్ దారులకు అందజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన 11వ వార్డు అడ్మిన్ కార్యదర్శి పతివాడ సత్యనారాయణను కూడా సస్పెండ్ చేశారు. 2025–2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నెలలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి 857 డిమాండ్ నోటీసులను సత్యనారాయణకు అందజేశారు. ఇందులో 50 శాతం డిమాండ్ నోటీసులు మాత్రమే తమ సచివాలయం పరిధిలో ప్రజలకు అందించినట్లు అధికారులు గుర్తించారు. అంతేకాకుండా గత రెండు నెలల్లో ఒక్క అన్ అసెసెడ్, అండర్ అసెసెడ్ ఆస్తిపన్ను విధించలేదు. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన కమిషనర్ నల్లనయ్య గతంలో 28వ సచివాలయం అడ్మిన్ కార్యదర్శిగా పనిచేసి, ప్రస్తుతం 11వ సచివాలయం అడ్మిన్ కార్యదర్శిగా కొనసాగుతున్న సత్యనారాయణను సస్పెండ్ చేశారు. అదేవిధంగా విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరిస్తున్న మరో నలుగురు కార్యదర్శులకు మెమోలు జారీ చేసినట్లు తెలిసింది.

# సమరసిత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమిటీ సమావేశం




బాడంగి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ : సమరసిత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొబ్బిలిలో మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించినట్లు ఓ సందర్భంలో విలేకరులకు టిడిపి పార్టీ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయుని వలన ఎంపిటిసి పాలవలస గౌరు తెలిపారు ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆర్థిక సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ మత కార్యక్రమాల్లో భాగంగా 822 దేవాలయాలు నిర్మించబడినట్లు తెలిపారు.అదే కులానికి చెందిన వారిని అర్చకులుగా నియమించిన ఈ దేవాలయాల అర్చకులు అందరూ ఈ నెల 20న విజయవాడలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరగబోయే సమ్మేళనానికి హాజరుకావాల్సిందిగా సూచించారు. గతంలో 2015లో టిడిపి ప్రభుత్వం హయాంలో దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించిన అర్చకులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున అందించేదని, అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాన్ని రద్దు చేసిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఈ పథకాన్ని మళ్లీ పునరుద్ధరించాలని అర్చకులంతా ప్రభుత్వాన్ని కోరనున్నట్లు సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మప్రచారక్ ధూపం వాసు, టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ పాలవలస గౌరు, బొబ్బిలి మండల కన్వీనర్ గేదుల జనార్దన్ రావు, వాసిరెడ్డి సత్యనారాయణ, యెన్న బాబు తదితరులు పాల్గొని నిర్ణయించారు మండలంలో గల దేవాలయాల నుండి మండలానికి ఒకరు లేదా ఇద్దరు ప్రతినిధులు తప్పనిసరిగా సమ్మేళనానికి హాజరుకావాలని సూచించారు.

# ఘనంగా జెడ్పి చైర్మన్ జన్మదిన వేడుకలు



చీపురుపల్లి సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ : పట్టణంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను శుక్రవారం వైసీపీ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రీనివాసరావు పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపూజీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధులకు, రోగులకు పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో భారీ కేక్ ను కట్ చేసి పార్టీ శ్రేణులు వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల వరహాల నాయుడు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు బెల్లాన వంశీ కృష్ణ, యస్ వి రమణరాజు, ధన్నాన జనార్ధన, పతివాడ రాజారావు, త్రినాథరావు, మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, చందక గురునాయుడు, బాణాన శ్రీను, బాణాన రమణ, ఇప్పిలి గోవింద, రేవల్ల సత్తిబాబు, గెరిడి రామదాసు, యస్.వి.జి. శ్రీను, కోరుకొండ దాలయ్య, ముళ్ళు పైడిరాజు, ప్రభాత్ కుమార్, మండలాల సర్పంచ్.లు, ఎంపీటీసీ లు, వార్డు మెంబెర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సభలో

# గౌరీ నాయుడుకి గురుపూజోత్సవ సత్కారం

## – సన్మానించిన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్




లక్కవరపు కోట సెప్టెంబర్ : యువ సాహితీవేత్త, రచయిత, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కోఆర్డినేటర్, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ ఉపాధ్యక్షుడు, ఏపీ స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్ కిత్తన్నపేట గ్రామానికి చెందిన డాక్టర్ కిలారి గౌరీ నాయుడు విజయవాడ అటల్ బీహారీ వాజపేయి విజ్ఞాన కేంద్రంలో ఘన సత్కారం జరిగింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మరియు గాంధీయవాది, స్వాతంత్ర్య సమరయోధుడు, పూర్వ విద్యాశాఖ మాత్యులు, సమాజ సేవా పరాయణులు, మచిలీపట్నం మాజీ ఎంపీ, దివంగత మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సందర్భాన్ని పురస్కరించుకొని రామమోహన్ గ్రంథాలయ సంస్థ అలాగే కృష్ణాజిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజా మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్, అవనిగడ్డ జనసేన ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్స్ లర్ వియన్నారావు, డాక్టర్ జి. వి. పూర్ణచంద్, రామమోహన్ గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు, స్త్రీవాద రచయిత్రి, విశ్రాంత అధ్యాపకురాలు సుశీలమ్మ చింతలపూడి కోటేశ్వరరావు, న్యాయవాది ఎంపీ.దాస్ తదితరులు గౌరీ నాయుడుని ఘనంగా సన్మానించారు. విద్య, సాహిత్య, సంగీత, సాంస్కృతిక, కళా, పరిశోధన రంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని, అలాగే పదిహేను ఏళ్లుగా విద్యారంగానికి అందిస్తున్న సేవలను గుర్తించి గురుపూజోత్సవం సత్కారం చేసినట్లు గౌరీ నాయుడు తెలిపారు. దివిసీమ గాంధీ, తెలుగు భాషా సంస్కృతుల వ్యాప్తికి విశేషమైన సేవలను అందించిన మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సభలో సత్కారం జరగడం జీవితంలో మరుపు రాని సన్నివేశంగా మిగిలిపోతుందని గౌరీ నాయుడు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మండలి వెంకటకృష్ణారావు పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను ప్రభుత్వం గుర్తించిందని గౌరీ నాయుడు స్పష్టం చేశారు. గౌరీ నాయుడికి జరిగిన సత్కారం పట్ల కవులు, కళాకారులు, సాహితీ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# "కొత్తింటి" కల ఎప్పటికైనా నెరవేరేనా..!

## – 2006 సీన్ రిపీట్ అయ్యే అవకాశం.!



**మెరకముడిదాం సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండల టిడిపిలో అసమ్మతుల బెడద ఇప్పట్లో చల్లారేటట్లు కనబడలేదని గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ అధిష్టానం స్వయం కృపరాదంతో పాటు మండల టిడిపి నాయకులు ఏక పక్ష నిర్ణయాలే నన్న భావం పార్టీ కేడర్‌లో ఉంది. ఇప్పటికే చెల్లాపురం, చినబంటుపల్లి, ఇప్పలవలస పంచాయితీల లో ఉన్న టీడీపీ నాయకులను పార్టీ దూరం చేసుకుంది. ఆ జాబితాలోకి ఇప్పుడు బిల్లలవలస కొత్తగా చేరింది. ఇంత వరకూ,వ్యాపార రంగంలో ఉన్న కొత్తింటి. సత్య నారాయణ బిల్లలవలస రాజకీయాల్లో అడుగుపెట్టడం ఇందుకు కారణంగా కనిపిస్తోంది. దీంతో స్థానిక సంస్థలు ఎన్నికలలో కొత్తింటి కల నెరవేరేనా అన్నది చర్చనీయాంశంగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని కొత్తింటి పంచాయితీ ఓటర్లకు దగ్గరయ్యేందుకు బిల్లలవలస లో గత కొన్నేళ్లుగా తన దైన శైలిలో ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేస్తున్నారన్నది పబ్లిక్ టాక్. ఇదిలా ఉండగా ఇక్కడ 40 ఏళ్ళుగా రాజకీయంలో చెరగని ముద్ర వేసుకున్న తిరుమలరాజు. నారాయణ మూర్తి రాజు ఉరఫ్ సుబ్బరాజు కు ఈ పరిణామాలు మింగుడు పడడం లేదు. బిల్లలవలస టిడిపి బరువు, భాద్యతలను మోస్తున్న సుబ్బరాజు తనకు రాజకీయ ప్రత్యర్థిని తయారు చేశారని ఆక్రోశంతో ఊగిపోతున్నాడు. ఈయన మాజీ మండల ఉపాధ్యక్షులుగా, గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కూడా పని చేశారు. అయితే టీడీపీ లోకి కొత్తింటి రాకతో సుబ్బరాజు కు కొంత ఎదురు దెబ్బ తగిలే అవకాశాలు ఉన్నాయని పరిశీలకుల అంచనా వేస్తున్నారు. అయితే అప్పుడూ, ఇప్పుడూ టిడిపి అధిష్టానం నకు ఒక వింత పోబియో ఉంది. కొత్తవారు వస్తే పాత వారి అవసరం లేదన్నట్లుగా వదిలేస్తారు. పాత వారి దగ్గర వందల ఓట్లు ఉన్నా , వారిని వదిలేసే అలవాటు ఉంది. ఆ అలవాటు లో పొర పాటు తోనే కొన్నేళ్ల కిందట జరిగిన స్థానిక ఎన్నికలో ఇదే స్టాటజీ తో స్థానిక సంస్థల ఎన్నికల కు వెళ్ళి 4 ఎంపీటీసీ స్థానాలు ను కేవలం 50 ఓట్లు తేడాతో టిడిపి పోగొట్టు కుంది. ఇప్పుడు కూడా చినబంటుపల్లి, ఇప్పలవలస, కొర్లాం ఎంపీటీసీ స్థానాలు దాదాపు అదే కోవలోకి వెళ్లి పోయానని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దీనికి కారణాలు సజీవంగానే కనబడుతున్నాయి. ఇప్పుడు చెల్లాపురం, చినబంటుపల్లి, ఇప్పలవలస, బిళ్ళలవలస గ్రామాల్లో టీడీపీ నాయకులు దాదాపు పార్టీకి ఎడం గా ఉండడం ఉదాహరణ గా చెప్పవచ్చు. వీటి పరిధిలో మూడు ఎంపీటీసీలు ఉన్నాయి. విచిత్రం ఏమిటంటే ఈ నాలుగు పంచాయితీల టీడీపీ నాయకులు అసమ్మతి రాగం ఎత్తుకునేందుకు ఒకే ఒక్క మండల నాయకుడు కారణం అని ఆరోపణలు వస్తున్నాయి. ఒక్క బిల్లలవలస ఓల్డ్ టీడీపీ నాయకుడు కొంచం అటూ, ఇటూగా ఉన్నా, చెల్లాపురం, చినబంటుపల్లి, ఇప్పలవలస అసమ్మతి తిరిగి సెట్ అవుతారని అనుకోవడం అసంభవం గానే కనిపిస్తుంది. కాగా బిల్లలవలస పంచాయతీలో వైయస్సార్ ఇప్పటికే బలంగా ఉంది. ఇద్దరూ కలిసినా టిడిపి గెలుపు అంత ఈజీ కాదు. ఇందులో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఒక్కరికి అపకారం జరిగిన పార్టీకి వ్యతిరేకంగా పనిచేయుటకు వారు ఏమాత్రం సంకోచించరని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు గతంలో కూడా టిడిపి లో ఇదే సీన్ జరిగింది. కేవలం ఈ గ్రూపు రాజకీయాలు వలనే ఒకరికి ఒకరు వెన్నుపోట్లు పొడుచుకొని 50 ఓట్ల కంటే తక్కువ తేడాతో నాలుగు ఎంపిటిసి లు పోగొట్టుకుంది. ఇప్పుడు కూడా అదే మండల టీమ్ తో టిడిపి ఎన్నికలకు వెళ్ళే అవకాశం ఉన్నందున, అదే సీన్ రిపీట్ అయ్యి టిడిపికి గట్టి ఎదురు దెబ్బ తగిలే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం చినబంటుపల్లి ఎంపిటిసి పరిధిలో ఉన్న ఒక పంచాయితీ అయిన చెల్లాపురం పంచాయితీ టిడిపి పార్టీకి దూరంగా ఉండగా, చినబంటుపల్లి లో ఇద్దరు సీనియర్ టిడిపి నాయకులు పతివాడ. పరశరాం, కోట్ల.కృష్ణ మూర్తి నాయుడు కూడా పార్టీకి దూరంగానే ఉన్నారు. ఇక ఇప్పలవలస లో కొన ఊపిరితో ఉన్న టీడీపీకి అక్కడ సీనియర్ నాయకుడు అసమ్మతి రాగం ఎత్తుకొన్నారు. ఇప్పలవలసలో ఎన్నో ఒడిదుడుకులుకు ఓర్చి రాజకీయం చేస్తున్న ఆ సీనియర్ టీడీపీ నాయకుడు రౌతు . ఆనంద్ కుమార్ కు ఒక ఉద్యోగి బదిలీ విషయంలో ఒక మండల నాయకుని తో మనస్పర్థలు వచ్చిన కారణంగా ఆ సీనియర్ నేత, పార్టీ పైనా, ఆ మండల నాయకుని పైనా బహిరంగంగానే విమర్శలు చేయడం జరిగింది. టిడిపి అధిష్టానం ట్రెండ్ సెట్ చేద్దామని ప్రయత్నం చేసినా, నా పంచాయితీ లో ఇతరులు వేలి పెడితే ఊరుకుంటానా అంటూ,ఆ సీనియర్ నేత ససేమిరా అన్నట్లు బోగట్టా? ఇలా ఉండగా కొర్లాం ఎంపీటీసీ వైఎస్ఆర్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని టీడీపీ కేడర్ నే చెప్పుకుంటుంది. ఈ మూడు ఎంపీటీసీ పరిధిలో అసమ్మతులు అతికే పరిస్థితి దాదాపు లేనట్లే. ఎందుకంటే మండల నాయకత్వం విభజించి, పాలించాలని స్టేటజి ఉపయోగించి తనకు, నచ్చని, గిట్టని వారిని పొమ్మన లేక పొగపెట్టి తోలేయడమే ఇందుకు కారణంగా కనిపిస్తోంది..ఇలా మండలంలో చూసుకుంటే ప్రతీ ఎంపీటీసీ పరిధిలో ఇదే డిస్టబెన్స్ ఉందని చెప్పడం లో అతిశయోక్తి లేనే లేదు. ఈ వార్తలోని అంశాలు వాస్తవాలకు దగ్గరగా, పూర్తి ఆధారాలతో పాఠకులకు అందించడం జరిగినది.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



**చీపురుపల్లి సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** ఆంజనేయపురం ప్రధాన రహదారిపై ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి విశాఖపట్నం కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పట్టణానికి చెందిన 10టీవీ మాజీ విలేకరి నాదెళ్ల శ్రీనివాసరావు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. తీవ్ర గాయాలవ్వడంతో విజయనగరం తరలించగా మెరుగైన చికిత్స కోసం విశాఖపట్నం తరలించారు. చికిత్స పొందుతూ కేజీహెచ్ లో శుక్రవారం ఆయన మృతి చెందారు. చీపురుపల్లి పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులంతా ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

## ఘనంగా మజ్జి శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు



**విజయనగరం టౌన్, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త అయిన మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మ దిన సందర్భంగా ఉదయం తన అల్లుడు ప్రదీప్ నాయుడు, తన కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ భీమిలి, ఆనందపురం, పద్మనాభం నియోజకవర్గం నాయకులతో కొన్ని వందల కార్లు, బైక్ లతో కలిసి ఆనందపురం నుండి బయలు దేరి సింహాచలం సింహాద్రి అప్పన్న స్వామి వారిని దర్శించి అనంతరం ఎండాడ లో గల పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన పుట్టిన రోజు వేడుకలకు హాజరై అక్కడ కేకు కటింగ్ చేసి వేలాది అభి మానులకు ఆయన విషెస్ చెప్పారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు, రాష్ట్ర వాలంటరీ విభాగం అధ్యక్షులు నాగార్జున, భీమిలి నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని చిన్న శ్రీనుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సర్వేపల్లి జయంతి



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** జనసేన నేత గురాన అయ్యలు కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి క్రమశిక్షణ అలవర్చి జీవితాన్ని నడిపించే గురువులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని కీర్తిని తీసుకువచ్చారని కొనియాడారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ రాష్ట్రపతిగా ఎదిగి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. అటువంటి మహనీయుని జయంతిని పురస్కరించుకుని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఉపాధ్యాయులకు గర్వకారణమన్నారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యారంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్యాడ రామకృష్ణ, కొర్నాన రామకృష్ణ, పిడుగు సతీష్, ఎంటి రాజేష్, మేడేపల్లి పవన్, సోమదుల సాయి, రౌతు కుమార్, సుంకరి వంశీ, జగదీశ్, వెంకటేష్, సురేష్, ఆనంద్,హిమంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డు అందుకున్న జి.భూషణరావు



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** దేశ భవిష్యత్తును మార్చే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని మాజీమంత్రి చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా విజయనగరం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో గురుపూజోత్సవ వేడుకలు శుక్రవారం ఘనం జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీమంత్రి, ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు సమాజ నిర్మాణంలో గురువులది అత్యంత కీలకమైన బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ నేపథ్యంలో పాలకొండ ఉంగరాలమెట్టలోని ఏపీ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జీ భూషణరావును ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డుతో సత్కరించారు. విజయనగరం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్, మాజీమంత్రి కిమిడి కళా వెంకట్రావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి మెమెంటో, సర్టిఫికెట్ ప్రధానం చేశారు. కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయుల సమక్షంలో క్రాఫ్ట్ టీచర్ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం సంతోషం : భూషణ రావు**

ఉత్తమ ఉపాధ్యాయుడి అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అవార్డు గ్రహీత, టీచర్ జి.భూషణరావు అన్నారు. మాజీమంత్రి కిమిడి కళా వెంక ట్రావు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు, కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తన కుటుంబ సభ్యులతోపాటు టీచర్లు సైతం పాల్గొన్నారని వారందరి సమక్షంలో ఈ అవార్డు అందుకోవడం ఒక మరిచిపోలేని అనుభూతి అని అన్నారు. ఒక క్రాఫ్ట్ టీచర్‌గా విద్యార్థులకు ఎన్నో బోధించానని... విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసేందుకు ప్రయత్నం చేశానని చెప్పుకొచ్చారు. ఒక విద్యార్థి కుటుంబం తర్వాత అత్యధిక సమయము గడిపేది ఉపాధ్యాయులు అయిన తమ వద్దే కాబట్టి తాను ఉపాధ్యాయుడిగా విద్యార్థులకు క్రాఫ్ట్ సబ్జెక్టుపైనే కాకుండా సామాజిక అంశాలు, వ్యక్తిత్వ వికాసం, పర్యావరణం వంటి అంశాలపై కూడా తెలియజేసేవాడినని అవార్డు గ్రహీత, టీచర్ జి.భూషణరావు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎన్నికైన సందర్భంగా జి.భూషణరావును తోటి ఉపాధ్యాయులతోపాటు కుటుంబ సభ్యులు, అధికారులు, బంధుమిత్రులు అభినందనలు తెలియజేశారు.

# సమాజ రూప రేఖల్ని మార్చే శక్తి ఉపాధ్యాయునిదే

## దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుంది : జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్





**విజయనగరం, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకమని, ఉపాధ్యాయ పని వృత్తి కాదని, సమాజం రూపు రేఖలు మార్చే శక్తి యని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్ తెలిపారు. అటువంటి ఉపాధ్యాయుల్నిసత్కరించుకోవడం మా బాధ్యత యని కలెక్టర్ తెలిపారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియం లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తరగతి గదిలో పిల్లల భవిష్యత్తును తీర్చి దిద్దే ఉపాధ్యాయులు సమాజం లో గౌరవ ప్రదమైన వారని, వారిని సన్మానించు కోవడం మనందరి బాధ్యతయని పేర్కొన్నారు. చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు మాట్లాడుతూ ప్రపంచం లో గోప్పవారినందరిని తీర్చి దిద్దింది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ తో రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని తెలిపారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విద్యా శాఖామంత్రి గా అనేక సంస్కరణలను తీసుకు వచ్చారని, గతం లో లేని విధంగా విద్యా రంగం లో మార్పులు వచ్చాయని, పేదలు కూడా గొప్పగా చదువుకునే రోజులు వచ్చాయని తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎం.ఎల్.సి గాదె శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయుల కోసం ఒక దినోత్సవాన్ని జరుపుకోవడం ఉపాధ్యాయులు గర్వ పడవలసిన విషయమన్నారు. ఉపాధ్యాయులు బోధనాంశాలతో పాటు నైతిక విలువలు, మన సంస్కృతీ, సంప్రదాయాల గురించి కూడా బోధించాలని తెలిపారు. ఎం.ఎల్.సి డా. సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితం లో తల్లి దండ్రులతో పాటు ఉపాధ్యాయుని కూడా గుర్తు పెట్టుకుంటారని , అంతటి గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తియని అన్నారు. డి.సి.ఎం.ఎస్. చైర్మన్ గొంప కృష్ణ మాట్లాడుతూ నవ సమాజ నిర్మాణం లో ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర వహిస్తున్నారని అన్నారు. డి.ఈ.ఓ మాణిక్యం నాయుడు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ తల్లి దండ్రుల తర్వాత దైవంగా కొలిచే ఉపాధ్యాయుడు తరగతి గది లో పిల్లల భవిష్యత్తు ను తీర్చే బాధ్యత ను తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులైన 76 మందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సమగ్ర శిక్ష పి.ఓ డా. రామా రావు, డిప్యూటీ డి.ఈ.ఓ లు, ఎం.ఈ.ఓ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**నెల్లిమర్ల,సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (1938) ఆధ్వర్యంలో నెల్లిమర్లలో బైరెడ్డి సూర్యనారాయణ కళ్యాణ మండపం ఆవరణలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుతగా ఏపీటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఎ.సదాశివ రావు, జిల్లా అధ్యక్షుడు డి.ఈశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఎన్. వి. పైడిరాజు తదితరులు కళ్యాణ మండపం ఆవరణలోని ఏపీటీఎఫ్ మాజీ నాయకులు, ఉపాధ్యాయ ఉద్యమ నేత స్వర్గీయ అల్లూరి సీతారామరాజు విగ్రహానికి, మరో నేత స్వర్గీయ ఆరిపాక బ్రహ్మానందం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎన్. వి. పైడిరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక అయిన ఉపాధ్యాయులు మాతా రామకృష్ణ, కడలి రమేష్ కుమార్ లను, అలాగే ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ సేవలు అందిస్తున్న సతీస్వరరావు, పద్మలత లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సదాశివరావు, ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులు దిక్సూచి లాంటి వారిని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఉత్కృష్టమైనదని అన్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో సేవలందించి ప్రజలలో ఆదరణ పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకుడు రాచర్ల చిన్నికృష్ణ,ఉపాధ్యాయ శ్రేయోభిలాషి, నాటక రంగ విశ్లేషకుడు భాషా తోపాటు పైడి రాజు, ఏపిటిఎఫ్ మండల నాయకులు ఉండు శ్రీనివాసరావు, కే బాలకృష్ణ,బొమ్మన ఈశ్వరరావు,పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత అభూత కల్పన మాత్రమే

**– కూటమి ప్రభుత్వంలో రైతాంగానికి లాభదాయకమే**

**– ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన కర్రోతు**



**భోగాపురం, సెప్టెంబర్ 5: మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ సాగుకు అనుకూలంగా రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటు ఎంతో గొప్పదని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును నేరుగా కలిసిన బంగార్రాజు పలు అంశాలపై సమీక్షించారు. ప్రస్తుతం ఎరువుల కొరత ఎక్కడా లేదని అన్ని ప్రాంతాల్లో సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సీజన్ రాకముందే ముందస్తు ప్రణాళిక ద్వారా ఎరువుల పంపిణీకి ఏర్పాట్లు చేయడంతో పాటు, ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ఎరువుల సరఫరాపై రైతుల్లో అపోహ తీసుకొచ్చి, కొన్ని మూకలు చేస్తున్న దుష్ప్రచారం కారణంగానే రైతులను భయాందోళనకు గురి చేస్తున్నారని చెప్పారు. రైతులకు అవసరమైన యూరియా సరఫరా అయ్యేలా మరింత ప్రణాళికలతో సిద్ధంగా ఉన్నామని అధినేతకు బంగార్రాజు వివరించారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం





**లక్క వరపు కోట సెప్టెంబర్5 (మేజర్ న్యూస్) :** మండలంలో వినాయక నిమజ్జన ఊరేగింపలు వివిధ గ్రామాలలో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుంది శనివారం వరకే వినాయక ఉత్స వాలు నిర్వహించాలి అని పండితులు చెప్పడం కారనంగా ప్రతి రోజు ప్రతి చోట ఈ ఉత్సవ వూరేగింపులు జరుగుతూనే వున్నాయి ఎల్ కోట బి సి కాలనీ లో గురువారం రాత్రి రంగా రాయ పురం లో శుక్రవారం రాత్రి మేల తాళాలు కోలాట నృత్యాలతో ఊరేగింపు నిర్వహించి వినాయక నిమజ్జనం చేశారు నవ రాత్రులు వివిధ రూపాలలో పూజలు అందుకుని భక్తుల మొరలు ఆలకించిన గణపయ్య ఉత్సవాలలో పిల్లలు పెద్దలు మహిళలు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారో నిమజ్జన ఊరేగింపు లో కూడా అందరూ అంతే ఉత్సాహంగా పాల్గొని గణపయ్య ను భక్తి శ్రద్దలతో సాగనంపారు.

## భోగాపురం కేకు చాలా హాట్ గురు..

**ఉప్పాడ ఆధ్వర్యంలో 55 కేజీల కేకుతో చిన్న శ్రీనుకి సర్ప్రైజ్**



**భోగాపురం, సెప్టెంబర్ 5: మేజర్ న్యూస్ :** జిల్లా విజయాల పరంపర కొనసాగాలంటే సమర్ధవంతమైన నాయకత్వం అవసరం. అలాంటి నాయకులకు అభిమానులు బ్రహ్మరథం పడతారంటే అతిశయోక్తి లేదు. విజయనగరం జిల్లా పరిషత్ అధ్యక్షులు, జిల్లా వైకాపా కీలక నేత, భీమిలి నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు భోగాపురం మండల వైకాపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ. సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 55 కేజీల భారీ కేక్ ను నాయకులు కార్యకర్తలు, మరియు అభిమానుల సమక్షంలో కట్ చేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఘనంగా గురుపూజోత్సవం

**సాయినికేతన్ హైస్కూల్ లో పలు కార్యక్రమాలు నిర్వహణ**

**ఉపాధ్యాయులకు బహు మతులు అందజేసిన విద్యార్థులు**

**ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠాలు బోధించిన విద్యార్థులు**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీసాయినికేతన్ హైస్కూల్లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటంకు పాఠశాల ప్రధానో పాధ్యాయులు రొంపిల్లి ఉదయ్ కిరణ్, కరస్పాం డెంట్ పక్కి సదాశివరావు, పెద్దింటి శ్రీధర్, చిగురువలస లీలాప్రసాద్, పెదిరెడ్డి శ్రీనివాసరావునాయుడు, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులై పాఠాలను బోధించారు. ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ కిరణ్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత రాష్ట్రపతి అయిన తరువాత కొందరు శిష్యులు మరియు మిత్రులు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించేందుకు వెళ్ళి నప్పుడు నాపుట్టిన రోజును వేరుగా జరిపే బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తే నేను ఎంతో గర్విస్తానని చెప్పి ఉపాధ్యాయ వృత్తి పట్ల తనకు ఉన్న ప్రేమను చాటుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు బొంతాడ సత్య నారాయణ, ఇజ్జురోతు తాతినాయుడు, పక్కి తిరుపతి రావు, పత్తిగూల నారాయణదాసు, పత్తిగూల ఆదినారాయణ, గొట్టాపు రామారావు, సంతోష్ కుమార్, ద్వారపురెడ్డి ప్రసన్నకుమారి, ద్వారపురెడ్డి రమణమ్మ, బోను ఈశ్వరి, రొంపిల్లి స్వాతి, అజ్జరాపు శాంతి, తూముల ధరణి, జాగాన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**కొండవీధి యూత్ ఆధ్వర్యంలో**

## ఘనంగా వినాయక నిమజ్జనం కార్యక్రమం





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో కొండవీధి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగముగా గణనాధుని నిమజ్జనం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వినాయకచవితి మహోత్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆయా వీధులలో మేళ తాళాలతో తిరువీధి మహోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు సందర్భంగా ఘణనాథునికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. తిరువీధి మహోత్సవ కార్యక్రమం అనంతరం గ్రామం సమీపంలోని చెరువులో ఘనంగా నిమజ్జనం కార్యక్రమంను నిర్వహించారు.

# బాలుర జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వేమూరి హరగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, విజయనగరం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శివ్వాల తవిటి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ముందుగా భారత దేశ రెండవ రాష్ట్రపతి, మహా తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి తవిటి నాయుడు మాట్లాడుతూ, రాధాకృష్ణన్ గారి విశిష్టమైన సేవలతో ఉపాధ్యాయ స్థానానికి గౌరవభావాన్ని తీసుకువచ్చారని,ఆయన ఒక తత్వవేత్తగా భారతీయ సంస్కృతిని, జ్ఞాన సంపదను ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. భారత ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా, విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించినప్పటికీ, ఆయన చేసిన విద్యా సేవలు చిరస్మరణీయమని గుర్తుచేశారు. విద్యార్థులు రాధాకృష్ణన్ ఆశయాలను అనుసరించి శాస్త్రీయబద్ధమైన విద్యను అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆయన సూచించారు. అలాగే ఈ కళాశాలతో తనకు ఉన్న 28 సంవత్సరాల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

ఈ కళాశాల తన సొంత ఇల్లు లాంటిదని ఈ కళాశాలకు రావడం ఆనందంగా ఉందని తన ఆనందాన్ని వ్యక్తం చేశారు.. ప్రిన్సిపాల్ హరగోపాల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మెరుగైన విద్యార్థులు కళాశాలలో చేరడం ఆనందంగా ఉందని వారు మంచి ఫలితాలు సాధిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ గురువుల పట్ల గల గౌరవభావాన్ని చాటుతూ,ముఖ్య అతిథి మరియు ప్రిన్సిపల్‌తో పాటు కళాశాల అధ్యాపకులను ఎంతో చక్కని పద్ధతిలో సత్కరించారు. విద్యార్థుల ఈ సత్కారం ఉపాధ్యాయ దినోత్సవానికి మరింత ప్రత్యేకతను చేర్చింది. కార్యక్రమంలో అధ్యాపకులు పైల శంకర్రావు, గోవిందరావు, శివ, నాగభూషణరావు,అన్నపూర్ణమ్మ, జాతీయ సేవ పథకం ప్రోగ్రాం అధికారి వెలమల అప్పారావు, సాదు చంద్రరావు,విజయ్ కుమార్, పీజీ శ్రీను, ఎం.శ్రీనివాసరావు, వెంకటరమణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి





**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 5 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం లయన్స్ కల్యాణ మండపంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయని, ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. అంతకుముందు ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన టి ఎల్ ఎం ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజానికి ఉత్తమ పౌరులను అందించడంలో కీలక పాత్ర పోషించేది గురువులని అన్నారు. తన విద్యార్థుల ఎదుగుదలే గురుదక్షిణగా భావించే ఎందరో ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. భారత దేశ మొట్టమొదటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని పలువురు ఉపాధ్యాయులను గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గొట్టాపు వెంకట్ నాయుడు, దొంకాడ రామకృష్ణ, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయచంద్రను మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆర్టీసీ నూతన డిఎం



**పార్వతీపురం, సెప్టెంబర్ 05, మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఆర్టీసీ డిపో మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.లక్ష్మణరావు శుక్రవారం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆర్టీసీ డిఎంతో పాటు ఆర్టీసీ యూనియన్ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుని ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు రవాణా పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అమలు చేసిన స్త్రీ శక్తి పథకానికి సంబంధించి బస్సులను మహిళలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్, పరిసర ప్రాంతాల్లో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. దీనికి సంబంధించి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని డిఎంకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆర్టీసీ యూనియన్ నాయకులు మరిపి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిమజ్జనం కార్యక్రమం

**ముగిసిన గణపతి నవరాత్రి మహోత్సవములు**

**శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు**

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**గరుగుబిల్లి , సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయి బాబా ఆలయంలో నిర్వహించిన గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఉదయం, రాత్రి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. గణపతి నవరాత్రి మహోత్సవంలు సందర్భంగా ఆలయ అర్చకులు నల్లకాంతం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగిందని కమిటీ సభ్యులు తెలిపారు. తొమ్మిది రోజులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గణనాథుడిని మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామం సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు.

# కుట్టు శిక్షణ కేంద్రంలో ఘనంగా గురుపూజోత్సవం

- కుట్టు శిక్షణ ట్రైనర్ ప్రసన్నకుమారికి బహుమతులు అందజేత - ప్రసన్నకుమారిని సన్మానించిన రత్నకుమారి, వరలక్ష్మి,తదితరులు

- పాల్గొన్న రత్నకుమారి, వరలక్ష్మి,షేక్ హసీనా, రాధ, స్రవంతి



గరుగుబిల్లి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిసి కార్పొరేషన్ మరియు శ్రీటెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో శుక్రవా రం గురుపూజోత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.గురుపూజో త్సవం సందర్భంగా డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్రపటంకు శిక్షణ కేంద్రం ట్రైనర్ పెద్దింటి ప్రసన్న కుమారి, బోను రత్నకుమారి ,బర్ల వరలక్ష్మి, షేక్ హసీనా,మద్రాపు రాధ, బర్ల స్రవంతి తదితరులు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించా రు.గురుపూజోత్సవంను పురస్కరిం చుకుని కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న బోను రత్నకుమారి,బర్ల వరలక్ష్మి, షేక్ హసీనా,మద్రాపు రాధ,బర్ల స్రవం తి తదితరులు కుట్టు శిక్షణా కేంద్రం మహిళ ట్రైనర్ పెద్దింటి ప్రసన్న కుమారిని ఘనంగా సన్మానించారు. అదే విధంగా కుట్టి శిక్షణ కేంద్రం మహిళా ట్రైనర్ ప్రసన్నకుమారిని ఘనంగా సన్మానించడంతోపాటు బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో కుట్టు శిక్షణ కేంద్రం ట్రైనర్ పెద్దింటి ప్రసన్నకుమారి మాట్లాడుతూ ప్రస్తు తం కుట్టు శిక్షణను నేర్చుకుంటున్న మహిళలు శిక్షణ కార్యక్రమం అనం తరం టైలరింగ్ ద్వారా జీవనం సాగి స్తూ మరి కొంతమందికి టైలరింగ్ ను నేర్పించాలని కోరారు.

# అమ్మకు వైద్యం చేయించారు... ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని పెంచారు...

- సబ్ కలెక్టర్ నిర్ణయంపై సర్వత్ర హర్షం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్యంపై పాలకొండ సబ్ కలెక్టర్ తమ నమ్మకాన్ని నిరూపించుకున్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ పవర్ స్వప్నిల్ జగన్నాథ్ తన తల్లిని స్థానిక ఏరియా ఆసుపత్రికి వైద్యం కోసం తీసుకువచ్చారు. దీంతో వైద్యులు ప్రత్యేకంగా కేర్ తీసుకుని సబ్ కలెక్టర్ తల్లికి వైద్యం అందించారు. ఈ సంఘటన చెప్పుకోవడానికి సింపిల్‌గా ఉన్న ఉన్నతమైన ఆలోచన ఉంది. సాధారణ మధ్యతరగతి ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులకు చిన్నపాటి వైద్యానికి కూడా ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. మరికాస్త.. ఉన్నతి సంపన్నులైతే.. కార్పొరేట్ వైద్యం చేయించుకుంటారు. ఏకంగా సబ్ కలెక్టర్ ఉన్నతమైన ఉద్యోగం.. తన తల్లిపై ప్రత్యేకమైన కేర్ తీసుకోవడంతోపాటు.. ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచే విధంగా తన తల్లికి వైద్య సేవలందించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఆసుపత్రుల్లో ఉన్న వార్డుల్లో పర్యటిస్తూ రోగులతో మాట్లాడారు. ఆసుపత్రులో ఉన్న సదుపాయాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి ఆరా తీశారు. రక్తదాన శిబిరానికి నిల్వలు లేవన్న విషయాన్ని సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఐటిడిఎ ద్వారా వాటిని సరి చేద్దామన్నారు. ఆయన వెంట ఆర్ఎంవో డాక్టర్ రవికుమార్, డాక్టర్ భారతి, రక్తదాన నిల్వలు కేంద్రం మేనేజర్ సత్యంనాయుడు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రావివలసలో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం

- పూజలు నిర్వహించిన ఎంపీటీసీ సభ్యులు కోట సుమన్
- ఘనంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు
- కోట భరత్ కుమార్,గంగాధర నాయుడు తదితరులు



గరుగుబిల్లి, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావివలస గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గణనాధుని నిమజ్జనం కార్యక్రమమును శుక్రవారం ఘనంగా నిర్వ హించారు.ఈమేరకు గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలను తొమ్మిది రోజులు ఘనంగా నిర్వ హించారు.వినాయక చవితి మహో త్సవాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. వినాయక నిమజ్జనం కార్యక్రమంలో



భాగంగా గ్రామంలోని ఆయా వీధుల లో మేళ తాళాలతో తిరువీధి మహో త్సవము ఘనంగా జరిగింది. తిరువీధి మహోత్సవం సందర్భంగా ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్), ఆర్నిపల్లి గంగా ధరనాయుడు, బడే రామకృష్ణ, తదితరులు ఘణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధ ముగా తిరువీధి మహోత్సవం సంద ర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు.తిరువీధి మహోత్సవ కార్యక్రమం అనంతరం ఘనంగా నిమజ్జనం కార్యక్రమంను నిర్వహించారు.

### ఉపాధ్యాయులు ఎ.స్వామి బాబుకు

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హుస్సేన్ పురం ఉపాధ్యాయులు ఎ.స్వామి బాబుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పార్వతీపురంలో జరిగే మంత్రివర్యులు సంధ్యారాణి, ప్రభుత్వ విప్ జగదీశ్వరి, కలెక్టర్ శ్యాం ప్రసాద్ గారి చేతుల మీదుగా గురుపూజోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ అవార్డు తీసుకోవడం జరిగింది. ఈయన గతంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తేట్టంగి, తలవరం గ్రామంలో పనిచేయడం జరిగింది. ఇందులో భాగంగా ఇతను చేసినటువంటి సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ప్రకటించడం జరిగింది. ఈయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆ ఊరి గ్రామ ప్రజలంతా ఇతనికి తన సేవలను గుర్తించడం జరిగింది. ఈ అవార్డు రావడం పట్ల ప్రధానో పాధ్యాయులు, సహార ఉపాధ్యాయులు, అభినందనలు తెలియజేశారు.

# ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఐటిడిఎ పిఒ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ఏరియా హాస్పిటల్‌ను ఐటిడిఎ పిఓ పవార్ స్వప్నిల్ జగన్నాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ఏరియా హాస్పిటల్‌లో రోగులు అందుతున్న సేవలు గురించి పిఓ తెలుసుకున్నారు. హాస్పిటల్‌లో రోగులకు ఏఏ సేవలు అందుతున్నాయి. మందులు సౌకర్యాలు ఉన్నాయా డాక్టర్లకు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్లో శానిటేషన్ చాలా బాగుంది సంతృప్తిగా ఉంది అన్నారు. పాలకొండ ఏరియా హాస్పిటల్‌లో రక్త నిల్వల కొరత ఉందని ఈనెల 15వ తేదీన బ్లడ్ డొనేషన్ క్యాంపు పెట్ట మనీ ఆదేశాలు జారీ చేశారు. ఈయన తో పాటు ఆర్ఎంఒ డా. రవి కుమార్, డా. భారతి, వైద్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చప్ప ఈశ్వరరావు



**సీతానగరం సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** సీతానగరం మండలం పనుకుపేటలో ఎస్.జి.టి.గా పనిచేస్తున్న చప్ప ఈశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. విద్యార్థుల అభ్యాసాన్ని మెరుగుపరిచే దిశగా ఆయన చూపిన కృషిని గుర్తించి, శుక్రవారం (సెప్టెంబర్ 5) జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ జగదీశ్వరి, పార్వతీపురం ఎమ్మెల్యే బోనుల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించా, విద్యా రంగంలో విశేష కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యదర్శి ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ ఆర్ వేణుగోపాలనాయుడు పలువురు పాల్గొన్నారు.

## ఏడిగా బాధ్యతలను స్వీకరించిన గోవిందరాజులు



**విజయనగరం, సెప్టెంబర్ 05 , మేజర్ న్యూస్ :** జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా నియమితులైన పి.గోవింద రాజులు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం జిల్లా డీపీఆర్వోగా పని చేస్తూ పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. గోవిందరాజులు ఇంతకుముందు జిల్లాలో ఏపీఆర్వోగా, డివిజనల్ పీఆర్వోగా, ఇంచార్జి డిపిఆర్వోగా కూడా పని చేశారు. ఏడిగా బాధ్యతలను స్వీకరించిన గోవిందరాజులను సమాచారశాఖ అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్ళేటట్లుగా ప్రచారం చేయాలని కోరారు. సిబ్బంది అంతా పరస్పరం సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో పాత్రికేయుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు సాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఉపాధ్యాయులకు స్ఫూర్తి సర్వేపల్లి : చైర్ పర్సన్ శరత్



బొబ్బిలి, సెప్టెంబర్ 05: మేజర్ న్యూస్: ఉపాధ్యాయులకు స్ఫూర్తి డా,, సర్వేపల్లి రాధ కృష్ణన్ అని మునిసిపల్ చైర్ పర్సన్ ఆర్.శరత్ బాబు అన్నారు.శుక్రవారం ఇందిరమ్మకాలనిలో జవహర్ మునిసిపల్ ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కాలనీ పెద్దలు నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి చిత్రపటానికి పులమాలవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య విషయాలు పట్ల , విద్యావిధానం పట్ల అనేకమైన నిర్ణయాలు చేసిన సర్వేపల్లి కృషి ని ఆయన కొనియాడారు.అనంతరం ఇటీవల పాఠశాలలో పనిచేసి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు సత్యనారాయణ , జాషువా , స్వాతి లను సన్మానించారు. ఈకార్యక్రమంలో కాలనీ పెద్దలు ఆర్.జగదీష్ , జె.చంద్ర శేఖర్ , టి.రాం మోహన్ , గంగ రాజు ,రాంబాబు , పి.గౌరీ శంకర్ , ఆర్.గోపి , ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా కింతలి ప్రమాణస్వీకారం



**బొబ్బిలి, సెప్టెంబర్ 05: మేజర్ న్యూస్ :** బొబ్బిలి శ్రీ ఆంజనేయ స్వామి టెంపుల్ ఎండోమెంట్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ గా కింతలి బంగార్రాజు ప్రమాణ స్వీకారం శుక్రవారం చేసారు.ఈ పదవీ స్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన),బుడా చైర్మన్ తెంటు లక్ష్మం నాయుడులు పాల్గొన్నారు.అనంతరం బోర్డు డైరెక్టర్‌లు కూడా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గిరడ అప్పలస్వామి,స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు,భక్తులు, సాధారణ ప్రజలు పెద్ద స్థాయిలో పాల్గొన్నారు.

# మూడు ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన మల్యాడ యువతి

**నెల్లిమర్ల సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్ :** మెగా డిఎస్ సిలో మూడు ఉపాధ్యాయ పోస్టులు సాధించిన మండలంలోని మల్యాడ గ్రామానికి చెందిన పప్పల భవానికి ఆ గ్రామంలో గ్రామ పెద్దలు చేతుల మీదుగా శుక్రవారం ఘన సత్కారం లభించింది. పప్పల సూర్య నాయుడు, లక్ష్మీనారాయణ దంపతుల కుమార్తె భవాని ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీ 2025లో ఎస్ జిటిలో 55వ ర్యాంకు, స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ లో 12వ ర్యాంకు, టిజిటిలో 11వ ర్యాంకు సాధించి మూడు ఉద్యోగాలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు భవానిని దుశ్శాలువ పూలదండలతో ఘనంగా సత్కరించారు. జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గేదెల మహేష్, పల్లి అప్పలనాయుడు, పొట్నూరు లక్ష్మణరావు, జనసేన నాయకుడు రెడ్డి అప్పలనాయుడు, వైసీపీ నాయకుడు పప్పల బలరాం, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పల్లి ఈశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫణి కుమార్, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, తిరుమల్ రెడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన 108 అంబులెన్సు ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి




**కొత్తవలస సెప్టెంబర్ 5 మేజర్ న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నూతన 108 అంబులెన్స్ వాహనాన్ని ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి శుక్రవారం ప్రారంభించారు.. ఇటీవల ఉన్న అంబులెన్స్ శిధిలా వస్థకు చేరుకున్నందున. రాష్ట్ర ప్రభుత్వం సిహెచ్ సిహెచ్ కి కేటాయించిన నూతన 108 అంబులెన్సు కూటమి ప్రభుత్వ నాయకులు. వైద్యాధికారి డాక్టర్ శీతల వర్మ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటి నూతన టెక్నాలజీతో గల నూతన అంబులెన్స్ ను కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందించడం జరిగిందని అన్నారు. ఈ అంబులెన్స్ అన్ని వేళల్లో అందుబాటులో ఉంటుందని ప్రమాదవశాత్తు ఏదైనా దుర్ఘటన జరిగినప్పుడు ఇటు విజయనగరం అటు విశాఖపట్నం హాస్పిటల్ కి తీసుకువెళ్లే సౌకర్యం ఉందని ఆమె అన్నారు. పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు అసంతృప్తిగా మధ్యలోనే ఆపడం విషయంపై స్పందించిన ఆమె వియ్యంపేట. కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు మధ్యలో ఆగిన మాట వాస్తవని ఇది గత ప్రభుత్వ వైఫల్యం అని అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య. వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో త్వరలోనే ఈ రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర బావన నిర్మాణ పనులు పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లీట్ మేనేజర్ భాస్కరరావు, జిల్లా మేనేజర్ మన్మధ నాయుడు, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ పల్లి రవి కుమార్, డాక్టర్ సీతల్ వర్మ హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్ మరియు వైద్య సిబ్బంది దాసరి సంక్షేమ సంఘం చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, కొత్తవలస పిఎసిఎస్ చైర్మన్ కోళ్ల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు గోరపల్లి రాము, విశాఖ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, విశాఖ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోరుపోలు అప్పారావు, నక్కరాజు చిన్నరాము, టిడిపి రాష్ట్ర అయ్యర్క సాధికార కమిటీ కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లెంక శ్రీను, మరి కొంతమంది టిడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత సంగమేశ్వర రావుకు సన్మానం

**తెర్లాం సెప్టెంబర్ మేజర్ న్యూస్ :** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత డి.సంగమేశ్వర రావు కు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. శుక్రవారం కలక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన కు ఘన సన్మానం జరిగింది. ఆయన తెర్లాం మండలం నె మలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుని పనిచేస్తున్నారు. ఆయన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేయడం సామాజిక సాంఘిక సేవా కార్యక్రమాలను అమలు చేస్తున్న అతని సేవలు మెచ్చి ప్రభుత్వం ఈ అవార్డ్ ఇవ్వడం పట్ల స్థానికులు స్థానికేతరులు ఆయనను అభినందించారు. అలాగే నే మలాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు.



# 7న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల రాత పరీక్ష



**విజయనగరం, సెప్టెంబర్ మేజర్ న్యూస్ :** ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో ఈ నెల 7 వ తేదీన నిర్వహించనున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ల రాత పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.శ్రీనివాస మూర్తి ఆదేశించారు. ఈ పరీక్షకు చేయాల్సిన ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో శు క్రవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ, మన జిల్లాలో ఆరోజు ఉదయం జరిగే బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల రాత పరీక్షకు 6308 మంది, మధ్యాహ్నం జరిగే సెక్షన్ ఆఫీసర్ల పరీక్ష కు 910 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దీనికోసం విజయనగరంలోనే మొత్తం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థులను గంట ముందే కేంద్రాల్లోకి అనుమతించడం జరుగుతుందని తెలిపారు.

వారు హాల్ టిక్కెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డును కూడా తప్పని సరిగా తీసుకురావాలనీ చెప్పారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వాచీలు, పరికరాలను ఎట్టి పరిస్థితిలోనూ అనుమతించడం జరగదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్ విధించాలని, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రాథమిక వైద్య శిబిరాలు, త్రాగునీటి సదుపాయాన్ని కల్పించాలని చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఛీఫ్ సూపరింటిండెంట్లదే కీలక బాధ్యత అని డిఆర్‌ఓ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బాబూరావు, సెక్షన్ ఆఫీసర్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ భాస్కరరావు, ఆయా ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, లైజనింగ్ అధికారులు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నీలమణిదుర్గ అమ్మవారి ఆలయం చంద్రగ్రహణం నాడు మూసివేత

**పాతపట్నం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** మరుసటి రోజు శుద్ధి కార్యక్రమాల అనంతరం భక్తులకు దర్శనం ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం,కోట్లాది మంది భక్తుల విశ్వాస నిలయమైన పాతపట్నంలోని శ్రీ నీలమణిదుర్గ అమ్మవారి దేవస్థానం ఆదివారం 7వ తేదీ రాత్రి సంభవించబోయే సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేయనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి వాసుదేవరావు ఒక ప్రకటనలో తెలిపారు.గ్రహణం ప్రారంభమయ్యే సమయానికి అనుగుణంగా మధ్యాహ్నం 3 గంటలకు ఆలయ ద్వారాలు మూసివేయబడతాయి.ఈ సమయంలో అమ్మవారి ఆలయంలో ఎలాంటి దర్శనం, సేవలు,అర్చనలు జరగవు. హిందూ ఆగమ శాస్త్రాల ప్రకారం గ్రహణ సమయంలో ఆలయాలు మూసివేయడం పరంపరగా కొనసాగుతోందని ఈవో వివరించారు. సోమవారం 8వ తేదీ ఉదయం ఆలయ ద్వారాలు తెరిచి శాస్త్రోక్త సంప్రోక్షణం,శుద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తారు.అనంతరం ఉదయం 7 గంటల నుండి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించనున్నట్లు తెలిపారు.చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేయడం,మరుసటి రోజు శుద్ధి కార్యక్రమాలు నిర్వహించడం అనేది ప్రతి ఆలయంలో శాస్త్రోక్త విధానం.భక్తులు ఈ నియమాలను గౌరవించి, ఆలయానికి సహకరించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి పౌర్ణమి నాడు పెద్ద సంఖ్యలో భక్తులు పాతపట్నానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. చంద్రగ్రహణం కారణంగా ఈసారి తాత్కాలికంగా దర్శనం నిలిపివేయబడుతున్నా, మరుసటి రోజు మరింత శోభాయమానంగా అమ్మవారి దర్శనం కలుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..



**జలుమూరు, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** "గురుపూజోత్సవం టీచర్స్ డే" సందర్భంగా టెక్కలి ప్రాంతంలో గోపినాదపురంలో పేరుందిన హనుమంతు వీరన్న ఎంపీపీ స్కూల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, 1978లో అప్పటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి గారి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న హనుమంతు వీరన్న విగ్రహానికి పూలదండతో నివాళులర్పించిన నాయుడు గారు రాజశేఖర్.ఈ పాఠశాలలో గతంలో పనిచేసిన హెచ్ఎం పొట్నూరు అనూరాధ హనుమంతు వీరన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు ఇస్తూ సత్కరించడం జరిగింది.. గతంలో ఈమె నాడు నేడు అభివృద్ధి పనులను అవినీతి లేకుండా సక్రమంగా చేసి పాఠశాలలను అభివృద్ధి చేసి పిల్లలకు ట్యూషన్స్ కూడా ఉదయం సాయంత్రం ఏర్పాటు చేసేవారు.. కాబట్టి విద్యా దానం మహాదానంగా ప్రతి ఉపాధ్యాయులు భావించి వారి పిల్లల కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కృషి చేయాలి.. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా మారాలి.. వీరన్న ఆ కోవకు చెందిన టీచర్ గా పేరు తెచ్చుకుని నేటి తరానికి మార్గదర్శకుడు అయ్యారు . నవ సమాజాభివృద్ధికి ఉపాధ్యాయులే కీలకము.. ఎంతో మంది వీరన్న శిష్యులు ఐపీఎస్ ఉమాపతి ,ఐఏఎఫ్ బానోజి ఆర్ ఐ ఓ హెచ్ రంగనాయకులు ఎక్స్ ఎమ్మెల్యే దువ్వాడ నాగావళి , నేవీ ఆఫీసర్ వాసుదేవరావు ఇలా ఎంతోమంది ఉన్నత పదవులు అధిరోహించారు .ఈ కార్యక్రమంలో ప్రస్తుత హెచ్ఎం ఆదినారాయణ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. హనుమంతు వీరన్న చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీముఖ లింగేశ్వరాలయ ప్రధాన అర్చకులు నాయుడు గారి రాజశేఖర్ తెలియజేశారు.

# ఘనంగా ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకలు

## పలాస పట్టణంలో సందడి చేసిన ముస్లిం సోదరులు

**పలాస, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఈద్ మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా జరిగాయి.పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో గల ముస్లిం సోదరులు సందడి చేస్తూ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకగా ఈ పర్వదినం నిర్వహించుకోవడం జరుగుతుంది.ఈ సందర్భంగా ముస్లీమ్ సోదరుడు మహమ్మద్ ప్రవక్త చిత్రపటం తో జంట పట్టణాలలో ఊరేగింపు చేపట్టారు. మానవ జాతిని సన్మార్గంలో నడిపించడానికి దైవం అనేక ధర్మశాస్త్రం,గ్రంథాలు ద్వారా తెలుస్తుందని ఈద్ మిలాద్ ఉన్ నబి భావించారని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి మానవజాతి సన్మార్గంలో నడిపించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ముస్లీమ్ మత పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో



అధ్యక్షులు ఎన్.కె.భాష, కార్యదర్శి ఎన్.కె. బషీర్, సభ్యులు గౌస్, తుమిమ్, షాబుద్దీన్, రాజేష్ ఖాన్, అబ్దుల్లా ఖాన్, ఖాసీమ్, మున్నా జిలాని, బబ్లూ, సయ్యద్ షాహిద్,ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్' ప్రారంభం

### - 60 శాతం తగ్గింపు ధరతో..

**విశాఖపట్నం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** జైపూర్ రగ్స్ 'రగ్ ఉత్సవ్' ప్రారంభించామని జైపూర్ రగ్స్ డైరెక్టర్ యోగేష్ చౌధరీ, డైరెక్టర్ తెలిపారు. ఈ రగ్ ఉత్సవంలో చేతితో తయారు చేసిన 14 వేలకు పైగా రగ్స్ ప్రదర్శనలో కలవన్నారు. భారతీయ నేతదారులు మన సంప్రదాయ ఆత్మను ఆధునిక డిజైన్‌తో తీర్చిదిద్దారన్నారు. ఈ సారి ఉత్సవం మరింత వైభవంగా ఉందన్నారు. ఈ ఏడాది రగ్ ఉత్సవ్ 2025లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన కలెక్షన్‌లో ఆలం, జెనెసిస్, సవానా, కన్స్ట్రక్షన్, దా హౌస్, వుండర్‌కమ్మెర్, కాలిడో, క్లాన్, బేసిస్, లాకునా, ఎర్బే, ఇండస్‌బార్, నోమాడిక్ థ్రెడ్స్, అకార్, కాంటూర్ వంటి సిగ్నేచర్ కలెక్షన్‌లు ఉన్నాయన్నారు. గ్రామీణ కళాకారుల ఊహాశక్తి నుంచి నేరుగా పుట్టుకొచ్చిన సుమారు 200 ప్రత్యేకమైన మంచాహా రగ్స్ కూడా ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణ అన్నారు. రెండు వేల వింటేజ్ రగ్స్ (30%–%50 ఏళ్లు), 250 యాంటిక్ రగ్స్ (100 ఏళ్లకు పైబడినవి) కలవన్నారు. ఇవన్నీ చూస్తే ఇది అత్యంత విస్తృతమైన రగ్ ప్రదర్శనలలో ఒకటిగా నిలుస్తుందన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని సత్కరించిన కృష్ణ చైతన్య..



**నరసన్నపేట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుకు ఎంపికైన బాడాన రాజు మాస్టర్ ను అతని స్వగృహంలో కలిసి సాలువతో సత్కరించిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య అలాగే ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు రాష్ట్ర యూత్ సంయుక్త కార్యదర్శి చింతు రాఘవ, నియోజకవర్గ పంచాయతీరాజ్ అధ్యక్షులు బగ్గు రమణయ్య , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దండి జయప్రకాష్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు తంగుడు బాబీ , మండల యూత్ అధ్యక్షులు రెంటికోట త్రినాధరావు, బుద్దల రాజశేఖర్ , వార్డు సభ్యులు బంకుపల్లి శర్మ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రమణ సాహు , మన్నెం శివ తదితరులు పాల్గొన్నారు

## తామర పాఠశాల టీచర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం



**పాతపట్నం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** శుక్రవారం గురుపూజోత్సవం సందర్భంగా శ్రీకాకుళం లో అంబేద్కర్ కళావేదికలో పాతపట్నం మండల తామర ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న చెన్నబోయన దుర్గారావు అనే ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ స్వప్నిఇల్ దినకర్ పుండర్కర్ మరియు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ను అందుకున్నారు.దీని పట్ల మండల విద్యాశాఖ హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

## నూతన సీఐ గా ఎన్.సన్యాసినాయుడు

**పాతపట్నం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** పాతపట్నం నూతన సిఐగా ఎన్ సన్యాసినాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పాతపట్నం సిఐగా పనిచేసిన వి రామారావు బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారంతో ఫ్రెండ్లీ పోలీస్ గా వ్యవహరించి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు. పోలీసులంటే ప్రజలతో స్నేహభావంతో మెలిగే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గంజాయి, డ్రగ్స్, పేకాట, గుట్కా, అక్రమ మద్యం తదితర విషయాలలో కఠిన చర్యలు తీసుకుంటానని, అక్రమాలకు, దొంగతనాలకు, ప్రజల స్వేచ్ఛకు హాని కలిగించే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. అనంతరం నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సీఐ కు ఎస్ఐఐ బైరిశెట్టి లావణ్య సిబ్బందితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# వినాయక నిమజ్జనంనకు ఏర్పాట్లు



**మునగపాక, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలం లో నాగులాపల్లి గ్రామంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా వినాయకుని నిమజ్జనం చేసేందుకు ముత్రాస్ కాలనీ, కాలవార వెళ్లే దారిలో ఇరువైపుల పిచ్చి తుప్పలు ఎక్కువగా ఉన్నందున అలాగే శివాలయం దగ్గర లైటింగ్ లేదని ఎంపిటిసి మల్లకాసి సురేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జంగిల్ క్లీనింగ్ చేశారుఅలాగే వెళ్లే దారిలో లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. పాల్గొన్నవారు వార్డ్ మెంబర్ మళ్ల ధన, మల్ల శివాజీ, ముప్పిడి వేణు, కనక పాల్గున్నారు.

## ఎమ్మెల్యే సుందరపు సమక్షంలో ఆనంద్ జన్మదిన వేడుకలు



**మునగపాక, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలంలో ఉమ్మలాడ గ్రామానికి చెందిన,మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు మొల్లేటి ఆనంద్ జన్మదినం ఎమ్మెల్యే స్వగృహంలో శుక్రవారం కేక్ కట్ చేసి స్వయంగా తన చేతులతో తినిపించి, ఆ లింగం చేసుకుని, సాలువా తో సత్కరించిశు భాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ నా రాజకీయ రంగ ప్రవేశం నుంచి,జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి , నాతోనే ప్రయాణించి మా కుటుంబ సభ్యుడిలా ఉంటూ, గ్రామానికి పార్టీకి ఎనలేని సేవలు అందిస్తూ ఆనంద్ చేస్తున్న సేవలను కొనియాడారు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, సుందరపు ధనలక్ష్మి, మొల్లేటి పవన్, ఎలకా రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రాలకు చేరుకున్న యూరియా

**రావికమతం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండలం లో 4 రైతు సేవా కేంద్రాలు 40 టన్నులు యూరియా శుక్రవారం చేరుకుంది. దీనిని గర్నికం, పి. పొన్నవోలు, గుడివాడ, గొంప రైతు సేవా కేంద్రాలకు ఒక్కొక్క దానికి 10 టన్నులు కేటాయించామని ఎండిఓ ఎన్. సీతారామస్వామి, తాసిల్దార్ అంబేద్కర్ లు తెలిపారు. మండలంలో 13 రైతు సేవా కేంద్రాలకు ఈరోజు చేరుకున్న యూరియా తో కలిపి ఈ సీజన్లో 350 టన్నులు ప్రభుత్వం సరఫరా చేసిందని తెలిపారు ఇంకను 150 టన్నులు యూరియా అవసరమని వ్యవసాయ శాఖ జెడికి ప్రతిపాదనలు పంపేమని వీరు చెప్పారు . యూరియా పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా తీసుకునే చర్యల్లో భాగంగా రైతు సేవ కేంద్రాల్లో వీఆర్వో మహిళా పోలీస్ లను పర్యవేక్షణకు నియమించమన్నారు. అలాగే ప్రాథమిక సహకార సంఘాలు, ప్రైవేటు దుకాణల వద్ద కూడ వీఆర్‌వో సమక్షంలో యూరియా అమ్మకాలు జరగాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. బస్తా యూరియా 270 రూపాయలకు మించి అమ్మిన యడల ప్రైవేటు డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు.



# కాశీపురంలో ఘనంగా గురుపూజోత్సవం



**దేవరాపల్లి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** భారతదేశ రెండవ రాష్ట్రపతి, ప్రథమ భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ 127 వ జయంతి సందర్భంగా కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయిని ఆర్. సుజాత పూలమాల అలంకరించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆయన సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులచే ఆదర్శ బోధనా కార్యక్రమాన్ని రాంబాబు మాస్టారు రచించి,దర్శకత్వం వహించిన సోది లఘు నాటిక, వృక్షమిత్ర వంటి ఏకపాత్రాభినయం మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుందరి, పుట్ట నారాయణ, సామిరెడ్డి మాధవి, బుద్రల పూర్ణిమ, కోన ప్రకాష్ ,రంగలి కళ్యాణి, జెమీమా, కొట్టన రాంబాబు మాస్టారు పాల్గొన్నారు.

## భారీ అన్నసంతర్పణ కార్యక్రమం

### కమిటీ చైర్మన్ చుక్క శేషుబాబు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 5, మేజర్ న్యూస్:** అచ్చుతాపురం మండలం భోగాపురం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పైలావనపురం గ్రామంలో శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల ఉత్సవంలో భాగంగా శనివారం అన్న సంమారాధన కార్యక్రమం భారీ స్థాయిలో జరుగుతుందని కమిటీ చైర్మన్ చుక్క శేషుబాబు మండల ప్రజలందరూ వచ్చి సిద్ది వినాయక ప్రసాదం స్వీకరిస్తారని ఓ ప్రకటన ద్వారా కోరుకుంటున్నారు.

# దేవరాపల్లిలో భారీగా అన్నసంతర్పణ కార్యక్రమం

### - హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక నిమజ్జనం



**దేవరాపల్లి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రి మహోత్సవ సందర్భంగా హనుమాన్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ప్రారంభించారు. బ్రహ్మం గారి ఆలయం వద్ద భారీ అన్న సంతర్పణ జరిగింది.ఈ సందర్భంగా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం వినాయక నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, దేవరాపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు పూడి సత్యారావు, రైవాడ మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, దేవరాపల్లి వార్డు మెంబర్ దీవి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రహణం సందర్భంగా నూకాంబిక అమ్మవారి ఆలయం పాక్షికంగా మూసివేత

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానం, ఈనెల 7 తారీఖు సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3:00 వరకే దర్శనాలు ఉంటాయని, మరల ఆలయం సంప్రోక్షణ చేసిన తర్వాత సోమవారం ఉదయం 9 గంటలకు భక్తులకు దర్శనభాగ్యం ఉంటాయని, అందువల్ల భక్తులందరూ గమనించాలని ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ కేవెల్ సుధారాణి లు తెలియజేశారు.

# భారీ ప్రమాదం తప్పింది?- బాధ్యులపై చర్యలేవి?



### ఎస్పీ, కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు?

**అనకాపల్లి/ మునగపాక, సెప్టెంబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి బైపాస్ లో శుక్రవారం భారీ ప్రమాదం తప్పింది, ఆర్ అండ్ బి వారు ఏర్పాటు చేసిన ఇనుప గడ్డర్ ను ఢీ కొట్టి ఏపీ 39 డి డబ్ల్యు 35 10 అనే నెంబర్ గల భారీ వాహనం మధ్యలో చిక్కుకుంది, పక్కనే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉంది , గడ్డర్ సపోర్ట్ స్తంభాలు విరిగి ట్రాన్స్ఫారం మీద పడితే విద్యుత్ స్టార్ట్ అయ్యి భారీ ప్రాణనష్టం జరిగేది, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హ, జిల్లా కలెక్టర్ విజయకృష్ణ న్ ఈ రోడ్డు పై పగలు భారీ వాహనాలు ప్రయాణం చేయరాదని , రాత్రి 10 నుంచి తెల్లవారు అయిదు లోపు ప్రయాణం చేయాలని కఠినమైన ఆదేశాలు జారీ చేయగా, ఈ భారీ వాహన యజమానులు తమకు ఏమీ పట్టనట్టు, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, పెద్ద పెద్ద సౌండ్ హార్నలతో, లారీ వెనుక నెంబర్ ప్లేట్లు లేని భారీ వాహనాలతో అసలే ఇరుకైన రోడ్డుపై తమ ఇష్టానుసారంగా, పెద్ద పెద్ద బండరాళ్లతో,పరిమితికి మించి అధిక లోడుతో ప్రయాణం చేస్తూ వాహనదారులను భయం బ్రాంతులకు గురి చేస్తున్నారు,, ఈ పెద్ద లారీలు వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు, ప్రాణాలు కోల్పోయారు, ఆర్ అండ్ బి అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి మమ అనిపించారు, నంబర్లు ప్లేట్ లేని భారీ వాహనాలు, పరిమితికి మించిన అధిక లోడ్‌తో వెళ్తున్న లారీలపై ఆర్టీవో అధికారులు భారీ వాహనాలపై ఎందుకంత ప్రేమని తెలియడం లేదు, మామూలు మత్తులో భారీ లారీ యజమానులు వ్యవహరిస్తుండడంపై ప్రజలు విస్మరిస్తున్నారు, బైపాస్ జంక్షన్లో మునగపాక పోలీస్ స్టేషన్ పరిధి కాకపోయినా ఎస్సై పి ప్రసాదరావు ఒక కానిస్టేబుల్ పెట్టి భారీ వాహనాలు రాకుండా నిరోధించారు, ఏం జరిగిందో, కానిస్టేబుల్ అక్కడ విధులు నిర్వహించకుండా లేకుండా భారీ వాహనాలు యజమానులు వారి ప్రయాణమునకు అడ్డు లేకుండా చేసుకున్నారు, అనకాపల్లి అచ్చుతాపురం, మునగపాక మండలాల ప్రజలు అనేకమంది ఈ రోడ్డు పైనే ప్రయాణం చేస్తున్న ప్రాణాలు గుప్పట్లో పెట్టుకుని పయనిస్తున్నారు, భారీ లారీ వాహన యజమానులు వారి అక్రమ సంపాదన చూస్తున్నారు తప్ప, యాక్సిడెంట్ చేయడం ఇన్సూరెన్స్ చేసుకోండి అనేనిర్లక్ష్య ధోరణిలో ఉన్నారు,మునగపాక, అచ్యుతాపురం, ప్రజా ప్రతినిధులు ( సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీపీ జడ్పిటిసిలు ) మరియు, కూటమి నాయకులైన అధికార పార్టీఎమ్మెల్యే, ఎంపీ పై ఒత్తిడి తెచ్చి పూర్తిస్థాయిలో భారీ వాహనాలు రాకుండా, అటు ఎలమంచిలి, లంకెలపాలెం పరవాడ మీదుగా ప్రయాణం చేసేలా చర్యలు తీసుకుంటారని ప్రజలు కోరుతున్నారు, ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ, సిపిఎం పార్టీ నాయకులైన సరే ఈ భారీ వాహనాల ప్రయాణం నిరోధించి ప్రజల ప్రాణాలు కాపాడుతారని ముక్తకంఠంతో కోరుతున్నారు, ఇప్పటికైనా స్పందించి ఆర్టీవో, పోలీస్, ఆర్ అండ్ బి అధికారులు ప్రతిరోజు ఈ భారీ వాహనాలపై దాడులు నిర్వహించి ఈ అనకాపల్లి బైపాస్ అచ్చుతాపురం ప్రయాణం నిరోధించాలని, ప్రజలు కోరుతున్నారు.



# అన్ని వృత్తులలో మేటి ఉపాధ్యాయ వృత్తి..

## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి..



**జలుమూరు, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** స్థానిక ఏవీకే ఫంక్షన్ హాల్ లో మండల స్థాయిలో గురుపూజోత్సవ వేడుకలు ఘనముగా శుక్రవారం జరిగాయి ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ అన్ని వృత్తుల కంటే సంతృప్తినిచ్చేది ఉపాధ్యాయ వృత్తిని, సమాజాన్ని తీర్చిదిద్దే వారే గురువులని. సమాజానికి ఆదర్శంగా ఉండేవారు గురువులని పేర్కొన్నారు. విద్యావ్యవస్థలో సమూలముగా మార్పులు తెచ్చిపెట్టి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి పునాది వేసిన వారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ఈరోజు గురువులకు ఈ స్థానం గౌరవం కల్పించినది చంద్రబాబు నాయుడు అని తెలిపారు. డీఎస్సీ లో మెరిట్ లిస్టు, కౌన్సిలింగ్ విధానము ప్రవేశపెట్టినది ప్రస్తుతం ముఖ్యమంత్రి అని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి గురువులు బాగా కృషి చేయాలని తెలిపారు. ఎంపీపీ వాన గోపి మాట్లాడుతూ చీకటిని పారద్రోలి వెలుగును నింపేది, నిత్య విద్యార్థి ఉపాధ్యాయులని పేర్కొన్నారు. పిఏసిఎస్ అధ్యక్షులు దుంగ స్వామి బాబు, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎమ్మార్వో జె రామారావు మాట్లాడుతూ దైవాన్ని పరిచయం చేసిన వారు, , విద్యార్థిని ఉత్తమంగా తీర్చిదిద్దిన వారు గురువులు అని, పిలుస్తోంది నిత్య విద్యార్థి ఉపాధ్యాయులని తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో 83 పాఠశాలలు, 300 ఉపాధ్యాయులు, 7000 మంది విద్యార్థులు ఉన్నారు అన్నరు. విద్యా వ్యవస్థలో విప్లవమాత్మకమైన మార్పులు వచ్చాయని అన్నారు. ప్రైవేటు పాఠశాలలు కేవలము లెక్కలు సైన్స్ కు మాత్రమే ప్రయారిటీ ఇస్తారని ప్రభుత్వ పాఠశాలలో అన్ని సబ్జెక్టులకు ప్రయారిటీ ఇస్తామని అన్నారు. అనంతరం ఈ సంవత్సరము పదవీ విరమణ పొందిన గురువులు చిట్టెమ్మ, రాజారావు, మోహన్ రావు రామచంద్ర రావు, అప్పారావు, రమణయ్య, తిరుపతిరావు, నాగరాజు, ప్రసాద్ రావు, నాగభూషణరావు ఈ పదిమందికి దుస్సాలవులతో పూలమాలలు వేసి స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎంపీపీ వాన గోపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు చంద్రభూషణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, సర్పంచులు పంచ రెడ్డి రామచందర్రావు, బగ్గు గోవిందరావు, ఉపాధ్యాయులు ఇప్పుడు వేణుగోపాలరావు, రఘు మాస్టారు, కోటి బాబు, సుమలత, రామకృష్ణ, మాధవరావు, రామారావు, రాం మాస్టారు, హర్షవర్ధన్, చల్ల దుర్గాప్రసాద్, జల్లు రమణమూర్తి, గార విశ్వనాథం, ఉంకిలి అప్పారావు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆదర్శం డాక్టర్ సర్వేపల్లి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఉపాధ్యాయులందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గురువులుగా గుర్తించబడుతున్న ప్రతి ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శమని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగి, గురుతరమైన ఉపాధ్యాయ బాధ్యతలు నిర్వహిస్తూ, ఉపాధ్యాయ లోకానికే తలమానికమై, గురువులకే గురువుగా డాక్టర్ సర్వేపల్లి కీర్తించబడుతున్నారని కొనియాడారు. ఆయన ఆశయాలను నెరవేర్చాల్సిన బాధ్యత నేటి ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాకర్ల శ్రీనివాసరావు, సామ సంజీవరావు, రొక్కం నీలకంఠేశ్వర రావు, కొత్తపల్లి సోమశేఖర్, పాతిరి మాధవరావు, కరుకోల నీలాచలం నాయుడు, గేదెల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపురం గణేష్‌ని సేవలో ఎమ్మెల్యే..



**నరసన్నపేట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం, జగన్నాథపురం వీధిలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని దర్శించుకుని ,ప్రత్యేక పూజలు నిర్వహించిన, తీర్థ ప్రసాదం స్వీకరించి,అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ కార్యక్రమంలో పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద తామరపల్లి ఉపాధ్యాయునికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**నందిగాం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** నందిగామ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్ద తామరపల్లి లో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మార్పు నారాయణమూర్తి కి 2025 సంవత్సరంకు గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. విద్యార్థులకు ఉత్తమ భోధనతో పాటు, నైతిక విలువలు, నటన చిత్రలేఖనం, నృత్యం వంటి కళలో తర్ఫీదు ఇస్తూ బోధన చేపట్టడం వలన ఈ అవార్డు



ఆయనకు వరించింది. బోధనలోనే కాక, చిత్రకారునిగా, మిమిక్రీ ఆర్టిస్ట్ గా అనేక రంగాల్లో రాణిస్తున్న నారాయణమూర్తికి ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. మరియు గురుపూజోత్సవం నాడు పెద్ద తామరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టీచర్స్ డే ఘనంగా జరుపుకున్నారు.

## కృష్ణదాస్‌ని కలిసిన నాగార్జున యాదవ్..



**పోలాకి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం మబగాం క్యాంపు కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి , జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర వాలంటీర్ విభాగం అధ్యక్షులు నాగార్జున యాదవ్ అలాగే విశాఖ జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పేల ప్రేమ్ కిరణ్ , వైసీపీ జోనల్ వాలంటీర్ విభాగం ఇన్చార్జ్ సునీల్ , జిల్లా గండేటి రమేష్ నియోజకవర్గ వాలంటీర్ విభాగం అధ్యక్షుడు కరణం గణపతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యశాలలో చింతు పాపారావు..



**నరసన్నపేట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సేవా పక్షోత్సవాలు రాష్ట్ర కార్యశాలలో శ్రీకాకుళం జిల్లా నుండి చింతు పాపారావు, జిల్లా జనరల్ సెక్రటరీ, వేల్పుల. గోవిందరావు,సరుబుజ్జిలి, జిల్లా ఉపాధ్యక్షులు, కొర్రాయి బాలకృష్ణ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు,పలాస పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , జాతీయ ఉపాధ్యక్షులు ఎంపీ, డీకే అరుణ, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ మార్గ నిర్దేశం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.



**పలాస, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** పలాస మండలం,పాత జాతీయ రహదారి సరియాపల్లి వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వజ్రపుకొత్తూరు మండలం కొమరల్తాడ గ్రామానికి చెందిన కర్ని వెంకటరమణ(35) మృతి చెందాడు.పలాస నుంచి ద్విచక్ర వాహనంపై కొమరల్తాడ కు వెళ్తున్న కర్ని వెంకట రమణ ఎదురుగా వస్తున్న లాగేజీ ఆటోను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.కర్ని వెంకట రమణ తీవ్రంగా గాయ పడ్డాడు.సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న క్షతగాత్రుడిని 108లో పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ వెంకటరమణ మృతి చెందాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

# పీవీజీ దంపతులను కలిసిన టీడీపీ నాయకులు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వెలమ కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ పీవీజీ కుమార్ , ఆయన సతీమణి మాజీ జడ్పీటీసీ, సత్యవతిమ్మ అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి విశాఖపట్నం వచ్చారు. అందులో భాగంగా వారు స్వగృహం నందు మర్యాదపూర్వకంగా మండల టీడీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , నియోజకవర్గం తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ కడిమి నాగేశ్వరరావు, స్టేట్ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతా సాంబమూర్తి , తామరబ్బా టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు పివిజి దంపతులను కలిసిన వారిలో ఉన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**పరవాడ, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో గల పెదముసిడివాడ ఆర్మీ మోడల్ స్కూల్ లో శుక్రవారంవేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయు ఎం శైలజబి మంగ లను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్ మల్లిక ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో పాఠశాలలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## క్యాటరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నాగవంశం వీధిలో ఉన్న క్యాటరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలగణపతి నవరాత్రుల సందర్భంగా శుక్రవారం సుమారుగా 2000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణపతి మండపం వద్ద ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అభిషేకములు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య జరిగిన పూజల్లో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు అనంతరం జరిగిన అన్న సమారాధనలో సమీప వీధుల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి క్యాటరర్స్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# చోడవరం సబ్ జైల్ వార్డెన్‌ని కొట్టి ఇద్దరు ఖైదీల పరారు

### ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 5 ,మేజర్ న్యూస్:** జిల్లాలో గల చోడవరం సబ్ జైల్ నుండి శుక్రవారం సాయంత్రం సుమారు 4 గంటల సమయం లో ఇద్దరు రిమాండ్ ఖైదీలు జైలర్ పై దాడి చేసి పరారయ్యారు. వీరిని బెజవాడ రాము మరియు నక్క రవికుమార్ గా గుర్తించారు. సబ్ జైల్లోని జైల్ వార్డెన్ తలపై సుత్తితో దాడి చేసి జైలు గేటు తాళాలు తీసుకుని మారే పరారయ్యారు దీనిపై చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మరోవైపు ఖైదీల దాడిలో గాయపడిన జైలర్ కు వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ముద్దాయిల్లో బెజవాడ రాము అనే వ్యక్తి చోరీ కేసులో నింది తుడు. నక్కా రవికుమార్ పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తుండగా పెన్షన్ సొమ్మును మాయం చేసిన కేసులో జైల్లో నిందితులుగా ఉన్నారు. సబ్ జైల్ నుండి పరారైన ముద్దాయిల కోసం జిల్లా ఎస్పీ తుషిన్ సిన్హా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. ముద్దాయిల ఆచూకీ తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్లో కానీ అనకాపల్లి కంట్రోల్ కంట్రోల్ రూమ్ కానీ తెలపాలని ప్రజలను కోరారు.








## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ




**పాయకరావుపేట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలు మేరకు మండల పార్టీ అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాల బాబు, మండల మాజీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు చేతుల మీదగా ముగ్గురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.చెక్కులు అందుకున్న వారి వివరాలు రాజానగరం గ్రామానికి చెందిన సిరిపిల్లి రాజు రూ.49,154,గరికిన శ్రీను రూ.45,000, మంగవరం గ్రామానికి చెందిన కుందూరు మహాలక్ష్మి రూ.28,920.ఈ కార్యక్రమంలో సీనియర్ తెదేపా నాయకులు మజ్జూరి నారాయణరావు, ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, మలిపెద్ది వెంకటరమణ,మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,కట్టా శ్రీను, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల్లో చోరీకి పాల్పడ్డ దొంగలను పట్టుకొని

## రిమాండ్‌కు తరలించిన పోలీసులు



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ మరియు రాంబిల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలలుగా జరుగుతున్న టెంపుల్ దొంగతనాల పైన అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపిఎస్ ఆదేశాల మేరకు డిఎస్పి విష్ణు స్వరూప్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక టీం నియమించి, సదరు దొంగతనాలు పైన ముద్దాయిల కోసం దర్యాప్తు చేయడమైనది. దర్యాప్తులో భాగంగా తేదీ 5/9/2025 ఉదయం 8 గంటల సమయంలో అచ్యుతాపురం పోలీస్ వారికి రాబడిన సమాచారంపై మార్టూరు జంక్షన్ వైపు నలుగురు వ్యక్తులు వెళ తుండగా వారిని చూసి పట్టుకొని అదుపులోనికి తీసుకోవడమైంది. దర్యాప్తులో భాగంగా సదరు వ్యక్తుల్లో ముగ్గురు మైనర్ బాలురు మరియు కరణం జయంత్ %హా/శీ% గోపాలకృష్ణ, వయసు 19 సంవత్సరాలు నివాస స్థలము పంచదార్ల గ్రామం, రాంబిల్లి మండలం అనకాపల్లి జిల్లా అని చెప్పినారు. పై ముగ్గురు పంచదార్ల గ్రామం రాంబిల్లి మండలానికి చెందిన వారని గుర్తించడమైనది. దర్యాప్తు కాలమందు సదరు వ్యక్తులను విచారించగా వారు గత రెండు నెలల కాలంగా జోగన్నపాలెం, మార్టూరు, దొొరైపాలెం, పైలవానిపాలెం మరియు రాంబిల్లి మండలం వెంకటాపురం పరిధిలో గల ఐదు దేవాలయాల్లో హుండీలను చోరీ చేసినట్లు తెలియపరిచారు. నేరస్తుల నుండి హుండీ లలో దొంగతనము చేసిన డబ్బులు 7650/- రికవరీ చేసినా దొంగతనములు జరుగకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లు అయితే వారిని ప్రశ్నించాలని మరియు పోలీస్ వారికి సమాచారం తెలియజెయ్యాలని తెలియపరచడమైనది. అంద రా వీలైనంత వరకూ సి.సి కెమెరా లు ఏర్పాటు చేసుకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్ళేటప్పుడు పోలీసు వారికి తెలియపరచి, ఎల్ హెచ్ ఎం సి ఉపయోగించుకోవాలి. మేడ మీద మరియు బయట పడుకొనేటప్పుడు, ఇంటి తలుపులు తాళాలు జాగ్రత్తగా వేసుకోవాలి. అనుమాన స్పందనగా ఎవరైనా కనిపిస్తే ఫోన్ నెంబర్ 9440796109 నంబర్కు ఫోన్ చేసే తెలియపరచాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సుధాకర్, వెంకట్రావు, కానిస్టేబుల్ బంగార్రాజు పాల్గొన్నారు

# వీడిన మిస్సింగ్ మిస్టరీ...

- బంగారం వ్యాపారి మృతదేహం లభ్యం
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
- పోలీసుల అదుపులో నిందితులు
- భయాందోళనకు గురవుతున్న వ్యాపారులు





**నరసన్నపేట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట బంగారం వ్యాపారి పొట్నూరు వెంకట పార్వతీశం గుప్తా మిస్సింగ్ కేసు ఎట్టకేలకు చేదించిన పోలీసులు. గత నెల 26వ తేదీన విశాఖపట్నంలో సుమారు రెండు కోట్ల విలువ చేసే బంగారాన్ని కొనుగోలు చేసి తిరిగి నరసన్నపేట వస్తున్న క్రమంలో అదృశ్యమైన గుప్త హత్యకు గురైనట్లు సుమారు పది రోజుల అనంతరము పోలీసుల దర్యాప్తులో తేలింది. దృశ్యం సినిమా ఘటనను చూపించిన నిందితులు, తెలివిగా హతమార్చి మిస్సింగ్ మిస్టరీగా మార్చాలనుకున్న వైనం, పోలీసుల చాకచక్యంతో, నిరంతర దర్యాప్తుతో వీడిన మిస్సింగ్ మిస్టరీ.. వివరాలు పరిశీలిస్తే ఈనెల 26న విశాఖ నుండి తిరిగి ప్రయాణమైన తన తమ్ముడు ఇంటికి చేరలేదని సోదరుడు మన్మధరావు గత నెల 30వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు దర్యాప్తు ప్రారంభించారు. కుటుంబ సభ్యులు అందజేసిన వివరాలు, సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కారు డ్రైవర్ సంతోష్ ను అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో పెదపాడు సమీపంలోని కార్ డెక్కర్ షాప్ నిర్వహిస్తున్న డ్రైవర్ సంతోష్ స్నేహితుడు రాజు పేరు బయటకు వచ్చింది. వీరితోపాటు మరొకరు కూడా హత్యకు సహకరించినట్లు పోలీసులు భావిస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించగా గుప్తను హత్య చేసినట్లు వారిచ్చిన సమాచారం మేరకు, బంగారం వ్యాపారి మృతదేహాన్ని పాత్రుని వలస రోడ్డులో ఉన్న కాలువలో పోలీసులు కనుగొన్నారు. పోస్టుమార్టం నిమిత్తము శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. కేసులు చేదించడంలో టెక్కలి డిఎస్పి లక్ష్మణరావు , నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్ ముమ్మరంగా దర్యాప్తు చేసి కేసును ఒక కొలిక్కి తెచ్చారు. నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు బంగారం కోసమే హత్య చేసినట్లు విశ్వసనీయ సమాచారం. పూర్తి వివరాలు పోలీసులు అధికారికంగా వివరాలు వెల్లడించవలసి ఉంది.

**::భయభ్రాంతులకు గురవుతున్న వ్యాపారులు::**

శ్రీకాకుళం జిల్లాలో నరసన్నపేట పట్టణం బంగారం వ్యాపారానికి ప్రసిద్ధి పొందింది. వ్యాపారులు నిరంతరము కోట్లాది రూపాయలతో వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తూ ఉంటారు. బంగారు వ్యాపారి దారుణ హత్య వ్యాపారులలో కలకలం రేపుతుంది. నమ్మిన డ్రైవర్ చేతిలో బంగారం వ్యాపారి గుప్తా హత్యకు గురవడం వ్యాపారులకు ఉలిక్కిపాటు గురి చేసింది. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో అనే పరిస్థితికి చేరుకున్నారు. డబ్బు కోసం ప్రాణాలు తీస్తున్న వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, సహకరించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన శిక్షలు అమలు చేయాలని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు..

# గంగారాంలో విశ్రాంత గురువులకు సన్మానం



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండలంలోని గంగరాం గ్రామ టిడిపి అధ్యక్షులు మురపాల ప్రకాశరావు, భూత్ ఇన్చార్జ్ వీరఘట్టం శివరావు అధ్యక్షతన విశ్రాంత గురువులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డును దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య చేతులు మీదుగా అందుకున్న అవార్డు గ్రహీత పేడాడ రాంబాబు మాస్టారు, టెంక చలపతిరావు మాస్టారు, కొర్రాయి చలపతిరావు మాస్టారులను శుక్రవారం గంగరాం ఎంపీయుపి స్కూల్ ఆవరణలో ఘనంగా సాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా లఖందిడ్డి మాజీ సర్పంచ్ కర్రి అప్పారావు, కర్రి చెల్లయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కర్రి అప్పారావు మాట్లాడుతూ భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ గొప్ప విద్యావేత్తని ఆయన విద్య మరియు ఉపాధ్యాయ వృత్తికి ఎంతో విలువనిచ్చారని అన్నారు. తన పుట్టినరోజును వ్యక్తిగతంగా కాకుండా ఉపాధ్యాయులను గౌరవించే దినోత్సవంగా జరుపుకోవాలని ఆయన కోరారని, ఆయన కోరిక మేరకు ఆయన పుట్టినరోజు నాడే ఉపాధ్యాయుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగానే గంగారం గ్రామానికి చెందిన ముగ్గురు విశ్రాంత ఉపాధ్యాయులను గంగారం గ్రామ టిడిపి నాయకులు, ప్రజలు పెద్దలు సన్మానించడం గొప్ప విషయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకోసం , ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికు కృషి చేస్తున్నారని ఉపాధ్యాయులు కూడా బాధ్యతగా విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పాఠశాలలో చదువుకున్న పేడాడ రాంబాబు మాస్టారు ఉత్తమ అధ్యాపకునిగా ఉమ్మడి ఆంద్రప్రదేశ్ రాష్ట్ర అవార్డ్ 2009 లో దివంగత ముఖ్యమంత్రి రోశయ్య గారిచే అందుకున్నారని, అధ్యాపకునిగా ప్రిన్సిపాల్ గా ఎంతోమంది విద్యార్థులు ను తయారు చేసి ఈ సమాజానికి అందించారని . ఆ విద్యార్థులు ప్రభుత్వం అధికారులు గా , డాక్టర్లు గా , ఇంజనీర్లు గా గా ,రాజకీయ నాయకులుగా అభివృద్ధి చెందారని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కూడా రాంబాబు మాస్టారు శిష్యుడేనని ఇటీవల రాంబాబు మాస్టార్ ని ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారని అన్నారు. ఈ సన్మాన గ్రహీతలు నాడు ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకొని ఈరోజు అదే పాఠశాల లో గౌరవింపబడడం సంతోష్కరమని అన్నారు... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత విశ్రాంత ఉపాధ్యాయలు పేడాడ రాంబాబు మాస్టారు మాట్లాడుతూ గంగరాం గ్రామంలో తాను పుట్టడం గర్వపడుతున్నానని ఎంతో విలువలతో కూడిన ప్రజలు ఈ గ్రామంలో ఉన్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే మేమంతా ఉన్నత స్థాయిలో ఉన్నామని ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలాల్లోనే మంచి విద్య లభిస్తుందని అన్నారు.. ఈ పాట శాలలో చదువుకున్న విద్యార్థులే నేడు రాష్ట్ర ప్రభుత్వంలో ఐఏఎస్ అధికారులుగా పనిచేస్తున్నారని ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చిన స్కూల్ గంగరాం స్కూల్ అని రంగరాం గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మా ముగ్గురు ఉపాధ్యాయుల సహాయ సహకారం ఖచ్చితంగా వుంటాయని అభివృద్ధి కార్యక్రమాల్లో మమ్మల్ని కూడా భాగస్వాములుగా చేర్చాలని గంగరం గ్రామ పెద్దలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రోణంకి ఉమా మల్లేశ్వరరావు , గంగారం సర్పంచ్ పేడాడ వెంకటరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ లండ సుజాత వసంతారావు , నీటి సంఘాల డైరెక్టర్ టెంక రాంబాబు ,కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ యాలాల ఆదినారాయణ, వీరగట్టం వెంకటరావు , కొనారి రాము , సుంకరి గణపతిరావు , కొర్రాయి రామారావు , కొర్రాయి అప్పన్న , లండ చిన్నారావు , ఉంకిలి మల్లిబాబు, విద్యాకమిటీ చైర్మన్ సకలా భక్తుల శిరీష, , ఉప చైర్మన్ సుంకరి అమని , అంగన్వాడీ టీచర్స్ ఎండ నాగరత్నం, సంపతిరావు శ్రీలత తో పాటు విద్యార్థినీ , విద్యార్థులు గ్రామ ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా రమేష్



**సారవకోట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చిన్న కిట్టాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అగతముడి రమేష్ జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా శుక్రవారం శ్రీకాకుళంఎమ్మెల్యే జి శంకర్ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవి బాబు చేతుల మీదుగా ఉపాధ్యాయుల దినోత్సవం కీర్తిశేషులు మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగాఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.

# ఘనంగా "సంపత్ సాయి" ఫ్రెషర్స్ డే, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

- పూర్వ విద్యార్థులను అభినందించిన కళాశాల యాజమాన్యం
- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు బాడాన రాజుకు ఘన సన్మానం





**నరసన్నపేట, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సంపత్ సాయి జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు స్థానిక ఒక కల్యాణ మండపంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సంపత్ సాయి జూనియర్ కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ బి. గణపతిరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరము పోలాకి మండలం కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బాడాన రాజును కళాశాల యాజమాన్య ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. అనంతరము సంపత్ సాయి జూనియర్ కళాశాల అధ్యాపక బృందాన్ని విద్యార్థిని విద్యార్థులు గురుపూజోత్సవం నిర్వహించి ఘనంగా సన్మానించారు. కళాశాల పూర్వ విద్యార్థులు, 2025 ఉపాధ్యాయ ఎంపిక పరీక్షలో ప్రతిభ చూపి ఉపాధ్యాయులుగా ఎంపిక కాబడిన వాన స్వాతి( ఎస్జిటి 8 ర్యాంక్), బి గాయత్రి ( ఎస్జీటీ 27 ర్యాంక్ ) లను సంపత్ సాయి యాజమాన్య ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, సంపత్ సాయి విద్యాసంస్థ విద్యార్థుల ప్రగతికి అవసరమైన సోపానాలను అందిస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డైరెక్టర్ బి. గణపతిరావు అన్నారు. అనంతరము సంపత్ సాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ డే సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఆటపాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులను కళాశాల యాజమాన్య ప్రతినిధులు డైరెక్టం ప్రిన్సిపల్ బి. గణపతి రావు, సెక్రెటరీ తేజ్ మాస్టర్, కరస్పాండెంట్ భాస్కరరావు, డైరెక్టర్ రామారావు ఘనంగా సన్మానించారు.

## ప్రశాంతి పాలిటెక్నికల్ కాలేజీలో

# టెక్నాలజీ ప్రాజెక్టులను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

### - నేటి సాంకేతిక పరిజ్ఞానానికి మూలాలు మర్చిపోకూడదన్న ఎమ్మెల్యే విజయ్





**అచ్చుతాపురం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** సైన్స్ అండ్ ఇండీజినేయన్స్ టెక్నాలజీ ప్రాజెక్టును అచ్యుతాపురం ప్రశాంతి పాలిటెక్నిక్ కాలేజీలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ నేటి సాంకేతిక పరిజ్ఞానం ఏదైతే ఉందో వాటికి మూలాలు మనం మర్చిపోకూడదని ఆయన తెలియజేశారు భారతదేశం గొప్ప సాంకేతిక మరియు సంస్కృతి సాంప్రదాయాలకు కొదవలేదని యాంత్రికరణ లేని సమయంలో భారతదేశంలో ఎన్నో అద్భుతాలు సృష్టించి మనిషి జీవన శైలిని కొనసాగించాడు వివిధ మూలికలను ఉపయోగించి ఆయుర్వేదిక్ మందులను తయారు చేసి ఎటువంటి రోగాన్ని అయినా నయం చేసేవారు ఇలాంటి ఎన్నో గొప్ప కలలు ఉన్న దేశం భారతదేశం ప్రస్తుతం ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతకు మూలం మన ప్రాచీన గ్రంధాలు మరియు అవశేషాలు వాటిని మర్చిపోవడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరి ఈ విషయాన్ని తెలుసుకోవాలని విద్యార్థి దశ నుండే వారికి తెలియపరచాలని కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అందరికీ అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ మధుసూదన రావు మాట్లాడుతూ ప్రాజెక్ట్ వివరాలు తెలియజేశారు. భారతీయ వేద గణితం యొక్క బోధనా శాస్త్రం, భారతదేశంలో ఖగోళ శాస్త్రం, ప్రాచీన భారతీయ కళ మరియు వాస్తుశిల్పం (వాస్తు శాస్త్రం), ప్రాచీన పురావస్తు వ్యవస్థ, సాంప్రదాయ ఆహార సంస్కృతి, స్వదేశీ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ, ప్రాచీన లోహశాస్త్రం, నేల సంరక్షణ యొక్క ప్రదర్శన నమూనాలు. ప్రాచీన కాలంలో విద్యుత్ ఉత్పత్తి పద్ధతుల నమూనాలు, సాంప్రదాయ చేతిపనులు, నేత, చేనేత వస్త్రాలు, కుండలు మరియు లోహ సంగ్రహణ శాస్త్రం వంటి స్వదేశి సాంకేతిక అంశాలపై విద్యార్థుల మధ్య అవగాహన కల్పించడం ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుమార్ సాహూ సీనియర్ రీజినల్ మేనేజర్ నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, జీ మహేశ్వర రావు డిప్యూటీ డైరెక్టర్ మై బారత్, ప్రశాంతి కాలేజ్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ప్రశాంతి కాలేజ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ధర్మే రెడ్డి ప్రసాద్ గారు తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్కూల్ ప్రిన్సిపాల్ జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు...

## ఉత్తమ సేవలందించిన గురువులకు సన్మానం



**రావికమతం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** గురుపూజోత్సవం పురస్కరించుకొని మండలంలో విశేష సేవలు అందించిన ఆరుగురు ఉపాధ్యాయులు ను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి ఎంఈఓ లింగమూర్తి సన్మానించారు.

మండల విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కబగుంట పాఠశాల ఉపాధ్యాయిని డివి లక్ష్మి, కొమిర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని బి రమా పద్మ, తోటకూర పాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని సిహెచ్ లక్ష్మి, జెడ్. కొత్తపట్నం ఉపాధ్యాయుడు బి సతీష్ కుమార్, రావికమతం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని బి నాగమణి, అంట్లమ్మ పాలెం పాఠశాల ఉపాధ్యాయుడు వై రామరాజు లను ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో జిల్లా రాష్ట్రస్థాయి ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని ఎంఈఓ లింగమూర్తి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమర్జనం ఘాట్‌ను పరిశీలించిన

# ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి, అనకాపల్లి నియోజకవర్గశాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శుక్రవారం అనకాపల్లి శారదా నది ( ఘాట్ ) ని సందర్శించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సామూహిక నిమజనోత్సవాలు రేపు( శనివారం) అనగా శనివారం జరగనున్న నేపథ్యంలో లో వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసే విధంగా ఇప్పటికే ఆదేశాలు జారీ చేసారు .అందుకు అనుగుణంగా పనులు కూడా జరుగుతున్నాయి. 7 వ తేదీ ఆదివారం చంద్ర గ్రహణం దృష్ట్యా నిమజ్జనం కోసం వచ్చే విగ్రహాలు ఎక్కువగా ఉంటాయి కనుక. పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ సూచన చేసారు.శారదా ఘాట్ కి వచ్చే మార్గం అలాగే నూతనంగా బయటకి వచ్చే మార్గం కూడా ఏర్పాటు చేసారు .వీటిని కూడా ఎమ్మెల్యే రామకృష్ణ పరిశీలించారు.

## దుప్పుతురు గ్రామంలో భారీ అన్న సమారాధన

### - మహిళలకు చీరల పంపని ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం దుప్పుతురు గ్రామంలో శ్రీ వరసిద్ధి వినాయకుని నిమజ్జనం సందర్భంగా భారీ అన్న సమారాధన మరియు మహిళలకు చీరల పంపిణీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల, డెవలప్మెంట్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు కుమారుడు ప్రగడ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత పెంపొందించడానికి, సమాజంలో సేవాభావం పెంపొందించడానికి, ఉపయోగపడతాయని ప్రతి ఒక్కరూ సేవా భావం కలిగి నిజాయితీగా ధర్మాన్ని రక్షిస్తూ సమాజానికి సేవ చేయాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులలో దేశంశెట్టి ఎల్లయ్య నాయుడు, నీరుకొండ నర్సింగరావు (ఎంపీటీసీ), మండల ఉపాధ్యక్షుడు టీడీపీ దేశంశెట్టి వెంకట్ రమణ, దేశంశెట్టి కాసుబాబు, ప్రగడ కొండలరావు, బద్ది తాతాజీ, జనసేన గ్రామ అధ్యక్షుడు ప్రగడ చిన్న నాగేశ్వరరావు, దేశంశెట్టి నాగిరెడ్డి నాగేశ్వరరావు, దేశంశట్టి తాతయ్య, బద్ది ఈశ్వరరావు, అప్పలనాయుడు మరియు ఎస్ ఈ జడ్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన భారతి



**నర్సీపట్నం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నాతవరం మండలం గన్నవరం మెట్ట ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయురాలు శ్రీమతి భారతి జేసుదాస్ నాతవరం మండలం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన సందర్భంగా తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ జనసేన ఇన్చార్జ్ రాజన్న సూర్యచంద్ర.. జడ్పిటిసి అప్పలనర్స. సర్పంచ్ గొల్ల గాని రాణి. పిఏసిఎస్ చైర్మన్ అప్పిరెడ్డి మాణిక్యం. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య. టిడిపి నాయకులు నేతల విజయ్ కుమార్. టిడిపి పార్టీ నాయకులు మండల ఉపాధ్యాయులు నాయకులు శ్రేయోభిలాషులు ఘనంగా సత్కరించారు. విద్యార్థిని విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టడం ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేయటం వలన అధికారులు గుర్తించి అవార్డు అందించినట్లు ఎంఈఓ బ్రహ్మాజీ. వరహాలు బాబు తెలిపారు . ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో దాసుడులదే హవా

**- మూఢనమ్మకాల ముసుగులో నిలువుదోపిడి**

**- మామూల్లు మత్తులో పోలీసులు అంటూ ఆరోపణలు**

**- కేశపురం వృద్ధుడు హత్యలో బోరుభద్ర దాసుడుపై కేసు నమోదు**





**సంతబొమ్మాళి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు మాత్రం మూఢనమ్మకాల్లో మునిగిపోతున్నారు. మండలంలో పలు ప్రాంతాల్లో దాసుడులు ప్రజలకు భూత వైద్యం, క్షుద్ర పూజలు చేతబడి (చిల్లంగి) వంటి వాటిపై విశ్వాసాన్ని కలిగించి నిలువు దోపిడీ చేస్తున్నారు. అమాయక ప్రజల నమ్మకాన్ని ఆసరా చేసుకొని దాసుడులు కోట్లలో దండుకుంటున్నారు. మండలంలో ఎన్నోసార్లు దాసుడుల బాగోతం బట్టబయలినప్పటికీ పోలీసులు అధికారులు రాజకీయ నాయకులు చూసి చూడనట్లు వదిలేయడంతో పలు అనుమానాలకి తావిస్తుంది. బోరుభద్ర హనుమంతు నాయుడుపేట ( పోతునాయుడుపేట ) లో దాసుడులు వారంలో సోమ గురు, శనివారాలు మూడు రోజులు పతి పూజల పేరిట పోలీసుల కోట్లు దోచుకుంటున్నప్పటికీ కనీసం చర్యలు చేపట్టకపోవడంతో సార్వత్రిక విమర్శలు ఉండనే ఉన్నాయి. పోలీసులు పట్టించుకోకపోవడంతో రోజురోజుకీ దాసుల ఆగడాలు పెరిగిపోతున్నాయి. భక్తుల బలహీనతను ఆసరా చేసుకొని భక్తుల నుండి కోట్లు దోచుకొని బోరుభద్ర దాసుడు సంతబొమ్మాళి పోలీస్ స్టేషన్ కు పోతునాయుడుపేట దాసుడు నౌపడ పోలీస్ స్టేషన్ కు ప్రతి నెల నెలసరి మామూలు పంపిస్తున్నట్లు బహిరంగ విమర్శలు ఉండనే ఉన్నాయి. ఇటీవల బోరుభద్ర దాసుడు పలాస మండలంలో కేసుపురం గ్రామంలో పూజలు చేయడంతో అదే గ్రామంలో వృద్ధుడు ఉంగ రాములు (80) హత్యకు గురైన విషయం విధితమే. ఉంగ రాము హత్య కేసులో ఎనిమిది మంది నిందితులను పలాస పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. మండలంలో గతంలో దాసుడులు క్షుద్ర పూజల కోసం పసి బాలుడు ని బలి ఇవ్వాలని వైరల్ అయినప్పటికీ అప్పుడే పోలీసులు సరైన రీతిలో చర్యలు చేపట్టకపోవడంతో దాసుడుల తీరు మారక పలాస మండలంలో రాములు హత్యకు గురయ్యాడని చెప్పవచ్చు. బోరుభద్ర పోతునాయుడుపేట దాసుడులు అమాయక ప్రజలకు మేము అమ్మవారి స్వరూపమని అమ్మవారికి ప్రీతిపాత్రమైన నగలు డబ్బులు చెల్లిస్తే మీ కోరికలు తీరిపోతాయని మోసాలకి పాల్పడుతున్నారు. దాసుడులు అమ్మవారి స్వరూపమని చెప్పుకుంటూ తిరిగి క్షుద్ర పూజలు చేసి ప్రతి ఒక్కరి భవిష్యత్తు చెప్పే వారికి పలాస మండలంలో రాము హత్య కేసులో బోరుభద్ర దాసుడు ముద్దాయిగా అరెస్టు అవుతాడని భవిష్యత్తు తెలియక పోవడం విడ్డూరమే. అయితే గతంలో ఇలా ఎన్నో జరిగినప్పటికీ పలాస మండలంలో రాము హత్య బయటకు రావడంతో దాసుడుల ఆగడాలు బయటపడ్డాయి. సైన్స్ అభివృద్ధి చెందుతున్న తరుణంలో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించాల్సిన పోలీసులు మాత్రం మౌనంగా ఉండడంతో పలు విమర్శలకు తావిస్తుంది. భూత వైద్యం చేతబడిపై ప్రచారం చేస్తే చర్యలు చేపడతామని, మూఢనమ్మకాలు నమ్మవద్దని అవగాహన కల్పించాల్సిన పోలీసుల కళ్ల ఎదుటే మండలంలో సోమ గురు శనివారాలు దాసుడులో పతి పూజలు జరుపుతున్న చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు బహిరంగ విమర్శలు వినిపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పోలీసులు దాసుడలపై కఠిన చర్యలు తీసుకోకపోతే మునుముందు మరెన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని భావిస్తున్నారు.

# ఘనంగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు



**గాజువాక, సెప్టెంబర్ 5మేజర్ న్యూస్ :** గాజువాకలో ముస్లిం సోదరులు శుక్రవారం ఈద్ మీలాదున్నబీ పండుగ చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు సందర్భంగా గాజువాక సున్ని జామా మసీదు నుండి శాంతియాత్ర బయలుదేరి అజిమాబాద్ వీధుల్లో తిరుగుతూ కనితి రోడ్డు మరియు గాజువాక మెయిన్ రోడ్ నుండి బీసీ రోడ్ చేరుకొని బీసీ రోడ్డే గల బాబా సయ్యద్ మదీనా దర్గా వద్ద ఫాతిహా ఆరాధన చేయడం జరిగినది. అనంతరం బీసీ రోడ్లో ఈద్గా మైదానంలో జెండా ఎగరవేయడం జరిగింది . ఈ శాంతి యాత్ర సుమారు ఐదు కిలోమీటర్ల మేరకు పాదయాత్ర ద్వారాగా జరిగింది. మహమ్మద్ ప్రవక్త అందరిని శాంతి మార్గంలో నడవమని ఒకరికొకరు సాయం చేసే విధంగా ఉండాలని అందర్నీ ప్రేమ అభిమానంతో చూడాలని చెప్పారని ఎమ్మెల్యే పల్లా అన్నారు. పక్క వారు ఆపదలో ఉంటే వారిని ఆదుకోవాలని, సమాజ సేవ చేయడంలో అందరూ నిమగ్నమై ఉండాలని ప్రతి ఒక్కరు కూడా కలిసిమెలిసి ఉండాలని సోదర భావంతో ఉండాలని మహమ్మద్ ప్రవక్త పిలుపునిచ్చారు అని ముఖ్య అతిథి ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ చెప్పారు. గాజువాక లో ఉన్న ముస్లిం సోదరులందరికీ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ముస్లిం సోదరులందరికీ కూడా ఈద్ మిలాద్-ఉన్-నబీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అజిమాబాద్ సునీ జామా మసీద్ నిర్మాణానికి వక్ఫ్ బోర్డు ద్వారా నిధులు తీసుకొని వస్తానని అలాగే త్వరలో షాదీ ఖానా నిర్మాణం కూడా చేస్తానని శాసనసభ్యులు చెప్పారు.

ఈ కార్యక్రమంలో గాజువాక సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 66 వార్డు మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, షౌకత్ అలీ, అజిమాబాద్ సున్ని జామా మసీదు ముత్వల్లి మదీనావలి, మహమ్మద్ ఇషాక్ మోతి, అన్సర్వల్లి సిరాజ్ మౌలాలి ఇమామ్ రిజ్వాన్ జావేద్ జాంగిర్ ఆన్సర్ వల్లి జబ్బర్ అన్వర్ మున్వర్ సాలేహీన్ షబ్బీర్ బుజ్జి యూత్ కమిటీలు అంజుమన్ సిరతునబి నూర్ పార్టీ అంజుమనే గౌస్ పార్టీ మదీనా పార్టీ రాజా పార్టీ కేజీఎన్ పార్టీ గౌసియా నౌ జవాన్ సొసైటీ మరియు అజీమాబాద్ కమిటీ సభ్యులు మదీనా మసీదు కమిటీ సభ్యులు గౌసియా మసీద్ సభ్యులు వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు


# నవ సమాజ నిర్మాత... గురువు



**పాతపట్నం, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని విషయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పాతపట్నం, విక్టరీ పాఠశాల లో ఆనందోత్సవాలతో నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి చిత్రపటానికి నివాళులు అర్పించి, తాను ఏదీ ఆశించకుండా, విద్యార్థి ఉన్నత భవిష్యత్తు ఆకాంక్షించేవాడు గురువని, అటువంటి విలువలతో గురు లోకానికి ఆదర్శం సర్వేపల్లి అని ప్రిన్సిపాల్ శంకరనారాయణ అన్నారు. యువతకు భారతీయతకు నిలువెత్తు సాక్ష్యం అయిన వివేకానందుడు, రామకృష్ణ లాంటి గురువు దొరకబట్టి అత్యున్నత శిఖరాలు చేరాడని సెక్రటరీ అప్పారావు గారు అన్నారు. సాక్షాత్తు భగవత్ స్వరూపులైన శ్రీరాముడు, శ్రీకృష్ణుడు వంటి వారు గురువు వద్ద చదువు నేర్చుకున్నారని డైరెక్టర్ తారకేశ్వర రావు చెప్పారు. ప్రతి వ్యక్తి జీవితం లో తల్లి, తండ్రి తరువాత స్థానం గురువుదేనని, నిత్య పూజనీయుడు, నవ సమాజ నిర్మాత అతడేనని ఏ.వో శ్రీనివాస్ అన్నారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని స్కూల్ యాజమాన్యం ఇతోధికంగా సత్కరించింది.



# ఐటమ్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**టెక్కలి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** ఐతమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, కోశాధికారి టంకాల నాగరాజు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావులు భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి భక్తిశ్రద్ధలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతీ అధ్యాపకుడు డాక్టర్ సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకొని విలువలతో కూడిన విద్యను విద్యార్ధులకు అందించాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్ర మైనదని సమాజ నిర్మాణానికి అధ్యాపకులు కీలక పాత్ర పోషిస్తారని కొనియాడారు. ఐతమ్ కళాశాలలో పలు విభాగాల అధ్యాపకులు ఈ విద్యాసంవత్సరంలో పీహెచ్ డి పూర్తిచేసిన వారితో పాటు అత్యున్నత ప్రతిభ కనపరచిన అధ్యాపకులకు, పలు అంశాలపై పరిశోధనలు చేసిన వారికి, విద్యార్థులకు అవసరమైన నూతన పుస్తకాలను రచించిన ఆచార్యులకు యాజమాన్యం నగదు పారితోషకంతో పాటు ఘనంగా సత్కరించింది. అలాగే ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కళాశాల స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం పొందిన ఉద్యోగ బృందాలకు యాజమాన్యం క్రీడా బహుమతులతో సత్కరించి ప్రోత్సహించారు. ఆరెస్ట్ విభాగం డీన్ డాక్టర్ డి.శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, డీన్లు డాక్టర్ డి.విజయ్కుమార్,డాక్టర్ బి.వి.రమణ,డాక్టర్ ఎం.జయమన్మధరావు,డాక్టర్ సి. హెచ్ రమేష్,డాక్టర్ డి.యుగంధర్, హెచ్ ఓ డిలు డాక్టర్ యు.డి.ప్రసన్న,డాక్టర్ కె.కిరణ్ కుమార్,డాక్టర్ ఆర్.శాంతికుమార్,డాక్టర్ పి.దినకర్,డాక్టర్ వి.బి.చంద్రశేఖర్,డాక్టర్ బి.రామారావు,డాక్టర్ వై.రమేష్,డాక్టర్ బి.శ్రీరాములు ,డాక్టర్ బి.శివకుమార్,పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# కాఫీ రైతుల సహకారంతో బెర్రీ బోరర్ వ్యాధి నివారిస్తాం!

### డ్వామా పీడి విద్యాసాగర్

**అరకులోయ, సెప్టెంబర్5, మేజర్‌న్యూస్:** గిరిజన కాఫీ రైతుల సహకారంతో బెర్రీ బోరర్ వ్యాధి నివారిస్తామని డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు. అరకులోయ మండలంలోని చినలబుడు పంచాయతీకి చెందిన పకనకుడి గ్రామంలో గిరిజన కాఫీ రైతులకు బెర్రీ బోరర్ వ్యాధిపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కాఫీ పంటకు బెర్రీ బోరర్ వ్యాధి సోకి గిరిజన రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్న దృష్ట్యా ఆవ్యాధిని నివారించేందుకు ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తిస్థాయిలో అధికారులు కాఫీ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్వామా పీడీ డాక్టర్ విద్యాసాగర్ మాట్లాడుతూ కాఫీ తోటల్లో ఈ వ్యాధిని గుర్తించిన వెంటనే నివారించే దిశగా చర్యలు చేపడుతున్నామన్నారు.బెర్రీ బోరర్ వ్యాధిపై కాఫీ రైతులను అప్రమత్తం చేసి వ్యాధిని శాశ్వతంగా పారద్రోలే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.కాఫీ పంటకు



బెర్రీ బోరర్ వ్యాధి సోకిన ప్రాంతం నుండి ఏ ప్రాంతం వరకు పురుగు వ్యాప్తి చెందిందో గుర్తించి జోన్లవారీగా నిర్మూలించే చర్యలు చేపట్టామన్నారు.రెడ్,ఎల్లో, బ్లూ ఫ్లాగ్స్ ఏర్పాటు చేసి జోన్ల వారీగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.కాఫీ ఫీల్డ్ ఫంక్షనరీ సూచనల మేరకు కాఫీ బోర్డు కిలో కాఫీకి 50 రూపాయలు వంతున రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు ప్రకటన విడుదల చేసిందని ఆయన చెప్పారు.అదేవిధంగా ఈ డేంజర్ పురుగును పూడ్చి పెట్టేందుకు అయ్యే ఖర్చులతో పాటు ఇతరాత్ర కార్యక్రమాల ఖర్చుల కోసం ఎకరాకు 5,000 రూపాయలు చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు.కాఫీ గింజలకు పట్టిన పురుగును సర్వనాశనం చేయాలని,లేని పక్షంలో కాఫీ ఉత్పత్తి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందన్నారు. కాఫీ తోటల్లో నుంచి తీసిన కాఫీ గింజలను వేడి నీటితో ఉడకబెట్టి తదుపరి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ వ్యాధి వల్ల ఆర్థికంగా నష్టపోయిన గిరిజన రైతులు కలత చెందవద్దన్నారు. మండలంలోని పకనకుడి గ్రామంలో 29 ఎకరాలు, మాలి సింగారంలో ఏడు ఎకరాలు, చినలబుడులో 5 ఎకరాలు, తురాయిగుడలో రెండు ఎకరాల్లో కాఫీ పంటకు బెర్రీ బోరర్ వ్యాధి సోకినట్లు సర్వేలో వెల్లడైందని డాక్టర్ విద్యాసాగర్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు కాఫీ ఏడి లకే. బొంజుబాబు,అల్లూరి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద,ఉపాధి హామీ పథకం ఇన్చార్జి ఏపిడి పవన్, కాఫీ బోర్డ్,ఎంజి ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త 1500 జన్మదిన వేడుకలు



**వి మాడుగుల, ఆగస్టు 5, మేజర్‌న్యూస్:**మండలంలో గల మసీదులో మీలా దునాభి మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలు మైనార్టీ సంఘ అధ్యక్షులుఎస్కే మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలో గల ముస్లిం సోదరులు గ్రామ పురవీధులలో దైవ ప్రవక్త కీర్తనలను పాడుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ముస్లిం సోదరులు మహిళలు పిల్లలుకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..



**చింతపల్లి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** చింతపల్లిలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు డాక్టర్ "సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అధ్యక్షతన శుక్రవారం గురు పూజోత్సవం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎన్ కృష్ణయ్య తో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి డాక్టర్ "సర్వేపల్లి రాధాకృష్ణన్ ను మార్గదర్శకునిగా తెలుసు కోవడమే కాకుండా స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా గురువుల గొప్ప తనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు.గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ కృష్ణయ్య చింతపల్లి యొక్క విశిష్టమైన చరిత్రకు సంబంధం చిన గీతని(పాటను) రచించా రు. ఈ గీతానికి (పాటకు) కళాశాల ప్రధానాచార్యురాలు గీత రచయిత ఎన్. కృష్ణయ్య గార్ల చేతుల మీదుగా కళాశాల అధ్యాపకుల సమక్షంలో సి డి ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఆశీర్వదించిన గురువు



**అరకులోయ, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** విద్యాబుద్ధులు నేర్పిన గురువు నుంచి అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం శుక్రవారం ఆశీర్వాదం తీసుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శాసనసభ్యుడు విద్యా బోధన చేసిన తమడపు. సూర్యారావు దంపతులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం స్వయంగా విజయనగరం జిల్లా, వెంకటరాజుపాలెం గ్రామానికి వెళ్లి గురువును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. దీంతో శిష్యుడైన ఎమ్మెల్యేను గురువు ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్షరాలు దిద్దించిన తన గురువు రుణం తీర్చుకోలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు అప్పారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోండి

### రైతులకు సూచిస్తున్న సర్పంచ్ పుష్పలత



**చింతపల్లి, సెప్టెంబర్ 5 , మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. పంచాయితీ లోని చిన్నగెడ్డ (సచివాలయం - 2) గ్రామంలో శుక్రవారం ఎరువుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు కొర్ర మోహన్, కార్యదర్శి బాలకృష్ణ లతో కలిసి రైతులకు ఎరువు లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా దుతూ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఎరువులు, విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, మైనార్టీ సెల్ నాయకుడు చిన కాసిం వల్లి, వాలంటీర్ల సంఘం మాజీ అధ్యక్షుడు వేములపూడి పరమేష్, వ్యవసాయ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## నేడు అరకులోయకు మంత్రి సంధ్యారాణి రాక

**అరకులోయ, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర గిరిజన,సంక్షేమ మహిళా శిశు సంక్షేమ శాఖా మాత్యులు గుమ్మిడి. సంధ్యారాణి అరకులోయలో ఈనెల 6వ తేదీ శనివారం పర్యటించనున్నారు.స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మంత్రి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తారు.ఆ తరువాత కాఫీ పంటకు సోకిన బెర్రీ బోరర్ వ్యాధిపై స్వయంగా ఆరా తీస్తారు.పురుగు పట్టిన కాఫీ తోటలను పరిశీలించేందుకు పకనగుడ,మాలిసింగారం, తురాయిగుడ తదితర గ్రామాల్లో మంత్రి పర్యటించనున్నారు.బెర్రీ బోరర్ వ్యాధి వల్ల నష్టపోయిన కాఫీ గిరిజన రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇవ్వనున్నారు.మంత్రి వెంట వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉన్నతాధికారులు, టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొంటారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా

# గొండు నారాయణ రావు




**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 5, మేజర్‌న్యూస్:** 2025 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్‌కు, కోటబొమ్మాళి మండలం ,సింహాద్రిపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొండు నారాయణ రావు ఎంపిక అయ్యారు.

శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఆయనను అంబేద్కర్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్, జిల్లా విద్యాశాఖాధికారి రవిబాబు, శశిభూషన రావు గారు సన్మానించారు. ఈయన ఎంపికపై మండల విద్యాశాఖాధి కారులు, ఉపాధ్యాయ సంఘాలు,ఆయన పనిచేసిన పాఠశాల ల తల్లిదండ్రులు, హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలు కు ఆయన చేసిన సేవలను కొనియాడారు.